6-8Pg1exHMNWJQE.qxd:6-8Pg1exHMNWJQE.qxd 1/1/02 6:33 AM Page 1


ఆదివారం
గత వారంరోజులపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

6-8-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 188 పేజీలు: 12 వెల: 6.50


ఆర్టికల్ 370 రద్దుకు ఐదేళ్లు పూర్తి

సర్వేలో ట్రంప్‌ను దాటేసిన కమలా హారిస్ 5లో



## ప్రధాని షేక్ హసీనా రాజీనామా

### బంగ్లాదేశ్‌లో సైనిక పాలన

### మిలిటరీ హెలికాప్టర్‌లో దేశం వీడిన ప్రధాని

### పాలనా పగ్గాలు చేపట్టిన ఆర్మీ చీఫ్

**ఢాకా, ఆగస్టు 5:** బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం కుప్పకూలింది. బంగ్లాదేశ్ విముక్తికోసం పోరాడిన అమరవీరుల కుటుంబాల్లోని వారికి ఉద్యోగాల్లో 30శాతం రిజర్వేషన్లపై అట్టుడికిపోయిన బంగ్లాదేశ్‌లో కర్ఫ్యూ అమలవుతోంది. రానురాను తీవ్రతరం కావడంతో బంగ్లాదేశ్‌లో ఆర్మీ చీఫ్ పాలన పగ్గాలుచేపట్టారు. తాత్కాలికప్రభుత్వం ఏర్పాటుచేస్తామని ప్రకటించిన ఆర్మీచీఫ్ 45 నిమిషాలు గడువు ఇచ్చి షేక్ హసీనాను దిగిపోవాలని హుకుం జారీచేసారు. దీనితో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామాచేసి తన సోదరితో కలిసి మిలిటరీ హెలికాప్టర్‌లో గుర్తుతెలీని సురక్షిత ప్రాంతానికి వెళ్లిపోయారు. ఆందోళన ప్రారంభంనుంచి నేటివరకూ 300 మందివరకూ చనిపోయారు. వందలాది మంది గాయాలపాలయ్యారు. దీనితో మిలిటరీ పాలన తప్పదని ముందుగానే ఊహిం చిన హసీనా ముందురోజే కర్ఫ్యూ విధించారు. ఇందుకోసం సైన్యాన్ని కూడా అప్రమత్తంచేసారు. >>2



సిఎం చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్

# రిజర్వాయర్లు నింపేందుకు సమగ్ర ప్రణాళిక

### ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో మొదటి స్థానానికి రావాలి

### నదుల అనుసంధానం తప్పనిసరి: కలెక్టర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో రాష్ట్రం జాతీయ స్థాయిలో మొదటిస్థానంలో ఉండాలని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సోమవారం ఎపి సచివాలయంలో రెండురోజుల పాటు జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆయన వివిధ ప్రభుత్వరంగ శాఖలకు సంబంధించి సమీక్షను వరుసగా నిర్వహించారు. ఆయా అంశాలపై కలెక్టరు అత్యంత శ్రద్ధను చూపిస్తూ, ప్రతి అంశంపైన పూర్తి అవగాహనతో కార్యచరణ చేపట్టాలన్నారు. పలు రంగాలపై సోమవారం సాయంత్రం వరకు చంద్రబాబు సమీక్షలు వరుసగా నిర్వహిస్తూ ఆయా శాఖల అధికారుల ద్వారా కలెక్టర్లుకు సమగ్ర సమాచారాన్ని తెలిపారు. పెండింగులో ఉన్న రైల్వే క్రాసింగ్‌లు, ఫ్లై ఓవర్ల నిర్మాణంపై దృష్టి పెట్టాలని 2014-19 మధ్య ఈజ్ ఆఫ్ డూయింగ్ లో మొదటి యేడాది తప్ప మిగతా 4 ఏళ్లు మొదటి స్థానంలో ఉన్నాం. రోడ్ల నిర్మాణానికి సంబంధించి అటవీ శాఖ నుండి ఎక్కువగా కాలయాపన జరుగుతోంది.

అడవులు తవ్వుకుపోయినప్పుడు స్తబ్దుగా ఉన్నారు. రోడ్ల నిర్మాణం కోసం ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు. పరిశ్రమలకు కేటాయించాల్సిన భూములను ప్రచారం కోసం ఇళ్ల స్థలాల కేటాయించారు. ఏపీఐఐసీలోనూ అక్రమాలు జరిగాయి. పోర్టుల నిర్మాణంలో టిడిపి హయాంలో పిపిపి తీసుకొస్తే గత ప్రభుత్వం ఇపిపి విధానం తీసుకొచ్చింది. పోర్టులు త్వరితగతిన పూర్తవ్వాలి. 9 ఫిషింగ్ హార్బర్లు పూర్తి చేయాలి. 4 కొత్త పోర్టులు వస్తున్నాయి. మరో 3 విమానాశ్రయాలు వస్తాయి. మొత్తం 10 ఎయిర్ పోర్టుల నిర్మాణం పూర్తవ్వాలి. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో నెంబర్ వన్ గా ఉండాలి. గత ప్రభుత్వ దుర్మార్గ చర్యలతో రాష్ట్రానికి చెందిన వారు కూడా పెట్టుబడులు పెట్టకుండా పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయారు. ఏ ప్రాజెక్టైనా ఆలస్యం అయితే ఖర్చు అదనం అవుతుంది. రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఉండకూడదు. విద్యుత్ సంస్కరణలు తెచ్చింది టిడిపినే. కొరత విద్యుత్‌ను అధికమించి మిగులు విద్యుత్ సాధించాం. కానీ తర్వాత ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలతో మళ్లీ కోతలు వచ్చాయి. పగటి పూటే రైతులకు విద్యుత్ అందించాలి. విద్యుత్ వాహనాలు వినియోగం పెరగాలి. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారులకు సంబంధించి ఒక్క ఫిర్యాదు కూడా నాకు రాకూడదు. హ్యాండ్లూమ్స్‌ను ప్రమోట్ చేయాలి. ఈ నెల 7వ తేదీన చేనేత దినోత్సవాన్ని చీరాలలో నిర్వహిస్తాం. టాటా సంస్థతో మంగళగిరి చేనేతలు ఒప్పందం కుదుర్చుకుని విక్రయాలు చేస్తున్నారు. ప్రతి నీటి బొట్టును మనం వినియోగించు కోవాలి, తక్కువ నీటి వినియోగం, ఎక్కువ దిగుబడిని ఇచ్చే పంటలను ప్రోత్సహించాలి. ప్రతి ఎకరాకు నీరు అందాలి.

**నదుల అనుసంధానం జరగాలి**

జలవనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 5 ముఖ్య నదులైన కృష్ణా గోదావరి, పెన్నా, నాగావళి, వంశధారలు >>2



బాబు సిఐడి పిటిషన్‌పై

## సుప్రీం విచారణ వాయిదా

**విజయవాడ.ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ 'స్కాం కేసులో టిడిపి అధినేత .అప్పటి విపక్షనేత,ఇప్పటి సిఎం నారా చంద్రబాబు నాయుడు బెయిల్ రద్దు చేయాలంటూ ఎపి సిఐడి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మరోసారి విచారణ సాగింది. ఈ కేసులో తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది న్యాయస్థానం ప్రభుత్వం తరపు న్యాయవాది మారినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు న్యాయవాదులు. ప్రభుత్వం నుంచి తగిన సూచనలు తీసుకోవాల్సి ఉన్నందున విచారణ వాయిదా వేయాలని కోరారు చంద్రబాబు తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా. లూథ్రా విజ్ఞప్తితో తదుపరి విచారణ రెండు వారాల పాటు వాయిదా వేసింది జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతోకూడిన ధార్మసనం. కాగా, గత ప్రభుత్వ హయాంలో ఎపి స్కిల్ వ్యవహారంలో చంద్రబాబుపై ఎపిసిఐడి కేసులు నమోదు చేసింది. ఆ కేసులో అరెస్ట్ అయిన చంద్ర బాబు 50రోజులకు పైగా జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఆ తర్వాత మధ్యంతర బెయిల్ కొన్ని రోజుల తర్వాత పూర్తిస్థాయి బెయిల్ మంజూరుచేసింది ఎపి హైకోర్టు.దీంతో చంద్రబాబుబెయిల్‌ను రద్దు చేయాలంటూ ఎపిసిఐడి సుప్రీం కోర్టును ఆశ్రయించింది.



# పరారీలోనే గనుల శాఖ ఎండి

### వెంకటరెడ్డి కోసం గాలిస్తున్న ప్రత్యేక బృందాలు

### రూ.1200 కోట్లు ఎన్‌ఒసిపై ఎసిబి ఆరా


### మాతృసంస్థకు సమాచారమిచ్చిన ప్రభుత్వం

**రాజంపేట, ఆగస్టు 5, ప్రభాతవవార్త :** గనుల శాఖలో అవినీతి పాల్పడినట్లు గుర్తించిన ప్రభుత్వం ఆయనను సస్పెండ్ చేసినప్పటి నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిన ఆ శాఖ ఎండి వెంకట్‌రెడ్డిని గాలించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. అదేవిధంగా ఈ శాఖలో అవినీతి ఏమేరకు జరిగిందన్న అంశంపై లోతుగా దర్యాప్తును ఎసిబి అధికారులు చేపట్టారు. ఇప్పటికే రికార్డులు స్వాధీనం చేసుకున్న అధికారులు వెంకటరెడ్డి హయాంలో జరిగిన లావాదేవీలకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా ఒక సంస్థకు వందల కోట్ల రూపాయల అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించారు.

ఈ సంస్థ వల్ల ఎపిఎండిసికి సుమారు 12వందల కోట్లు నష్టం కలిగినట్లు ప్రాధమికంగా గుర్తించారు. అయితే ఇన్ని అవకతవలకు పాల్పడిన సంస్థ గుత్తేదారులకు ఎన్‌ఒసి ఇవ్వడంపై అధికారులు ప్రధానంగా ఆరా తీస్తున్నారు. ఈ సంస్థతో జరిపిన లావాదేవీల్లో వందల కోట్లు చేతులు మారాయని అధికారులు అనుమానిస్తున్నారు. గత ప్రభుత్వం హయాంలో కొందరు రాజకీయ ప్రతినిధుల ప్రాబల్యంతో వెంకటరెడ్డి అవినీతికి పాల్పడినట్లు అధికారులు సమాచారాన్ని సేకరించారు. మరింత లోతుగా దర్యాప్తు చేస్తే అనేక కుంభకోణాలు బయటపడే అవకాశం ఉందని తెలుస్తోంది. గనుల శాఖలో అవినీతి భారీ ఎత్తున జరిగిందన్న సమాచారం అందటంతో రాష్ట్ర ప్రభుత్వం వెంకటరెడ్డి సస్పెండ్ చేసింది. ఇసుక తవ్వకాలు, విక్రయాలు, టెండర్లు, ఒప్పందాలు ఇలా అన్ని దశల్లోనూ అక్రమాలకు పాల్పడినట్లు ఆధారాలు లభించాయి. ప్రైవేటు సంస్థలకు కావలసినంత లబ్ధి చేకూర్చడం ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం కలిగించారన్న కారణాలతో ఆయనను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ గత బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

ఇండియన్ కోస్టుగార్డులో సివిలియన్ స్టాఫ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న వెంకటరెడ్డిని గత ప్రభుత్వం ప్రత్యేకంగా డిప్యూటేషన్‌పై ఆంధ్రకు రప్పించి ఎపి గనుల శాఖ డైరెక్టర్ నియమించింది. అతి తక్కువ కాలంలోనే ఆయనను ఏకంగా గనుల శాఖ ఎండీగా పోస్టింగ్ ఇచ్చింది. వాస్తవానికి వెంకటరెడ్డి డిప్యూటేషన్ గత నెల 31వ తేదీతో ముగుస్తుంది. దీనితో ఆయననను తిరిగి కొనసాగించడం కాని, లేక మాతృసంస్థకు రిపోర్టు చేయాలని గాని ఆదేశించాలి. ఈ తరుణంలో ఆయన అవినీతికి పాల్పడినట్లు గుర్తించి సస్పెండ్ చేయడంతో ఆయన తిరిగి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీనికి తోడు ఆయన ప్రభుత్వ శాఖలో అవినీతికి పాల్పడినట్లు గుర్తించామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కోస్టు గార్డు డిజీకి లేఖ రాశారు.

కాగా రాష్ట్రంలో ఇసుక తవ్వకాల ఉల్లంఘన పై రాష్ట్ర ప్రభుత్వం గత బుధవారమే సుప్రీం కోర్టులో అఫడివిట్ దాఖలు చేసింది. అనేక రీచ్‌లలో జరిగిన అక్రమాలు, ప్రభుత్వ ఉల్లంఘనలు నిజమవడంతో గనుల శాఖ ప్రభుత్వానికి నివేదికకు అఫడవిట్ జత చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గనుల్లోను. ఇసుక రీచ్‌లలో జరిగిన అక్రమాలతో వెంకట్‌రెడ్డికి ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయని ప్రాథమిక వివరాలు సేకరించినట్లు సమాచారం. నిబంధనలను ఉల్లంఘించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిన దృష్ట్యా హెడ్‌క్వార్టర్స్ విడిచి వెళ్లకూడదని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇసుక నుంచి ముగ్గురాయి తవ్వకాల వరకు ప్రతి అంశంలోను అవి >>2



పవన్ కల్యాణ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా

# వికసిత్ ఆంధ్రప్రదేశ్‌కు సహకరించండి

### ప్రజలకు అధికారులు జవాబుదారులుగా ఉండాలి

### కలెక్టర్ల సదస్సులో ఉప ముఖ్యమంత్రి పవన్

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం ఎటువంటి సందర్భంలోనైనా తమకు అండగా ఉంటుందనే బలీయమైన విశ్వాసం ప్రజల్లో ఉందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకానికి తగిన న్యాయం చేయాలన్నారు. వారికి ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేయడంలో ప్రభుత్వానికి అధికారులు అండగా నిలవాలన్నారు.గత ప్రభుత్వ పాలనలో ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నామన్నారు. ఎపి సచివాలయంలో రెండు రోజుల పాటు జరిగే జిల్లా కలెక్టర్లు సదస్సు సోమవారం ప్రారంభమైంది.ఈ సదస్సులో పవన్ కల్యాణ్ సందేశమిస్తూ వ్యవస్థలను బతికించాలనే ఉద్దేశంతోనే >>2



## వయనాడ్‌లో 365కు పెరిగిన మరణాలు

**తిరువనంతపురం, ఆగస్టు 5:** వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడ్డ విషాదంలో మృతుల సంఖ్య 365కు చేరుకున్నట్లు అధికారులు ప్రకటించారు. మృతుల్లో 30 మంది చిన్నారులున్నారు. మరో 206 మంది గల్లంతయ్యారని, వారిని వెతికేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. ఆరో రోజు సహాయక చర్యల్లోనూ మృతదేహాలు లభ్యమవుతున్నాయే తప్ప సజీవంగా ఎవరూ కనిపించడం లేదని పేర్కొన్నారు. ఇప్పటివరకు 148 మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. గాలింపు చర్యలను సోమవారంతో ముగిస్తామని ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించారు. 93 పునరావాస కేంద్రాల్లో 10 వేల మంది ఆశ్రయం పొందుతున్నారన్నారు. కాగా, కేరళలో వరద, భారీ వర్షాలు ఇంకా భీభత్సం సృష్టిస్తున్నాయి. సూచిపారా ప్రాంతంలో వరదలో చిక్కుకుపోయిన అయిదుగురు వ్యక్తులను కాపాడినట్లు వాయుసేన తెలిపింది. వయనాడ్ విషాదం గురించి పోలీసులు, అగ్నిమాపక శాఖ, విపత్తు నిర్వహణ విభాగాలకు తొలుత సమాచారం అందించిన మహిళ నీతూ జోజో కూడా వరదలో కొట్టుకుపోయినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు, వయనాడ్ విషాదాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించడం సాధ్యం కాదని బిజెపి సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి వి.మురళీ ధరన్ అన్నారు. కేంద్ర మంత్రి సురేష్ గోపి కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# రెవెన్యూ ప్రక్షాళన తప్పదు

### 'గిరిజన' స్థితిగతులపై సమగ్ర సర్వే

### 80% భూ సంబంధిత ఫిర్యాదులే

### రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్



రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

**విజయవాడ.ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెవెన్యూశాఖను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరుగుతున్న రెండు రోజుల జిల్లా కలెక్టర్ల సదస్సులో సోమవారం రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషనుల మంత్రి అనగాని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల నుంచి వస్తున్న సమస్యల్లో 80శాతం రెవెన్యూ సంబంధిత అంశాలేనన్నారు. రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తం చేసారన్నారు.మొత్తం వ్యవస్థను మార్చు కోవాలన్నారు. స్వార్థం కోసం గత పాలకులు ఎన్నో అరాచకాలు చేసారన్నారు.అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయన్నారు.నిర్వీర్యమైన వ్యవస్థలను చక్కదిద్దాల్సిన అవసరముందన్నారు. ప్రజల హక్కులన్ని నిర్వీర్యం చేసేలా తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేసారు.ఈ నెలలోనే అన్న క్యాంటీన్లను పునరుద్దరిస్తున్నామన్నారు.

రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజాహితమైన పరిపాలన చేస్తామన్నారు.జిల్లా పరిపాలన నిర్వహణలో పట్టుగొమ్మలు కలెక్టర్లు అన్నారు.ఇటీవలే 7శ్వేతపత్రాలు విడుదల చేయడం జరిగిందన్నారు.జిల్లాల్లో ఫ్రీహోల్డ్(యాజమాన్య హక్కులు కల్పించిన) భూముల రిజిస్ట్రేషన్స్ (గిఫ్ట్, సేల్) పరిశీలించాలన్నారు.అసైన్డ్ భూములు,ఇనాం సర్వీస్ తదితర భూములపై గత ప్రభుత్వం పాటించిన విధానాలను పునఃపరిశీలించాలన్నారు. రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖల అధికారుల మధ్య సమన్వయం ఉండాలన్నారు.

అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. ఒక్క రోజులోనే 90శాతంకుపైగా పంపిణీ చేసామన్నారు. వ్యవస్థను పాడు చేస్తే ఆ వ్యవస్థే వారిని తినేస్తుంది. అన్నదానికి గత పాలకుడే సాక్ష్యం అన్నారు.క్షేత్రస్థాయిలో అన్ని సమస్యలు పరిష్కరించుకుని ముందుకెల్దామన్నారు. భూముల సమస్యల పరిష్కారించుకుని ముందుకు వెళ్దామన్నారు. రాబోయే తరాల గుర్తించి ఆలోచించే రాజనీతిజ్ఞుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడన్నారు. ఆయన మార్గదర్శనంలో రాష్ట్రం జాతీయ స్థాయిలో ముందంజన నిలుస్తోందన్నారు.

ఏపీలో జిల్లాకలెక్టర్లు సదస్సు ప్రారంభ >>2

మద్రాస్ ఐఐటికి కృష్ణా చివుకుల భూరి విరాళం 5లో



## భద్రతపై హైకోర్టులో జగన్ పిటిషన్

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యక్తిగత భద్రతపై హైకోర్టులో మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఎపి హైకోర్టును ఆశ్రయించారు. తనకు గతంలో ఉన్నట్లుగానే సెక్యూరిటీని కొనసాగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని జగన్ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో కోరారు.కూటమి ప్రభుత్వం తన వ్యక్తిగత భద్రతా సిబ్బందిని ఏకపక్షంగా తొలిగించిందని తెలిపారు. తనను అంతమొందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పిటిషన్‌లో జగన్ ఆరోపించారు. తనకు ప్రాణహాని ఉన్న అంశాన్ని పరిశీలించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించిందని హైకోర్టులో దాఖలు చేసిన ఫిర్యాదులో వివరించారు.తనకు భద్రతను తొలిగించడాన్ని బట్టి గమనిస్తే తనపై ప్రభుత్వమే ఉద్దేశపూర్వకంగా కక్షసాధింపు చర్యలను ప్రేరేపిస్తోందని అభియోగించారు.తనకు కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ కారు సరిగ్గా లేదని వివరించారు. జగన్ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది.

# హసీనా రాజీనామా

>> అయినా కూడా ఆందోళనకారులు మరింతరెచ్చిపోయి హసీనా ప్యాలెస్‌వైపు దూసుకురావడం, ఆమె నివాసాన్ని కూడా ధ్వంసంచేయడం, తగులబెట్టడం వంటి పనులకు పాల్పడటంతో పరిస్థితి చేజారిపోతోందని గ్రహించిన ఆర్మీచీఫ్ అన్ని పార్టీలతో సమావేశం నిర్వహించిన తర్వాత హసీనాను గద్దెదిగిపోవాలని కోరారు. అందుకు అనుగుణంగానే ఆమె రాజీనామాచేసి వెళ్లిపోవడం జరిగింది. ప్రధాని అధికారిక నివాసం గనభబన్‌నుంచి వెళ్లిపోయారు. 76 ఏళ్లప్రధాని షేక్ హసీనా బంగ్లాదేశ్‌లో అప్రతిహతంగా పాలన కొనసాగించారు. 1971లో బంగ్లాదేశ్ విముక్తికోసం పోరాడిన అమరుల కుటుంబాల్లోని వారికి 30శాతం ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కేటాయిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులపైనే ఈనిరసనలు వెల్లువెత్తాయి. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగాపోరాడి బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం తెచ్చినవారికి ఈ రిజర్వేషన్లు ఉంటాయని షేక్ హసీనా ప్రకటించారు. నిరసనకారులు అధికార పార్టీ ఆవామి లీగ్‌పార్టీ కార్యాలయాన్ని కూడా దగ్ధం చేసారు. ప్రస్తుతకోటాకు భిన్నంగా మెరిట్ ఆధారిత రిజర్వేషన్లు కల్పించాలని ఆందోళన కారులు డిమాండ్‌చేస్తున్నారు.

**ఏమిటీ కోటా...?**

వాస్తవానికి ఈ రిజర్వేషన్ల కోటా 1972లోనే ఏర్పాటుచేసారు. ఆ తర్వాత రద్దుచేసి మజల్లీ 2018లో పునఃప్రారంభించారు. ఈ రిజర్వేషన్ వల్ల ఆవామీ లీగ్ మద్దతుదారులకే ప్రయోజనాలు కలుగుతున్నాయని, ఇతర అర్హులైన అభ్యర్థులకు అవకాశాలు రావడంలేదని, రానీయడంలేదని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. ప్రధాని హసీనా చేసిన బహిరంగ సభల్లో వ్యాఖ్యలు ఇందుకు మరింత ఆజ్యంపోసాయి. దీనితో నిరసనకారులు తమ ఆందోళనను మరింత ఉధృతంచేసారు. కోటా వ్యతిరేక ఉద్యమం కాస్తా ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమంగా మారిపోయింది. ఈ ఉద్యమానికి అన్ని రంగాలు మద్దతిచ్చాయి. దీనితో హసీనా రాజీనామాచేయాలన్న డిమాండ్‌కూడా మరింతపెరుగుతూ వచ్చింది. 2009 నుంచి బంగ్లాదేశ్‌ప్రధానిగా కొనసాగుతున్న హసీనా వరుసగా నాలుగో సారి కూడా ఎన్నికయ్యారు. ప్రతిపక్ష బంగ్లాదేశ్ నేషనల్‌పార్టీ ఎన్నికలను బహిష్కరించింది. ప్రభుత్వ సంస్థలు, విభాగాలను తొక్కిపెట్టి అణిచివేస్తున్నదని, ఎన్నికలు ఏకపక్షమని నిరసన తెలుపుతూ బహిష్కరించింది. రానురాను ఆందోళతీవ్రతరం కాసాగింది. ఢాకా మార్చ్‌తో మరింత ఉధృతంగా మారింది. ప్రజాప్రతిని ధుల ఇళ్లు, 20 అవామీ లీగ్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలపై దాడులుచేసారు. అవామీలీగ్ నాయకులు, మద్దతు దారులు, నిరసనకారులమధ్య హింసాత్మక ఘర్షణలు పెచ్చుమీరాయి. దీనితోప్రభుత్వం నిరవధిక కర్ఫ్యూ విధించింది. అయినా కూడా నిరసనకారులు హైవేలన్నింటినీ బ్లాక్‌చేసారు. సహాయనిరాకరణ ఉధృతంచేసారు. 4జిసేవలను స్తంభింపచేసారు. ఇంటర్నెట్ పూర్తిగా కట్‌చేసారు. సుప్రీంకోర్టు కోటాను రద్దుచేయడంతో కొంతమేర ఉపశమనం కలిగినా నిరసనలు మాత్రం మళ్లీ ఉధృతం అయ్యాయి. దీనితో ఇక ప్రధాని హసీనా రాజీనామాచేయడం, అదృశ్య ప్రాంతానికి వెళ్లిపోవడం అనివార్యం అయింది.

## హిండన్ ఎయిర్‌బేస్ నుంచి
# లండన్‌కు హసీనా

**న్యూఢిల్లీ,ఆగస్టు 5:** బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా భారత్ మీదుగా లండన్ వెళ్లేందుకు మార్గం సులభతరంచేసుకున్నారు. ఢాకా నుంచి ఆమె బయలుదేరిన ఆర్మీ హెలికాప్టర్ ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఉన్న హిండన్ ఎయిర్‌బేస్‌లో దిగింది. అక్కడినుంచే ఆమె నేరుగా లండన్‌కు ప్రత్యేక విమానంలో వెళ్లేందుకు నిర్ణయించుకున్నారు. 76 ఏళ్ల హసీనా కోటా రిజర్వేషన్ మంటలతో రాజీనామా ఆపై దేశం వీడిన సంగతి తెలిసిందే. హిండన్ ఎయిర్‌బేస్‌లో దిగిన తర్వాత కొద్దిసేపు మాత్రమే ఆగిన ప్రధాని షేక్ హసీనా వెనువెంటనే లండన్‌కు వెళ్లనున్నట్లు అధికారులు సైతం చెపుతున్నారు. ఇదిలా ఉంటే ప్రధానిగా షేక్ హసీనాకు 45 నిమిషాలుమాత్రమే గడువు ఇచ్చి రాజీనామా చేయాలని ఆర్మీ చీఫ్ జనరల్ వకర్ ఉజ్ జమాన్ ఆదేశాలుఇవ్వడంతో ఆమె రాజీనామాచేసి నివాసంనుంచే నేరుగా హెలి కాప్టర్‌లో సురక్షిత ప్రాంతానికి ఆమెసోదరి షేక్ రెహానాతో కలిసి వెళ్లిపోయారు. అక్కడి నుంచి హిండన్ ఎయిర్‌బేస్‌కు చేరుకున్నారు. తదనంతరం అక్కడినుంచే లండన్‌కు వెళ్లిపోయారని అంచనా. పాలన పగ్గాలుచేపట్టిన ఆర్మీచీఫ్ వకర్ ఉజ్ జమాన్ మాట్లాడుతూ అన్ని ప్రతిపక్ష నేతలతో మాట్లాడానని, తాత్కాలికప్రభుత్వం ఏర్పాటుచేస్తామని, ప్రజల ఆస్తులు, ప్రభుత్వ ఆస్తులు పరిరక్షణకు కట్టుబడిపనిచేస్తామని ఆర్మీచీఫ్ బదులిచ్చారు. అయితే ఆందోళనకారులు హింసను వీడాలని, వారి డిమాండ్లను భర్తీచేస్తామన్నారు.



సోమవారం ఫిజి పర్యటనకు వెళ్లిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎయిర్‌పోర్టులో స్వాగతం చెబుతున్న దృశ్యం

# సమగ్ర ప్రణాళిక

>> న్నాయి. 35 చిన్న నదులున్నాయి. అదే విధంగా 38,422 మైనర్ ఇరిగేషన్ వనరులున్నాయి. మొత్తంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 4 కోట్ల ఎకరాల ఆయకట్టు ఉంది. రిజర్వాయర్లు, చెరువులను నింపేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి. ప్రస్తుత వర్షాకాల/ వరద సీజన్‌లో ముందుగా వరద నీటిని వృథా కాకుండా మనం రిజర్వాయర్లను, చెరువులను నింపేందుకు సిఇలు, ఎస్‌ఇలతో సమీక్షించాలి. వరద నీటిని ఒడిసినట్టి తక్షణమే ఎగువన ఉన్న రిజర్వాయర్లను నింపాల్సిన అవసరం ఉంది. కాలువలకు నీటి విడుదల ప్రక్రియను కలెక్టర్లు సునిశితంగా పరిశీలించాలి. తదనుగుణంగా సకాలంలో నిర్ణయిలు తీసుకోవాలి. ఈ ప్రక్రియలో నీటి పారుదల శాఖ, రెవెన్యూ, పోలీస్, ఆర్ డబ్ల్యూఎస్ తదితర శాఖలు పాలు పంచుకోవాలి. డ్రోన్‌లను పెట్టి కెనాల్స్, ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి. ఏ ఒక్క వ్యక్తి తప్పు చేసినా విఫలం అయినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల అధికారులకు చురకలు అంటించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఇక, అటవీ శాఖ అధికారుల తీరుపై చంద్రబాబు ఆసక్తికర కామెంట్లు చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో అటవీ శాఖ అధికారుల తీరును ప్రస్తావిస్తున్నానన్న సీఎం. అటవీ శాఖ వద్ద భారీ ఎత్తున ఫైళ్లు పెండింగులో ఉన్నాయన్నారు. అటవీ సంపదను దోచుకెళ్తోంటే చూస్తూ ఉంటున్న అటవీ అధికారులు..ఓ రోడ్ నిర్మించాలంటే మాత్రం అనుమతులివ్వడం లేదన్నారు.

విద్యాశాఖ సమీక్షలో నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. డ్రాప్ అవుట్ సంఖ్య జీరోకు చేరాలి. బడి బయల పిల్లలను బడిలో చేర్పించాలి. కిట్ల పంపిణీలో 2,3 నెలల ఆలస్యం అయింది. సకాలంలో పంపిణీ చేయడంలో విఫలమైన సంబంధిత ఏజెన్సీని పక్కనబెట్టాలి. ఉన్నత విద్యాశాఖలో ఏపీఏఆర్ చేస్తే మన రెగ్యులర్ అకాడమిక్ స్కిల్స్ పై ఒక ఐడియా వస్తుంది. స్థానిక జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగుపరచాలి. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్, టెక్నికల్, యూనివర్సిటీలు, హయ్యర్ ఎడ్యుకేషన్ ఇంటర్మీడియట్, ఎలిమెంటరీ తదితర విద్యా సంస్థలుఉన్నాయి. వీటిని భావితరాల భవిష్యత్ కేంద్రాలుగా తయారు చేయాలి. గతంలో మా హయాంలో ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ప్రవేశపెట్టాం ఇంటరాక్టివ్ విద్యా విధానం తీసుకొచ్చాం. అయినప్పటికి మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రస్తుతం ఉన్న ఉత్తమ విద్యావిధానాలు అవలంబించాలి. విద్యార్థుల్లో స్కిల్స్ మరింత మెరుగుపరచాలి. అక్టోబర్ 2వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం విజన్ 2047 వికసిత్ ఆంధ్రప్రదేశ్ డాక్యుమెంటును విడుదల చేస్తుందని రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్‌తెలిపారు. దీనికి సంబంధించిన కార్యాచరణ గురించి కలెక్టర్ల సదస్సులో ఆయన వివరించారు. ప్రస్తుతానికి ఈవిజన్ డాక్యుమెంటుకు వికసిత్ ఆంధ్రప్రదేశ్ అనుకుంటున్నామని దీనికి ఇంకా మంచి పేరు ఎవరైనా సూచించవచ్చన్నారు.

# డెత్ ఛాంబర్లుగా కోచింగ్‌సెంటర్లు

## ఢిల్లీ ఘటనపై సుప్రీం తీవ్ర వ్యాఖ్యలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 5 :** ఢిల్లీ కోచింగ్ సెంటర్ ఘటనను సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించింది. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయస్థానం కీలకవ్యాఖ్యలు చేసింది. దేశ రాజధాని ఢిల్లీలో ఓ కోచింగ్ సెంటర్‌బేస్‌మెంట్‌లోకి వరద పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన సంచలనంగా మారింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. దీనిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన న్యాయస్థానం అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కోచింగ్ సెంటర్లను నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని మండి పడింది. 'ఐఏఎస్ కావాలనే లక్ష్యంతో ఢిల్లీకి వచ్చిన విద్యార్థుల జీవితాతో ఆడుకుంటున్నారు. నగరంలోని కోచింగ్ సెంటర్లు డెత్‌ఛాంబర్‌లుగా మారాయి. వాటిని సక్రమంగా నిర్వహించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారు. ఈ ఘటన అందరి కళ్లు తెరిపించింధ్ది అంటూ జస్టిస్ సూర్యకాంత్, జిస్టష్ ఉజ్వల్ భయాన్‌లతో కూడిన ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇనిస్టిట్యూట్‌లో భద్రతా ప్రమాణాలు అందించే వరకూ ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించుకోవచ్చని సూచించింది. కోచింగ్ సెంటర్లను ఎలాంటి నిబంధన ప్రకారం నిర్వహిస్తున్నారో న్యాయస్థానానికి వివరించాలంటూ కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కాగా, సెంట్రల్ ఢిల్లీలోని ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని ఐఏఎస్‌స్టడీ సెంటర్‌లోకి వరదనీరు పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన ఘటన దేశవ్యాప్తంగా సంచనలంగా మారిన సంగతి తెలిసిందే. దీనిపై విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. నగరంలో విద్యార్థులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్య వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల అధికారుల తీరును ఢిల్లీ హైకోర్టు తీవ్రంగా తప్పు బట్టింది. ఉచితాలను ప్రోత్సహిస్తూ.. పన్నులు వసూలు చేయకుండా బహుళ అంతస్తుల నిర్మాణాలకు అనుమతించి డ్రైనేజీ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే ఇలాంటి అనర్థాలకు దారి తీస్తుందని పేర్కొంది. ఈ కేసును సీబీఐకి బదిలీ చేసింది. ఈ క్రమంలోనే ఈ వ్యవహారాన్ని సుప్రీం కోర్టు సమోటోగా స్వీకరించింది.




మహారాష్ట్రలోని సంగ్లీ జిల్లా సూర్యవంశి కాలనీలో వరద సహాయక చర్యలు చేపట్టిన ఆర్మీ సిబ్బంది

# మోడీ ప్రభుత్వంపై ప్రియాంక ధ్వజం

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** బ్రాడ్‌కాస్ట్ బిల్లు ద్వారా బిజెపి డిజిటల్, సోషల్‌మీడియాలను అణచే ప్రయత్నం చేస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంకా ఆరోపించారు. బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్ (రెగ్యులేషన్) బిల్లు మాట్లాడే స్వేచ్ఛకు, మీడియా స్వేచ్ఛకు విఘాతం అని శుక్రవారం కాంగ్రెస్ ఆరోపించింది. మోడీ ప్రభుత్వం డిజిటల్ మీడియా, సోషల్ మీడియా, ఒటిటి ప్లాట్‌ఫాంలను గగ్గోలెత్తించే ప్రయత్నం చేస్తోందని, కాని దేశం అటువంటి చర్యలను సహించదని సోమవారం ప్రియాంకా అన్నారు. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సోషల్ మీడియాలో మాట్లాడుతూ, "మహాత్మాగాంధీ, జవహర్‌లాల్‌నెహ్రూ మాట్లాడే స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛల గురించి ఉదహరించిన విషయాలను పంచుకొన్నారు. "మన పౌరులు మాట్లాడే స్వేచ్ఛను, పత్రికా స్వేచ్ఛను పొందలేదు, కోటానుకోట్ల ప్రజలు వీటి కోసం సంవత్సరాల నుండి పోరాడుతున్నారు" అన్నారు. ఆ మాటల గురించి ప్రియాంకా సోషల్‌మీడియాలో తెలిపారు. పౌరుల స్వేచ్ఛ, పత్రికాస్వేచ్ఛ అనేవి స్వాతంత్ర్య పోరాటాలు జరిపిన అమరవీరుల వారసత్వం అన్నారు. స్వతంత్ర భారత చరిత్రలో, పౌరుల స్వేచ్ఛ అణచబడుతుందన్న విషయాన్ని ఏ ప్రభుత్వం ఆలోచించడం లేదని ప్రియాంకా అన్నారు. ఈనాడు అధికార వినియోగం ఏకపక్షంగా ఉందని, మీడియా మొత్తం ప్రభుత్వానికి మౌత్‌పీస్‌గా మారిందని, మరోవైపు బిజెపి ప్రభుత్వం డిజిటల్ మీడియా, సోషల్ మీడియా, ఒటిటి ప్లాట్‌ఫాంలను అణగదొక్కే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఇది ఆమోదించదగ్గ విషయంకాదని, దేశం ఇటువంటి చర్యలను సహించదని ఆమె స్పష్టం చేశారు. ఇది ప్రభుత్వ దౌర్జన్యం అని, దీనిపై గొంతు విప్పాలని కాంగ్రెస్‌మీడియా అండ్ పబ్లిసిటీ డిపార్ట్‌మెంట్ హెడ్ పవన్‌ఖేరా ప్రజలను కోరారు. "సోషల్‌మీడియాలో చాలామంది ప్రజలు ఈ విషయంపై వారి అభిప్రాయాలను తెలిపారని, బిల్లు ఇంకా ప్రాథమిక దశలోనేఉందని, వాటాదారులు సంప్రదింపులు జరుపుతున్నారని" ప్రభుత్వం తెలిపింది.

# ప్రక్షాళన తప్పదు

>> మైంది. అన్ని జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సదస్సుకు హాజరయ్యారు. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోంమంత్రి వంగలపూడి అనిత, మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ ఇతర శాఖమంత్రులు కందుల దుర్గేష్, సత్యకుమార్, యాదవ్, కొలుసు పార్థసారథి, కొల్లురవీంద్ర, బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత, సాంఘిక సంక్షేమ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఇతర మంత్రులు హాజరయ్యారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా, అక్కడి ప్రజల స్థితిగతులపై సమగ్ర సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆయా ప్రాంతాల్లో ఆధార్, రేషన్‌కార్డులు, నివాసగృహాలు, మంచి నీటి వసతులు, రహదారులు, వ్యవసాయం సహా అన్ని వివరాలను సేకరించనుంది. ఇందు కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తోంది. ఆగస్టు7న సర్వే ప్రారంభించి 20వ తేదిలోపు పూర్తి చేయనుంది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 404420
2nd Prize Rs.7000/- 49089
3rd Prize Rs.3500/-
16754 20532 54081 60536 62621
71745 75351 79551 86304 89001
4th Prize Rs.200/-
0095 0208 3284 4093 4704
4835 6211 7371 9045 9830
5th Prize Rs.100/-
0789 2162 2399 3160 4018
4028 4088 6373 7475 9053
6th Prize Rs.50/-
0043 1392 3049 4474 6835 8171
0067 1504 3148 4564 6840 8173
0177 1658 3171 4652 6907 8359
0181 1725 3220 4742 6969 8500
0471 1729 3241 4861 6971 8502
0541 1762 3250 5104 6974 8543
0570 1821 3372 5183 7133 8912
0791 1921 3496 5541 7302 9502
0981 2016 3701 5546 7479 9504
0984 2092 3760 5717 7610 9527
0999 2099 4005 5980 7649 9537
1043 2287 4074 5996 7698 9581
1064 2508 4105 6053 7797 9671
1197 2514 4165 6218 7809 9860
1276 2771 4255 6429 7853 9992
1314 2819 4449 6744 8065
1363 2930 4471 6760 8130

KUIL SERIES Dr No:6
1st Prize Rs.100000/- 560757
2nd Prize Rs.7000/- 70416
3rd Prize Rs.3500/-
12127 12143 17222 17703 18820
21223 43772 47993 68011 79220
4th Prize Rs.200/-
1512 1746 2380 4672 5577
7084 7096 7963 8788 9707
5th Prize Rs.100/-
2411 4680 5043 5328 5331
5845 6954 9053 9319 9692
6th Prize Rs.50/-
0128 2060 3354 4980 7213 8696
0308 2248 3496 5177 7336 8749
0398 2274 3532 5279 7346 8781
0481 2275 3618 5422 7372 8818
0586 2408 3711 5820 7522 8851
0589 2464 3763 6080 7647 9056
0744 2537 3852 6244 7782 9071
0768 2618 3987 6333 7786 9079
0779 2673 4211 6448 8218 9128
0881 2751 4223 6469 8261 9149
1080 2904 4318 6610 8392 9169
1121 3176 4520 6613 8396 9328
1186 3179 4542 6655 8399 9585
1258 3275 4725 6763 8400 9589
1493 3294 4819 7128 8534 9832
2017 3304 4842 7177 8543
2043 3327 4892 7191 8691

ROSA SERIES Dr No:6
1st Prize Rs.100000/- 996542
2nd Prize Rs.7000/- 97973
3rd Prize Rs.3500/-
01519 05263 23540 37859 54670
59923 84472 86106 91253 93316
4th Prize Rs.200/-
0425 0987 1581 1858 2922
6643 7691 8209 9538 9846
5th Prize Rs.100/-
1457 4313 5839 6147 6796
6868 7764 8053 8268 9821
6th Prize Rs.50/-
0101 2020 4050 5486 7137 8611
0173 2048 4136 5526 7337 8635
0284 2153 4161 5544 7405 8681
0294 2164 4301 5561 7442 8918
0316 2216 4321 5634 7497 8952
0444 2312 4324 5749 7706 8953
0782 2369 4489 5824 7760 9033
0944 2663 4642 6083 7858 9035
0945 2690 4645 6090 8032 9057
1062 2819 4684 6162 8052 9066
1097 2847 4690 6234 8092 9104
1323 3076 4807 6350 8134 9394
1458 3364 4917 6442 8232 9636
1568 3394 5142 6450 8280 9810
1683 3434 5240 6494 8389 9906
1812 3647 5248 6707 8535
1898 4020 5394 6866 8595

DEAR SERIES Dr No:6
1st Prize Rs.100000/- 112824
2nd Prize Rs.7000/- 86345
3rd Prize Rs.3500/-
05128 13974 23476 28712 28750
42476 50946 70735 77476 91463
4th Prize Rs.200/-
0063 1266 1653 4165 5037
5855 6833 7247 7439 8319
5th Prize Rs.100/-
0232 0770 3692 4215 4290
4873 5575 6212 7226 7931
6th Prize Rs.50/-
0046 1700 3548 5553 7305 8836
0061 1756 3654 5567 7367 9016
0089 1874 3657 5630 7555 9123
0094 1896 3690 5692 7661 9127
0464 2018 4048 5900 7662 9224
0466 2022 4106 5958 7720 9227
0605 2119 4167 5993 7948 9297
0636 2319 4181 6095 7965 9410
0711 2395 4422 6368 7978 9641
0730 2399 4503 6569 8066 9737
0741 2906 4775 6690 8090 9749
0839 2923 4969 6715 8120 9808
0999 2970 5017 6745 8218 9836
1045 3023 5018 6832 8508 9957
1091 3078 5312 6855 8741 9961
1533 3124 5344 6886 8818
1656 3369 5362 7087 8829

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/08/2024
M.R.P. ₹.2/-

THANGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 774201
2nd Prize Rs.7000/- 61070
3rd Prize Rs.3500/-
04656 09051 13181 32064 32618
47600 81998 87517 90468 91756
4th Prize Rs.200/-
0107 2628 3217 3765 4479
4701 5753 6465 7140 7386
5th Prize Rs.100/-
0949 1251 1586 2327 2331
2507 2567 7144 7243 8579
6th Prize Rs.50/-
0077 1662 3444 4912 6326 8086
0167 1712 3496 4967 6422 8215
0319 1859 3561 4991 6430 8220
0436 1972 3601 5091 6584 8299
0455 2302 3779 5183 6596 8348
0611 2319 3806 5304 6605 8398
0854 2406 3943 5335 6623 8429
0994 2509 3966 5346 6782 8507
1086 2591 4247 5442 6854 8683
1087 2683 4279 5524 6933 9235
1089 2731 4355 5806 7048 9414
1274 2893 4377 5933 7501 9465
1288 3006 4461 5944 7534 9502
1319 3010 4634 5984 7645 9528
1488 3026 4766 6108 7862 9792
1509 3097 4835 6202 8007
1510 3275 4843 6264 8082

NALLANERAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 734230
2nd Prize Rs.7000/- 04918
3rd Prize Rs.3500/-
37262 49080 50872 51432 55234
60141 68667 69584 74461 86284
4th Prize Rs.200/-
0658 2018 2063 2276 2809
3036 6371 7012 7493 9635
5th Prize Rs.100/-
0391 3755 5624 6159 6302
6456 7507 7610 8269 9191
6th Prize Rs.50/-
0077 2316 4133 5362 6156 7959
0552 2358 4172 5467 6296 8121
0744 2490 4383 5497 6384 8196
0950 2491 4412 5524 6457 8227
1129 3027 4454 5540 6486 8851
1168 3047 4710 5547 6487 9320
1230 3125 4724 5549 6686 9406
1276 3314 4786 5599 6736 9413
1712 3388 4824 5723 6773 9494
1728 3431 4848 5727 6825 9723
1741 3604 4876 5836 6898 9724
1801 3689 4976 5858 6946 9781
1948 3813 5041 5896 7029 9826
2010 3842 5249 5917 7227 9943
2079 3861 5252 6037 7757 9963
2295 3996 5307 6133 7895
2312 4042 5340 6145 7897

KUMARAN SERIES Dr No:6
1st Prize Rs.100000/- 833549
2nd Prize Rs.7000/- 69933
3rd Prize Rs.3500/-
20660 21920 23697 34502 47366
68540 80388 90328 93405 96329
4th Prize Rs.200/-
0007 0981 4183 4841 7937
8079 8317 8808 9359 9577
5th Prize Rs.100/-
2712 3300 4997 5003 6164
6538 6549 6939 7432 7997
6th Prize Rs.50/-
0010 2159 3286 4625 6226 9010
0029 2182 3375 4747 6323 9049
0074 2258 3472 4755 6407 9076
0163 2362 3477 4881 6521 9256
0330 2401 3600 4927 6593 9314
0441 2476 3836 5070 7210 9342
0696 2494 3862 5506 7241 9344
0854 2760 3909 5543 7305 9346
0858 2762 3950 5549 7455 9447
1149 2781 3955 5551 7493 9458
1163 3024 4049 5702 7724 9535
1378 3073 4215 5713 7861 9545
1453 3082 4284 5748 7950 9574
1704 3089 4294 6034 8073 9746
1748 3107 4459 6124 8259 9881
1753 3244 4487 6187 8718
1770 3260 4624 6215 8882

VISHNU SERIES Dr No:6
1st Prize Rs.100000/- 658768
2nd Prize Rs.7000/- 21532
3rd Prize Rs.3500/-
01735 13853 34423 46003 65495
71989 79349 86088 93502 94854
4th Prize Rs.200/-
1823 1900 2225 2699 3494
3588 4809 5999 8002 9816
5th Prize Rs.100/-
0579 2677 4489 4712 5696
7300 7321 7924 8619 9074
6th Prize Rs.50/-
0123 2077 3063 4381 5841 7839
0185 2331 3109 4611 5842 7849
0278 2342 3152 4652 5957 7894
0531 2407 3234 5025 6051 8113
0577 2412 3448 5106 6094 8163
0610 2423 3452 5117 6376 8168
0787 2427 3473 5130 6523 8700
0807 2437 3708 5247 6655 8948
0989 2444 3720 5299 6673 8953
1090 2563 3837 5306 6818 8963
1216 2623 3847 5338 6987 9025
1326 2634 3848 5353 7022 9111
1354 2658 3926 5373 7180 9353
1382 2717 3987 5423 7305 9623
1390 2841 4029 5538 7437 9856
1496 2915 4089 5587 7497
1772 2980 4215 5816 7729

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/08/2024
M.R.P. ₹.2/-

SWARNALAXMI SERIES Dr No:6
1st Prize Rs.100000/- 514375
2nd Prize Rs.7000/- 14527
3rd Prize Rs.3500/-
25821 36201 47234 58184 58454
69240 69810 71724 93320 93569
4th Prize Rs.200/-
0145 0375 0436 1338 2483
3766 3897 5650 6596 8346
5th Prize Rs.100/-
0455 2275 3511 3891 5151
5226 5437 8491 8881 9770
6th Prize Rs.50/-
0005 1737 3196 5382 7303 9010
0085 1769 3220 5556 7331 9072
0176 1770 3570 5567 7491 9116
0183 1790 3595 5690 7622 9205
0191 1845 3628 5728 7644 9318
0245 2014 3634 5758 7786 9401
0294 2151 3643 5780 7982 9449
0302 2206 3836 5799 8090 9478
0492 2329 3847 5877 8200 9503
0498 2378 4417 6356 8281 9523
0873 2381 4691 6382 8349 9579
0995 2608 4803 6552 8495 9741
1181 2672 4934 6581 8620 9758
1272 2723 4938 6659 8636 9774
1526 2812 5116 6800 8746 9894
1596 3009 5189 7096 8921
1624 3144 5206 7217 9000

LION SERIES Dr No:6
1st Prize Rs.100000/- 946160
2nd Prize Rs.7000/- 68957
3rd Prize Rs.3500/-
13102 24427 35198 35831 46730
57778 68533 79545 81995 92128
4th Prize Rs.200/-
0598 1033 1405 2952 3992
5059 5655 6919 8682 9675
5th Prize Rs.100/-
0495 1445 1842 5522 6072
7363 8062 8348 9662 9735
6th Prize Rs.50/-
0086 1846 3574 5150 6757 8923
0107 1971 3695 5202 6935 8949
0151 2092 3705 5329 7027 8983
0152 2342 3736 5393 7141 9018
0200 2347 3756 5523 7179 9064
0383 2355 4072 5754 7201 9263
0435 2395 4150 5803 7207 9280
0475 2414 4162 5850 7468 9520
0725 2416 4204 5981 7561 9633
0822 2637 4297 6018 7628 9637
0838 2650 4469 6057 7635 9644
0851 2837 4526 6200 7682 9661
0859 2961 4548 6208 7747 9691
0953 3016 4560 6517 7772 9751
1094 3156 4642 6644 7872 9858
1628 3312 4682 6682 7885
1650 3335 4736 6744 8066

# ఆంధ్రప్రదేశ్‌కు సహకరించండి

>> అన్ని తట్టుకుని నిలబడ్డామన్నారు. బలోపేతమైన వ్యవస్థలను గత ప్రభుత్వం ఆటబొమ్మలుగా మార్చింది. పాలకులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. పాలన ఎలా ఉండకూడదో గత అయిదేళ్ల పాలన తెలియజేసిందన్నారు. గ్రామ పంచాయతీలను బలోపేతం చేసే దిశగా ముందుడగు వేస్తున్నామన్నారు. ఒకే రోజు రాష్ట్రంలో 13,236 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో మొదటగా ఈ కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా చేపడతామన్నారు. ఎన్నికలకు ముందు ఎన్నో అవమానాలు భరించామన్నారు. వ్యక్తిగతంగా కుటుంబ సభ్యులను సైతం గత ప్రభుత్వం అవమానించింది. వ్యవస్థలను బలోపేతం చేయడం కోసం దెబ్బలు తిన్నాం, భరించామన్నారు. ఉమ్మడి ఎపిలో కూడా ఏనాడు ఇటువంటి ఇబ్బందులు పడలేదన్నారు. మా కూటమిని ప్రజలు ఆశీర్వదించారు. వ్యవస్థలను బలోపేతం చేయడం కోసం దెబ్బలు భరించామన్నారు. మా కూటమిని ప్రజలు ఆశీర్వదించారు. అధికారం కట్టబెట్టారు, 164 అసెంబ్లీ స్థానాలు, 21 ఎంపీ స్థానాలతో మంచి ఓటింగ్ శాతంతో చారిత్రాత్మక విజయం సాధించామన్నారు. వ్యవస్థలను బతికించాలని, బలోపేతం చేయాలని అధికారంలోకి వచ్చాం. ప్రజాక్షేత్రంలో నిలబడి పోరాడాం గెలిచామన్నారు. మంచి పాలన అందించేందుకు సిద్ధంగా ఉన్నాం, మీ సూచనలు చాలా ముఖ్యమన్నారు ఎపి అనేది ఒకప్పుడు ఆదర్శవంతమైన రాష్ట్రంగా ఉండేది. గత అయిదేళ్లుగా పనిచేసిన ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. ఒక రాష్ట్రం ఎలా ఉండకూడదో అన్నదానికి ఉదాహరణగా ఎపి నిలిచిందన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామన్నారు. ముఖ్యమంత్రి విజన్ కోసం మేము కష్టపడుతామన్నారు. మా తరపున ఏమైనా తప్పులు ఉంటే అధికారులు తెలియజేయాలన్నారు. మేము సరిదిద్దుకుంటామం, ప్రత్యుకించి మా మంత్రుల శాఖలో ఏమైనా లోపాలు కనిపించినా, మా దృష్టికి తీసుకురండి. మేము వాటిని పరిష్కరిస్తామన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం చేపడతామన్నారు. 5,40, 000 మంచి నీటి కుళాయిలను కుటుంబాలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. స్కిల్ సెన్సెస్ కోసం అధికారుల సలహాలు, సూచనలు అవసరమన్నారు.

వికసిత ఆంధ్రప్రదేశ్ కోసం అధికారుల సూచనలు చాలా ముఖ్యమన్నారు. ఈ సమావేశానికి హాజరైన డి. సిఎం పవన్ కల్యాణ్‌ను ఎపి రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సీసోడియా పుష్పగుచ్ఛం అందజేసి, సత్కరించారు.

# పరారీలోనే గనుల శాఖ ఎండి

>> నీతి కొనసాగిందని అధికారులు భావిస్తున్నారు. ప్రధానంగా గనుల శాఖకు సుమారు 1200 కోట్లు నష్టం కలిగించిన ఒక సంస్థకు మాజీ డైరెక్టర్ వెన్నుదన్నుగా నిలిచి అక్రమాలకు ప్రోత్సహించినట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఈ సంస్థ గుత్తేదారులకు ఎన్‌ఒసిలు ఇవ్వడమే కాకుండా ఈ వ్యవహారాన్ని గుట్టు చప్పుడు కాకుండా కొనసాగించారు. చివరకు ప్రభుత్వానికి. సుప్రీంకోర్టుకు ఇచ్చిన నివేదికల్లో కూడా మాజీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి తప్పుడు సమాచారం ఇచ్చారని గుర్తించారు. ప్రస్తుతం వెంకట్‌రెడ్డి అందుబాటులో లేకుండా పోవడంతో ప్రభుత్వం మరింత సీరియస్‌గా ఈ వ్యవహారంపై దర్యాప్తు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఎసిబి డిజీ ప్రత్యక్ష పర్యవేక్షణలో గనుల శాఖలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేస్తున్నారు. నాలుగు బృందాలుగా ఏర్పడిన ఎసిబి సీనియర్ అధికారులు రికార్డుల పరిశీలన, క్షేత్రస్థాయి దర్యాప్తు వంటివి కొనసాగిస్తున్నారు.

ఈ వ్యవహారంలో గనుల శాఖలో పనిచేసిన కొందరు అధికారులు కూడా భాగస్వాములుగా ఉన్నట్లు ఎసిబి గుర్తించింది. వీరిపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అదేవిధంగా అక్రమాలకు సహకరించిన గత ప్రభుత్వ నేతలకు కూడా ఉచ్చు బిగించే అవకాశం ఉంది. దీనితో గనుల శాఖ అవినీతి ఊడలు ఎవరెవరి మెడలకు చుట్టుకుంటాయన్న అంశం ప్రస్తుతం ఆసక్తికరంగాను, చర్చనీయంగాను మారింది.

## వారం - వర్జ్యం

తేది : 06-08-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
విదియ రా.7.52
మఖ సా.5.43
వర్జ్యం రా.2.38-4.26
దు.ఉ.8.30-9.21, 1) రా.11.55-12.46
శుభసమయం : ఉ.7.00-7.40,
సా.3.00-4.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** మాటల చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకుని ఎంతటి పనినైనా సాధిస్తారు.

**వృషభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**కర్కాటకం :** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**సింహం:** ముఖ్యమైన విషయాలలో నిదానంగా వ్యవహరించటం మంచిది. బంధువుల కలయిక.

**కన్య :** తొందరపాటు నిర్ణయాలు తగదు. జీవిత భాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**తుల :** బంధు మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వస్తువుల సేకరణ.

**వృశ్చికం:** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**ధనుస్సు:** వాహనాలు, స్థలాల కొనుగోలు యత్నాలు సాగిస్తారు. అరుదైన అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా వుంటుంది. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**కుంభం :** భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**మీనం :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

6-8Pg3exHMNWJQEKCR.qxd:6-8Pg3exHMNWJQEKCR.qxd 1/1/02 6:38 AM Page 1



# నూతన మద్యం పాలసీకి కసరత్తు

## - అక్టోబర్ నుండి అమలు


**ఒంగోలు, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో నూతన మద్యం పాలసీ తీసుకొచ్చే విధంగా కూటమి సర్కారు కసరత్తు చేస్తోంది. ఇందుకోసం పలు రాష్ట్రాల్లో అమల్లో ఉన్న మద్యం పాలసీ విధానాలను అధ్యయనం చేయనున్నది. ఈ అధ్యయనాలు చేయడానికి నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది చంద్రబాబు ప్రభుత్వం. రాజస్థాన్, యూపీ, కర్నాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఎక్సైజ్ పాలసీలపై అధ్యయానికి అధికార బృందాలను పంపింది. అక్కడి బార్లు, మద్యం ధరలు, కొనుగోలు, నాణ్యత, చెల్లింపుల విధానం, డిజిటల్ పేమెంట్ అంశాలపై ప్రభుత్వానికి ఈ నెల 12లోగా అధికారులు నివేదికలు ఇవ్వనున్నారు. అక్టోబర్ 1నుంచి కొత్త ఎక్సైజ్ విధానం తెచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఈ నివేదికలన్నింటిపై మంత్రి ఒక సమావేశం నిర్వహించి చర్చించనున్నారు. ఈ చర్చల తరువాత కొత్త మద్యం విధానాన్ని సిద్ధం చేయనున్నారు. ఆదాయం కోణంలో కాకుండా ఎక్కడ అవకతవకలకు అవకాశం లేని విధంగా నూతన మద్యం విధానాన్ని సిద్ధం చేయాలి. దీని కోసం ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న అత్యుత్తమ ఆచరణను అధ్యయనం చేయాలి. లొసుగులు లోటుపాట్లు ఉండని మద్యం విధానాన్ని ప్రవేశపెట్టాలని అధికారులకు ఆదేశించినట్లు సమాచారం. గత ప్రభుత్వం తీసుకువచ్చిన మద్యం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడింది. నాణ్యత అన్న అంశాన్నే మరిచి తయారు చేసిన మద్యాన్ని ప్రజలకు అందించి వారి ప్రాణాలకే ముప్పు వచ్చేలా చేసింది. అలాంటి నాణ్యత లేని కల్తీ మద్యం మళ్లీ మన రాష్ట్రంలో కనిపించడానికి వీల్లేదు అన్నట్లుగా సమాచారం. మద్యం నాణ్యత విషయంలో రాజీపడొద్దు, గత ప్రభుత్వం అడ్డగోలుగా రేట్లు పెంచి పేదలను దోచుకుంది. దీంతో మద్యం కొనలేక అనేక మంది గంజాయి, నాటుసారా, కల్తీ మద్యానికి అలవాటు పడ్డారు. ఆరోగ్యాలను నాశనం చేసుకున్నారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన మద్యం అందుబాటు ధరలకే లభించేలా నూతన విధానం ఉండాలని ముఖ్యమంత్రి సూచించినట్లు సమాచారం. అదే విధంగా మద్యానికి బానిసలైపోయిన వారిని వ్యసనపరులను విముక్తులను చేయడానికి వారి పునరావాసానికి వీలుగా కూడా ప్రత్యేక విధానం తీసుకుని రావాలని కూడా సీఎం చంద్రబాబు సూచించినట్లు తెలిసింది. వ్యసనాలకు విము క్తులను చేయడానికి కూడా ఇతర రాష్ట్రాల్లో ఎలాంటి విధానాలు ఉన్నాయో అధ్యయనం చేయాలి. వైద్యఆరోగ్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని అక్టోబరు 2కల్లా విధానాన్ని అమలు చేయాలని, నాటు సారా, కల్తీ మద్యానికి వ్యతిరేకంగా ప్రత్యేక క్యాం పెయిన్ రన్ చేయాలని పొరుగు రాష్ట్రాల మద్యం మన రాష్ట్రంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలి. గంజాయి, మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం మోపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## వేగంగా సాగుతున్న ఎలక్ట్రిక్ బస్‌స్టేషన్ నిర్మాణం!



**తిరుమల,ఆగస్ట్ 5ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం కొండల్లోని తిరుమలలో పర్యావరణ పరిరక్షణకు వీలుగా విద్యుత్‌తో నడిచే ఆర్టీసి బస్సులను ప్రవేశపెట్టడంతో వాటికి ఛార్జింగ్ అవసరాలకు బాలాజీనగర్‌లో బస్‌స్టేషన్ నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయి. గతనెలలో ఏకంగా ఆర్టీసి ఎండి, ప్రస్తుత డిజిపి సిహెచ్ ద్వారక తిరుమలరావు తిరుమల సందర్శనలో ఈ స్థలాన్ని పరిశీలించారు. స్థలంఅనువుగా ఉండటంతో చకచకా నిర్మాణ పనులు మొదలు పెట్టారు. ప్రస్తుతం తిరుమల-తిరుపతి మధ్య 70వరకు విద్యుత్ ఆర్టీసి బస్సులు నడుస్తున్నాయి. కాలుష్యరహిత ఎలక్ట్రిక్ వాహనాలను ప్రయోగాత్మకంగా టిటిడిలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు వినియోగించారు. దీనివల్ల కాలుష్యశాతం తిరుమల ఘాట్‌రోడ్లపై తగ్గిందనే శాస్త్రవేత్తలు అంచనావేశారు. ఇప్పుడు తిరుమల ఘాట్‌రోడ్లపై 70వరకు విద్యుత్‌తో నడిచే ఆర్టీసి బస్సులు తిరుగుతున్నాయి. నిర్వహణ ఖర్చుకూడా బాగా తగ్గడంతో ఆ దిశగా ఆర్టీసి ముందుచూపుతో వ్యవహరిస్తోంది. ఏకంగా తిరుమలకు 150వరకు విద్యుత్ బస్సులు నడిపితే అందుకు తగ్గట్లు ఆర్టీసి డిపోను కూడా ఎలక్ట్రిక్‌గా మార్పుచేసే పనులు మొదలుపెట్టింది. బాలాజీనగర్‌కు పక్కన అవసరమైన సుమారు 2.86ఎకరాల స్థలంలో ఎలక్ట్రికల్ బస్‌స్టేషన్ ఏర్పాటు జరుగుతోంది. ఈ స్థలంలో ఆర్టీసి అవసరమైన నిర్మాణాలు, మార్పులు చేపట్టింది. ఇప్పటికే తిరుమలలో డీజిల్‌తో నడిచే వాహనాలను కూడా క్రమంగా తగ్గిస్తున్నారు. పూర్తిగా విద్యుత్‌తో నడిచే వాహనాలను కొండకు అనుమతించాలనే ఆలోచన ఉంది. తిరుమలడిపోకు చెందిన సుమారు 60వరకు బస్సులు ఉన్నాయి. ఈ బస్సులు తమిళనాడు, కర్నాటక,తిరుపతి ప్రాంతాల మధ్య నడుస్తున్నాయి. ఈ బస్సులన్నిటినీ విద్యుత్‌తో నడిచేవి తీసుకువచ్చేలోపు అందుకు అనుగుణంగా ఎలక్ట్రిక్ బస్‌స్టేషన్ కూడా నిర్మించి, పూర్తిస్థాయిలో గ్యారేజీ, పరికరాలు, విద్యుత్ ఛార్జింగ్ పాయింట్లు తదితర సౌకర్యాలను సమకూర్చుకోనుంది. రానున్న అక్టోబర్‌నెలలోపు ఈ పనులు పూర్తయి మరిన్ని విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టాలని ఆర్టీసి సిద్ధంగా ఉంది.

# పేదరిక నిర్మూలనకు అధిక ప్రాధాన్యం



జిల్లా కలెక్టర్ల సమావేశంలో అభివాదం చేస్తున్న సిఎం చంద్రబాబు

- ప్రతి నెలా ఒకటో తేదిన 'పేదల సేవలో' కార్యక్రమం
- ఎపి బ్రాండ్ ఇమేజ్‌కు జాతీయ,అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తేవాలి
- జిల్లా కలెక్టర్ల సదస్సులో ప్రసంగించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,.ఆగస్టు 5,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరిక నిర్మూలనకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని,ఈ విషయంలో అధికారులు పూర్తిస్థాయి సహకారం అందివ్వాలని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఇకపై ప్రతి నెలా ఒకటవో తేదిన" పేదల సేవలో" కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు.ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొని ప్రజలతో కలిసి,వారి సమస్యలను వింటూ పరిష్కరిస్తూ,ఆయా అంశాల్లో భరోసా నివావ్వలన్నారు.వెలగపూడి సచివాలయంలోని సమావేశ ప్రాంగణంలో రెండు రోజుల పాటు జరిగే జిల్లా కలెక్టర్ల సదస్సును సోమవారం ఉదయం సీఎం చంద్రబాబు ప్రారంభిం చారు.ఆయన అనంతరం సదస్సుకు హాజరైన జిల్లా కలెక్టర్లు లేచి నిలబడి అభివాదం చేసారు.సీఎం చంద్రబాబును సమావేశంలో పుష్పగుచ్ఛం అందజేసి ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ గౌరవించారు.ఈ సందర్భంగా ఆయన కీలకంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో విధ్వంసం చోటు చేసుకుంది.అన్ని వర్గాల ప్రజలు ఆ పాలనలో తీవ్రంగా నష్టపోయారన్నారు.ఈ దశలో అధికారంలో ఉన్న తవ కూటమి ప్రభుత్వం రాష్ట్ర పునర్ నిర్మాణ దిశలో చర్యలు తీసుకుంటుందన్నారు. అనేక ప్రణాళికలతో పేదరిక నిర్మూలనకు ముందుకు వెళ్ళుతుందన్నారు.ఇందు అను గుణంగా ప్రభుత్వానికి అధికారులు సహకరిం చాలన్నారు. పేదరిక నిర్మూలనకు జిల్లా కలెక్టర్లు వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలన్నారు.పార్టీ కార్యాలయానికి తాను వెళ్ళేటప్పుడు పెద్ద ఎత్తున ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయన్నారు.5 వేల ఫిర్యాదుల్లో సగం భూసమస్యలేనన్నారు.జగన్ పాలనలో పెద్ద ఎత్తున భూ కబ్జాలు అవకతవకలు జరిగాయన్నారు. సర్వే రాళ్ళు,పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫోటో వేసుకుకోవాలన్న దుర్మార్గపు ఆలోచన గతంలో చూసామని వివరించారు.ఇసుక మైనింగ్ వ్యవహారాల్లో ఇబ్బందులు తొలిగించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఉచిత ఇసుక విధానం అమల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కేవలం ఇసుక తవ్వకం రవాణాకే చార్జీలు వసూలు చేయాలన్నారు. రవాణా చార్జీలు పెరగకుండా అతి దగ్గరగా ఇసుక రీచ్ పెట్టాలన్నారు.ఎప్పటికప్పుడు రవాణా ధర ప్రజలకు తెలియాలన్నారు. అధికారులెవరైనా సరైన నిర్ణయం తీసుకోకపోతే వారిని అక్కణ్నుంచి తప్పిస్తానన్నారు. సచివాలయంలో ఇసుకబుకింగ్ చేస్తే రవాణా చార్జీలే చెల్లించేలా ఉండాలన్నారు. ఇసుక రీచ్ నుంచి ఇంటి వరకు తక్కువ చార్జీతో ఇసుక వచ్చేలా ఉండాలన్నారు.ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకుని వచ్చే విధంగా ఎవ్వరు వ్యవహరించవద్దన్నారు. గత ప్రభుత్వ హయంలో సహజ వనరుగా వచ్చిన ఇసుకను ఇష్టానుసారంగా దోపిడీ చేసారన్నారు. సుప్రీం కోర్టు చెప్పినా మభ్య పెట్టే ప్రయత్నం చేసారు.ఇసుక విషయంలో అక్రమాలు జరిగాయి. వాటిపై సీఐడీ విచారణ చేస్తున్నా మన్నారు. నిందితులను కఠినంగా శిక్షిస్తా మన్నారు. భూగర్భ జలాలను పెంచుకునేలా మనం ప్రయత్నం చేయాలన్నారు. చెక్ డ్యామ్‌లకు మరమ్మత్తులు చేయాలన్నారు. ముందుగా రిజర్వాయర్లు,చెరువులను పూర్తిగా నింపండన్నారు. గత ప్రభుత్వం గేట్లు మరమ్మత్తులకు డబ్బులివ్వకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రజల రాజధాని అమరావతిని ఉపాధికల్పన,సంపదసృష్టి,పేదరిక నిర్మూలన లక్ష్యంగా నిర్మిస్తామని తెలిపారు.గతంలో ఎందరో పెట్టుబడులకు ముందుకు వచ్చారు.గత ప్రభుత్వ వికృత చేష్టలు,విధ్వంసక చర్యలతో వెనక్కు తగ్గారు.సింగపూర్ అమరావతి రాజధాని నిర్మాణానికి ఒక ప్రణాళికను ఇచ్చింది.ఆ దేశంలో కీలక కంపెనీ ఇక్కడ పెట్టుబడులకు ముందుకు వచ్చింది.గత ప్రభుత్వం ఏం చేసిందో తెలియనది కాదు. అమరావతి రైతుల త్యాగాలు మరవను,వారిపై గత ప్రభుత్వం పెట్టిన కేసుల విషయంలో త్వరలో కీలక నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద భూ సేకరణ ప్రాజెక్టు అమరావతి అన్నారు.ఇంత పెద్ద రాజధాని ఎక్కడా ఉండదన్నారు.. అందమైన భవనాలను తుది దశలో నిలిపివేసింది, రహదారులు,అంతర్గత దారుల స్థితి దారుణంగా మారిందన్నారు.ప్రతి తెలుగు బిడ్డ అమరావతి నాది అని గర్వంగా గుర్తించాలి చెప్పుకోవాలన్నారు కొత్తగా ప్రణాళికలు ఏమీ లేవని, పాత వాటినే కొనసాగిస్తూ నిర్మాణం చేస్తామని తెలిపారు.

# తిరుమల సమాచారం

## ప్రత్యేక ప్రతిభావంత పిల్లలకు శ్రీవారి దర్శనం



- చెన్నై రోటరీ క్లబ్ ఔదార్యం

**తిరుమల,ఆగస్ట్ 5ప్రభాతవార్తప్రతినిధి:** వాళ్ళంతా పలురకాల ఇబ్బందులు పడతున్న దివ్యాంగ పిల్లలు. అయితే వీరికి తమిళనాడు చెన్నైలోని రోటరీ క్లబ్, చెన్నై స్థానిక సలహా కమిటీ సభ్యులు 1008మంది ప్రత్యేక ప్రతిభావంత పిల్లలకు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనమ్ కల్పించారు. చెన్నై నుండి రైళ్ళో తిరుపతికి చేరుకున్న వీరంతా ఆర్టీసి బస్సుల్లో తిరుమలకు చేరుకున్నారు. వీరికి టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అధికారులు ప్రత్యేకంగా చక్కటి దర్శనం చేయించారు. కాళ్ళు, కళ్ళు దివ్యాంగులైనా తమకు స్వామివారి దర్శనభాగ్యం కలిగిందని ప్రత్యేక ప్రతిభావంత పిల్లలు ఆనందం వ్యక్తం చేశారు. మానవసేవే మాధవసేగా భావించి రోటరీక్లబ్ తీసుకున్న మంచి నిర్ణయం అభినందనీయమని టిటిడి తెలిపింది. సోమవారం ఉదయం ఈ పిల్లలందరూ స్వామివారి దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నై రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మహావీర్‌బోత్రా, ఈవెంట్ ఛైర్మన్ పంకజ్ కంకారియా తదితరులు ఉన్నారు. కాగా వీరికి తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రత్యేకంగా బస్సులు సమకూర్చి తిరుమలకు పంపారని తెలిపారు.

## అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం



**తిరుమల, ఆగస్ట్ 5ప్రభాతవార్తప్రతినిధి:** రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని, అన్నీ శుభాలు కలగాలని ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో సినీప్రముఖులు శ్రీముఖి, తదితరులు స్వామివారిని దర్శించు కున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు లోకేష్ ప్రోత్సాహం



**విజయవాడ,ఆగస్టు 5,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యారంగంలో ప్రతిభను కన్పరుస్తున్న వారికి మానవవనరులశాఖా మంత్రి నారా లోకేశ్ అండగా నిలుస్తున్నారు.ముఖ్యంగా ఐటిటిల్లో, ఇతర ఉన్నత కోర్సులో సీటు వచ్చిన విద్యార్థులకు ఆయన ఫీజుల విషయంలో పూర్తి భరోసాను ఇస్తున్నారు.ఈ నేపథ్యంలోనే పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలికి చెందిన విద్యార్థి నాగబసమయ్య ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నపూ ఐఐటీలో సీటు సాధించారు.అయితే ఐఐటి చెల్లించాల్సిన సాధారణ ఫీజు స్తోమత ఆ విద్యార్థికి లేదు,సామాజిక మాధ్యమాల ద్వారా ఈ విషయం తెలుసుకున్న మంత్రి లోకేశ్ ఈ విషయమై స్పందించారు.నాగబసమయ్య ఫీజు చెల్లింపుల్ని తాను చూసుకుంటానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. "మీరు లఖ్‌నపూ ట్రిబుల్ ఐటీలో చదువుతారు. మీ కలల్ని సాకారం చేసుకుంటారు. ఫీజు సంగతి నేను చూసుకుంటాను. ఆల్ ది బెస్ట్ బసవయ్య" అని ఎక్స్‌లో లోకేశ్ పేర్కొ న్నారు. "ఐఐటీ జామ్-2024లో నాకు 930 ర్యాంకు వచ్చింది. లఖ్‌నపూ ట్రిబుల్ ఐటీలో డేటా సైన్స్ కోర్సులో సీటు సాధించా. దీనికి గాను రూ.4 లక్షల వరకు ఫీజు అవుతుంది. మా కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా నా చదు వుకు సాయం చేయండి" అని లోకేశ్‌ను అభ్య ర్థిస్తూ బసవయ్య చేసిన పోస్టుపై ఆయన పై విధంగా స్పం దించారు.

విద్యారంగానికి సంబంధించి మంచి ప్రతిభ ఉన్న ఏ విద్యార్థికి ఉన్నత విద్యా వకాశాలను చేజారనివ్వమని నారాలో లోకేశ్ స్పష్టం చేసారు.

# పెట్టుబడిదారులకు విస్తృత అవకాశాలు

- విద్యుత్ రంగంలో పెట్టుబడి పెట్టే సంస్థలతో చర్చలకు సిద్ధం
- ప్రవాస భారతీయులకు పిలుపు : మంత్రి గొట్టిపాటి



**అద్దంకి, ఆగష్టు 5, ప్రభాతవార్త** నారా చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సన్‌రైజ్ స్టేట్‌గా అవిర్భవిస్తుందని విద్యుత్‌శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ప్రవాస భారతీయులు ఎపిలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపు నిచ్చారు. ఎపి పెట్టుబడులు పెట్టేందుకు విస్తృత అవకాశాలు వున్నాయని, విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెట్టే సంస్థలతో చర్చిస్తామని, ఎనర్జీ ఆసోసియేషన్‌తో సమావేశాలకు విద్యుత్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రెన్యూబుల్ ఎనర్జీలో పెట్టుబడు దారులకు ఎపి ప్రభుత్వం రెడ్ కార్పెంట్‌తో అహ్వానం పలుకుతుందని, మంత్రి పెర్కొన్నారు. రాష్ట్రంలో గత 5ఏళ్ళ వైసిపి ప్రభుత్వం పెట్టుబడు దారులను భయపెట్టిందని తద్వారా పెట్టుబడులు శున్యం అయ్యాయని మంత్రి విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ భౌగోళిక పరిస్థితులు దేశంలో ఏరాష్ట్రానికి లేవని, మంత్రి వివరించారు. రాష్ట్రంలో రాజకీయంగా స్థిరత్వంతో కూడిన ప్రభుత్వం వున్న నేపద్యంలో పెట్టుబడు దారులు పరిశ్రమ ఏర్పాటుకు నిశ్చంతగా ముం దుకు రావాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అహ్వా నించారు. అమెరికాలోని ప్రవాస భారతీయులతో మం త్రి గొట్టిపాటి రవికుమార్ వర్చువల్‌గా సమావేశం అయ్యారు. పెట్టుబడు దారు లకు కావాల్సిన వసతులను కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం అన్నీ విధాల సిద్ధంగా వుందని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం విధానాల వలన పారిశ్రామిక వేత్తలు రాష్ట్రానికి రావాలంటేనే భయపడ్డారని, రాజకీయంగా వేదించడం వలన చాల సంస్థలు పెట్టుబడులు ఒప్పందాలను రద్దుచేసుకోవడంతోపాటు కొత్తగా పెట్టుబడులు కూడ రాలేదన్నారు. రాబోయే 5ఏళ్ళకు సంబంధించి దేశంలో అత్యుత్తమ పారిశ్రామిక విధానాన్ని ఎపి ప్రభుత్వం పెట్టుదారుల కోసం తీసుకరానున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ప్రధానంగా విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి బరోసా ఇచ్చారు. సోలార్, విండ్ ఎనర్జీలకు సంబంధించి, పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ముందుకు రావాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ కోరారు. గత ప్రభుత్వంలో ది నేషనల్ సోలార్ ఎనర్జీ ఫౌండేషన్, ఇండియన్ విండ్ పవర్ ఆసోసియేషన్, ఆసోఛాయ్ లాంటి ఆసోసియేషన్‌ల సలహాలకు విజ్ఞప్తిలకు ప్రాధాన్యత దక్కలేదని, ఆయన అన్నారు.

గత ప్రభుత్వ నిర్ణయాల వలన, ఎపిలో విద్యుత్ రంగం పూర్తిగా నష్టం పోయినట్లు మంత్రి పెర్కొన్నారు.

# అధికారం ఉందని తండ్రీ కొడుకులు దోచేసుకున్నారు

## - మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**పుంగనూరు,ఆగస్టు 5 ప్రభాతవార్త** ప్రశాంతమైన పుంగనూరు నియోజకవర్గం గత పాలనలో తండ్రీకొడుకులు మొత్తం దోచేసుకున్నారని, నియోజకవర్గం మొత్తం అల్లకల్లోలమైపోయిందని, ఈ నియోజకవర్గంలో జరిగిన అక్రమాలు,అవినీతి నిర్మాణాలు, ఆక్రమణలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు అవసరమని రాష్ట్ర రవాణాశాఖా మంత్రి రాంప్రాద్‌రెడ్డి అన్నారు. సోమవారం చిత్తూరు జిల్లా పుంగనూరు పట్టణంలో రోడ్‌షో నిర్వహించారు. ఎన్టీఆర్ సర్కిల్‌లో పార్టీ జెండా ఎగురవేసిన అనంతరం జడ్పీవిశ్రాంతి భవనంలో జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు అధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన స్థానిక తెలుగుదేశం ఇన్‌చార్జి చల్లాబాబుతో సహా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ,గత ఐదేళ్ళలో రాష్ట్రంలో రాక్షసపరిపాలన సాగితే,గత పదేళ్ళుగా పుంగనూరు నియోజకవర్గంలో దుర్మార్గపు పరిపాలన జరిగిందన్నారు. నాయకులనే పేరుతో దొరికినదంతా దోచేసుకుని అడ్డగోలుగా వ్యవహరించి పుంగనూరులో అల్లకల్లోలం రేపారన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వారి ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో పాటూ ప్రభుత్వభూములు, కొండలు,గుట్టలు దారులను స్వాహాచేసిన వారిపై సమగ్ర దర్యాప్తునకు జిల్లా యంత్రాంగం వెంటనే చర్యలు ప్రారంభిం చాలన్నారు. నియోజక వర్గాల్లో ప్రజలచే రాళ్ళదెబ్బలు తప్పవని దాక్కుంటున్న ఇపుడు తండ్రీకొడుకులకు పట్టిన దౌర్భాగ్యం ముఖ్యమంత్రి చంద్ర బాబు నేతృత్వంలో శాంతి, అభివృద్ధిల అజెం డాగా ప్రజాపాలన సాగు తుం దన్నారు. చిత్తూరు జిల్లాలలో ఇరిగేషన్ భూ ములు, మైనింగ్ భూ ములు, ఎక్సైజ్, జీయాలజీశాఖల అధి కారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రభు త్వ, ప్రజల భూముల, ఆస్తులపై దౌర్జన్యాలకు సహ కరించిన వారు అధికారు లైనా, నాయకు లైనా ఏవరినీ ఉపరేక్షించేది లేదన్నారు. పుంగనూరు పట్టణంలోని రాయలచెరువు వంక పోరంబోకు ఇరిగేషన్ భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ఇరిగేషన్ కిందకు వచ్చే వంక పోరంబోకు భూమిలో నిబంధనలకు వ్యతిరేఖంగా ఇచ్చిన పటా ్టలపై దరా ్యప్తు చేయాలన్నారు. తెలుగుదేశం నాయకులు సివి రెడ్డి, పోలీస్‌గిరి, వెంకటరమణరాజు, సయ్యద్ సుహేల్‌బాషా,సుకుమార్‌బాబు కొత్తఇండ్లు సత్య నారాయణరాజు, రామకృష్ణమ రాజులతో పాటూ పలు మండలాల నుంచి వేలాదిగా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



పుంగనూరులో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, చల్లాబాబుల రోడ్‌షో

# గత అయిదేళ్లలో అమలుకాని హామీలు!

## - తిరుమలకు మోనోరైల్ ప్రతిపాదనలు కొండెక్కాయి..

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమలకు వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం రోజురోజుకూ వస్తున్న భక్తుల సంఖ్యకు తగ్గట్లు ఏడుకొండలపైకి ఉన్న రెండు ఘాట్‌రోడ్లు విపత్తులను తట్టుకోలేకపోతే ప్రత్యామ్నాయమార్గంగా మోనో,ట్రామ్‌రైల్ నడపాలని గత ఐదేళ్లలోని ధర్మకర్తలమండలి నిర్ణయించింది. ఎలాంటి పరిస్థితుల్లోనూ,విపత్కర సమయంలోనూ తిరుమలకు ప్రస్తుతం ఉన్న ఘాట్‌రోడ్డులు అనుకూలంగా లేకపోతే వైఖానస ఆగమానికి ఆటంకం లేకుండా రోడ్డుపై వెళ్ళే మోనో,ట్రామ్‌రైల్ తరహాలో నడిపితే ఎలా ఉంటుందనే అభిప్రాయం తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన సాగిన పాలకమండలి నాలుగు సంవత్సరాల క్రిందట ప్రతిపాదన చేసింది. 2019లో రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై టిటిడి ఛైర్మన్‌గా తొలిసారి బాధ్యతలు చేపట్టిన వైవి సుబ్బారెడ్డి 2020 ఫిబ్రవరి 23న తిరుపతిలో మీడియాతో తన అభిప్రాయం వెల్లడించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ శేషాచలంలో తిరుమలకొండకు తీగలపై నడిచే రైలు వంటి(రోప్‌వే)జోలికి వెళ్ళబోమని కూడా స్పష్టం చేశారు. గతంలోనే ఇదే విషయంగా హైదరాబాద్ మెట్రో ఎండి ఎన్‌విఎస్‌రెడ్డితో చర్చించి నివేదిక కూడా తెప్పించుకుంటామని తెలిపారు. నివేదిక ప్రకారం ఆగమపండితులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. అయితే ఈ హామీ పూర్తిగా నెరవేరలేదు. ఆస్ట్రియాలో ఎత్తయిన కొండలపైకి మోనోరైలు వెళుతోందని, దానిని మోడల్‌గా తీసుకుని తిరుమలకు రైలు ఏర్పాటును పరిశీలిస్తామని చెప్పారు. గత ఐదేళ్ళలో ఈ ప్రతిపాదనపై ఊహాగానాలు తప్ప కనీసం ప్రతిపాదనలు వరకు కూడా వెళ్లలేదు. శేషాచలంఅడవుల్లో వెలసిన తిరుమలక్షేత్రంలో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా మోనోరైలు ప్రతిపాదన కొంతవరకు ఉపయోగపడుతుందని కూడా భావించారు. అయితే ఇప్పటివరకు కనీసం దీనిపై చర్చించిన దాఖలాలు లేవు. 2021నవంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు తిరుమలకు వచ్చే రెండోఘాట్‌రోడ్డుపై భారీగా కొండచరియలు విరిగి జారిపడటం, రక్షణగోడలు, రోడ్లు ధ్వంసమైన విషయం విదితమే.

# 26.28 లక్షల పక్కా ఇళ్లకు అనుమతి

## సీనియర్ ఐఎఎస్ అజయ్‌జైన్

### రెవిన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల మధ్య సమన్వయం ఉండాలి :రెవిన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

**సచివాలయం. ఆగస్టు 5. ప్రబాతవార్త.** పరిపాలన అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని రాష్ట్ర రెవిన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సోమవారం వెలగపూడి సచివాలయంలోని కలెక్టర్ల కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్లతో తొలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ కలెక్టర్ల ద్వారా మంచి పరిపాలనతో పాటు పాలనలో పారదర్శకత, బాధ్యత, జవాబుదారీతనం ఉండాలన్నారు. వ్యవస్థలను గాడిలో పెట్టి సామాన్యులకు న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, పేదవారికి అండగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. సమర్ధ వంతంగా పథకాలను అమలు చేస్తూ, ప్రజా ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కారించాల్సిన అవసరం ఉందన్నారు. జూలై, ఆగస్టు నెలల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమం విజయవంతం చేయటంతో పాటు తొలి రోజే 90 శాతంకు పైగా పంపిణి చేయడం శుభ పరిణామం అన్నారు. జిల్లా పరిపాలన నిర్వహణలో కలెక్టర్లు చాలా కీలకం అన్నారు. గత ఐదేళ్ళ ప్రభుత్వ పాలనలో వ్యవస్థలు చిన్నాభిన్నమయ్యాయని, గతంలో ఒకే ఒక కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించి, గత పాలకులు తమ స్వార్థం కోసం కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరిగిన వెంటనే ఆ ప్రదేశాన్ని కూల్చివేశారన్నారు. జిల్లాలో ఫ్రీహోల్ట్ (యాజమాన్యులు హక్కులు కల్పించిన) భూముల రిజిస్ట్రేషన్లు (గిఫ్ట్, సేల్) పరిశీలించాలన్నారు. అసైన్డ్ భూములు, ఇనాం సర్వీస్ తదితర భూములకూ గత ప్రభుత్వం పాటించిన విధి విధానాలను పున:పరిశీలించాలన్నారు. గత ముఖ్యమంత్రి పట్టాదారు పాసుబుక్‌లపై తన ఫోటోలు ముద్రించారని, తద్వారా విలువైన ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. 77 లక్షల సరిహద్దు రాళ్ల విషయంలో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవస్థలను పాడు చేస్తే ఆ వ్యవస్థే వారిని తినేస్తుందనే దానికి గత పాలకులే సాక్ష్యం అన్నారు. భూముల సమస్యల పరిష్కారానికి గుజరాత్ ప్రభుత్వం కఠినతరమైన రూల్స్‌తో ముందుకు వెళుతున్నారని, అంతకంటే మరింత కఠిన తరమైన నిబంధనలతో మనం ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ భూముల కన్వర్షన్‌లో నిబంధనల అమలులో కలెక్టర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. గత ప్రభుత్వంలో అక్రమంగా కన్వర్ట్ అయిన ల్యాండ్‌లపై చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్రంలో 80 శాతంకు పైగా సమస్యలు రెవిన్యూకు సంబంధించినవేనని, రెవిన్యూ శాఖను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. రెవిన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అధికారుల మధ్య సమన్వయం ఉండి, అధికారులు సమర్ధవంతంగా పని చేయాలని రాష్ట్ర రెవిన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.

వార్త

సంపద ఉప్పునీరు లాంటిది. ఎంత తాగితే అంత దప్పిక పెరుగుతుంది. సంపదకు అహంకారం తోడైతే, అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి.

-గోల్డ్‌స్మిత్

# ప్రభుత్వాన్ని కూల్చివేసిన 'కోటా' మంటలు!

పరస్పరదాడులతో మధ్యప్రాచ్యం అట్టుడికి పోతుంటే ఇపుడు నిరసనలు ఆందోళనలతో పొరుగుననే ఉన్న బంగ్లాదేశ్‌ప్రభుత్వం కుప్పకూలింది. బంగ్లాదేశ్‌లో ఉవ్వెత్తున ఎగిసిపడిన నిరసనలు, ఆందోళనలు చివరకు దేశ ప్రధాని షేక్ హసీనా రాజీనామాకు దారితీసేంతవరకూ ఆగలేదు. తాత్కాలికంగా సైనిక పగ్గాలు చేపట్టిన వాకర్ ఉల్ జమాన్ 45 నిమిషాలు మాత్రమే గడువు ఇచ్చి దిగిపోవాలని స్పష్టంచేయడంతో బంగ్లాప్రధాని హసీనా రాజీనామాచేయడం, ఆపై మిలిటరీ హెలికాప్టర్‌లో అదృశ్యప్రాంతానికి వెళ్లిపోవడం వంటివి క్షణాల్లో జరిగిపోయాయి. అసలు ఏమిటీ విపరీత ధోరణులు? ఎందుకింత రాద్ధాంతం? 300 మందికిపైగా చనిపోయారు. మరో వెయ్యిమందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం అయ్యాయి. సాక్షాత్తూ ప్రధాని అధికారిక నివాసాన్ని కూడా ధ్వంసంచేసారు. ఎందుకింత హింస ప్రజ్వరిల్లింది. కేవలం రిజర్వేషన్ల ఒక్కటే సమస్యా? మరేదైనారాజకీయ కోణం ఉందా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. నిరసనకారులు, ఆందోళనకారుల్లో ఉగ్రవాదులున్నారని, దేశం మొత్తం కర్ఫ్యూవిధించి కఠినంగా అణిచివేయాలని ముందురోజే ప్రధాని హసీనా ఆదేశాలు జారీచేసారు. అనుకున్నట్లుగానే సైన్యం వీధుల్లోకి రావడం ఎక్కడికక్కడ కట్టడిచేయాలని యత్నించినా నిరసనకారులు ఆగలేదు. సరికదా మరింతగా వేలాదిమంది ఆందోళనలో పాలు పంచుకున్నారు. అసలు ఎందుకింత ఆందోళన, ఏమిటీహింసఅనే లోతుల్లోకి వెళితే 1971లో బంగ్లాదేశ్ విముక్తికోసం జరిగిన పోరాటంలో పాల్గొన్న అమరవీరుల కుటుంబాల్లోని వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో 30శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ షేక్ హసీనా ప్రభుత్వం ఉత్తర్వులు అమలులోకి తెచ్చింది. ప్రతిభ ఆధారంగా రిజర్వేషన్లు కల్పించాలన్న ఆందోళనలు అప్పటినుంచే ప్రారంభం అయ్యాయి. అయినా కూడా హసీనా ప్రభుత్వం మొండిగా ఈ విధానం అమలుచేయాలని తలపోయడంతో ఇందుకు ప్రతిపక్షాలు కూడా తోడయ్యాయి. ఇదే అదనుగా చూసుకుని ఆందోళన ఉధృతం కావడంతోపాటు రాజకీయ రంగు పులుముకుంది. ఇప్పటికే ప్రధాన ప్రతిపక్షం బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ ఎన్నికలను సైతం బహిష్కరించింది. మరికొన్ని ఇతర విపక్షాలు కూడా ఈ ఆందోళనలో పాలుపంచుకోవడంద్వారా మొత్తం ఆందోళన హింసాత్మ కంగామారింది. సుప్రీంకోర్టు ఈ రిజర్వేషన్లను ఐదుశాతానికి కుదిస్తూ తీర్పు వెలువరించింది. సుప్రీం ఆదేశాలను అంగీకరించినట్లే కనిపించినా ప్రభుత్వం తన తీరు మార్చుకోలేదని అదే రిజర్వేషన్లు అమలుచేస్తున్నదని నిరసనకారుల ఆక్రోశం. ఆందోళనలు తగ్గుతాయని భావించిన ప్రభుత్వానికి చుక్కెదురయింది. ప్రధాని రాజీనామా డిమాండ్‌తో ఆందోళనలు ఉగ్రరూపం దాల్చాయి. ప్రభుత్వం తన పంథానుమార్చుకోకుండా 30శాతం అమలుచేస్తామని ప్రకటించడంతో, ఈ వ్యవస్థ వల్ల అధికార అవామీ లీగ్ కార్యకర్తలు, మద్దతుదారులకే ప్రయోజనాలు కలుగుతున్నాయని, ప్రతిభ కలిగినవారు నష్టపోతున్నారనే నిరసనలు బయలుదేరి రానురాను హింసాత్మకంగా మారిపోయాయి. ఐదోసారి పాలన పగ్గాలుచేపట్టిన షేక్ హసీనాకు ఈసారి రోజులు కలిసి రాలేదు. గత జనవరిలోనే ఆమె ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. మార్చినుంచే ప్రారంభం అయిన ఈ ఆందోళన తీవ్రరూపం దాల్చడంతో పాలన చేపట్టిన ఆర్నెల్లకే ప్రభుత్వం కూలిపోయిన పరిస్థితి ఏర్పడింది. కేవలం రిజర్వేషన్లు ఒక్కటేనా అంటే కారణం కానేకాదని అక్కడి రాజ్యాంగ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత కూడా ఇందుకు తోడయింది. ఐదుసార్లు ప్రభుత్వం ఏర్పాటుచేసిన అవామీలాగ్‌కు అధికార దర్పం పెరిగిందని, ఏకపక్ష పాలనవల్ల బంగ్లాదేశ్‌లో సామాన్యుల బతికేపరిస్థితి లేదన్న నిరసనలు పెరిగాయి. ఇవన్నీ పేరుకునిపోతూ ఇపుడు రిజర్వేషన్ల రూపంలో ఒక్కసారిగా ప్రజా వ్యతిరేకత పెల్లుబికింది. సినీ నటులు, పారిశ్రామిక రంగం, ఒకటేమిటి అన్ని రంగాలు కూడా రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమానికి మద్దతిచ్చాయి. దీనితో ఒక్కసారిగా హింస కూడా ప్రజ్వరిల్లింది. కట్టలు తెంచుకున్న ప్రజాగ్రహానికి అవామీలీగ్‌ప్రభుత్వం తలవంచక తప్పలేదు. ప్రజలను దేశాన్ని సురక్షితంగా ఉంచాల్సిన బాధ్యత తాత్కాలిక ప్రభుత్వంపై ఉందని, ఆర్మీచీఫ్ పాలన పగ్గాలుచేపట్టినందున శాంతియుత వాతావరణం నెలకొంటుందని ఆశిస్తున్నట్లు హసీనా కుమారుడు సాజిద్ వాజెద్‌జాయ్ చేసినవ్యాఖ్యలుచూస్తుంటే ఇక బంగ్లాదేశ్‌కు మిలిటరీ పాలన ఒక్కటే శరణ్యం అన్నట్లుకనిపిస్తోంది. పాకిస్తాన్ చెరనుంచి భారత్ మద్దతుతో విముక్తి పొంది తూర్పుపాకిస్తాన్ కాస్తా బంగ్లాదేశ్‌గా ఆవిర్భవించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్త కర్ఫ్యూ అమలుచేయడంతో పాటు సైన్యాన్ని రంగంలోకి దించుతూ ఉత్తర్వులు జారీచేసారు. కానీ అప్పటికే పరిస్థితి అదుపు తప్పింది. పొరుగుననే ఉన్న శ్రీలంకలో వెల్లువెత్తిన నిరసన తరహాలోనే ప్రభుత్వంపై ఆందోళన కారులు తిరగబడ్డారు. పరిస్థితి చేయిదాటిపోకముందే ఆర్మీ చీఫ్ మొత్తం పాలనను తన అదుపులోకి తీసుకోవడం, ఆందోళనలను అదుపుచేసే కార్యాచరణకు దిగడంతో కొంతవరకూ ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. కానీ ఈ ఉద్రిక్తతలు ఇంకెంత కాలం కొనసాగుతాయో చెప్పలేనిపరిస్థితి ఉంది. ప్రస్తుతం రాజ్యాంగ సంక్షోభంతో సతమతం అవుతున్న బంగ్లాదేశ్‌కు సమీపభవిష్యత్తులో మంచిరోజులు వస్తాయని ఆశించడం కూడా కష్టమే.

మాట్లాడడానికి ముందు శ్రద్ధగా వినాలి. రాయడానికి ముందు బాగా ఆలోచించాలి.



ప్లినీ

విజయం వల్ల లాభాలు ఆశించేవారు, ఆ విజయాన్ని పొందేందుకు తిప్పలు పడక తప్పదు.



డబ్ల్యు ఎమర్సన్

# ప్రజావాక్కు



## తెలుగు భాషకు గ్రహణం

ముఖ్యంగా తెలుగు సబ్జెక్టు కూర్పు విషయంలో వృత్తిలోకి కొత్తతరం ఉపాధ్యాయులు ప్రవేశించాక పాత పాఠ్యాంశ పద్ధతులకు తిలోదకాల్చి బోధనా పద్ధతిని సులభతరం చేస్తున్నామనేపేరుతో ఏనాటినుంచోపాఠ్యాంశాల్లో ప్రథమ తాంబూలమందుకున్న పద్యభాగాన్ని నిర్వీర్యం చేయడం జరిగింది. పాఠ్యాంశాల్లో భాగమైన శతకాలు, భారత, భాగవత పద్యాలు కనుమరుగయ్యాయి. తెలుగు సంస్కృతిని, సంప్రదాయబద్ధమైన, ధర్మబద్ధమైన జీవితాన్ని విద్యార్థి దశలోనే వంటబట్టించుకునేందుకు ఉద్దేశించి పద్య, అర్థ, తాత్పర్యసహితమైన పాఠ్యాంశాలు ఆనాడు రూపొందించబడ్డాయి. కాలక్రమేణా పాలకుల ఆలోచనా విధానాలు, సంకుచిత ధోరణులతో భాష కూడా రాజకీయ చట్రంలో ఇరుక్కుని ఆ ప్రభావంతో పదాలన్నీ కుంచించుకుపోయి పెదాలు తడబడుతున్నాయి. ప్రభుత్వ అంకెలలో ఎలా ఉన్నా నేర్చుకునే వారిని చూస్తే తెలుగు భాషను నాల్గవ చివరి స్థానానికి దిగజార్చారు.

-జోస్యుల లక్ష్మీకాంత్, విజయవాడ

## అభివృద్ధికి దూరంగా నూతన మండలాలు

ఇటీవలి కాలంలో నూతనంగా ఏర్పడిన మండల కేంద్రాలు సరైన వసతులు లేకఅభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. కనీసం కొన్నిమండల కేంద్రాలకు సరైనరోడ్డు మార్గాలు లేక ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా లేని పరిస్థితులున్నాయి. ఈ మండల కేంద్రాల నుండి గ్రామాలకు సరైన రోడ్డు మార్గాలు లేక ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. చాలా నూతన మండల కేంద్రాలలో సొంత ఆఫీసులు కూడా లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. నూతనంగా ఏర్పడిన మండలాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

## కొత్త వైరస్‌లను అరికట్టాలి

గతంలో కొవిడ్ మహమ్మారి దేశంలో లక్షలాది మంది ప్రాణాలను హరించింది. అప్పుడు నిర్లక్ష్యమే కొవిడ్ విస్తరణకు దారితీసి అనర్థానికి హేతువైంది. ఇప్పుడు కొత్తగా కేరళ, గుజరాత్ రాష్ట్రాలలో నిఫా, చాందీపుర అనే రెండు వైరస్‌లు ప్రవేశించాయి. ఈ వైరస్‌ల కట్టడికి కేంద్ర, రాష్ట్ర ఆరోగ్యశాఖలు తగు చర్యలు తీసుకొని వీటి నివారణకు పూనుకోవాలి.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

## పెన్షన్ పెంచాలి

కేంద్రప్రభుత్వం, ప్రైవేట్ రంగంలో దశాబ్దాలుగా పనిచేసే పదవీ విరమణఅయిన ఉద్యోగులకు వర్తించేఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ 1995 కింద గత రెండు దశాబ్దాలుగా ఎదుగుబొదుగు లేని కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే వస్తున్నది. కేంద్ర ప్రభుత్వానికి అనేక సార్లు విన్నపాలు చేసినా, ఎంపిలు పార్లమెంట్‌లో ప్రతీ సెషన్‌లోనూ ప్రస్తావించినా ఎలిన వారి కఠిన హృదయం కరుగ లేదు. మొన్నప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఇపిఎస్ 95 కింద వచ్చే పెన్షన్ పెరుగుదల ప్రకటన ఆర్థిక మంత్రి ప్రకటిస్తారని ఎదురు చూశారు. ఈ బడ్జెట్‌లో కూడా నిరాశే మిగిలింది. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఏ ఉద్యోగం చేయనివారికి కూడా వృద్ధాప్య పింఛను నాలుగువేలు ఇస్తున్నాయి. ఈ విషయంలో కేంద్రం ఆలోచించాలి. పెన్షన్ పెంచాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

## రాష్ట్రవ్యాప్తంగా స్వీకరించాలి

మాజీ మంత్రి పెద్దిరెడ్డి భూకబ్జా బాధితులు వందల సంఖ్యలో అర్జీలు ఇవ్వడం ఆశ్చర్యం కలిగించడం లేదు. నిజానికి గత ఐదు సంవత్సరాలుగా పాలకపక్ష నేతలు రాష్ట్రవ్యాప్తంగా అనేక విధాలుగా భూఆక్రమణలకు పాల్పడ్డారు. ఇళ్లస్థలాలకు సేకరించిన భూముల్లో కూడా కోట్లాది రూపాయలు దోచుకున్నారు. ప్రభుత్వ భరోసా ఇస్తే నష్టపోయిన వారు వేల సంఖ్యలో ఫిర్యాదులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వం ఈ తరహా అర్జీల స్వీకరణ నియోజకవర్గాల వారీగా చేపట్టాలి. అక్రమాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి. ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సత్వర నిర్ణయాలు తీసుకోవాలి..

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## బీమా సౌకర్యం కల్పించాలి

రోడ్డుపైన వ్యాపారాలు చేసుకునే వ్యాపారులకుజీవిత బీమా సదుపాయం కల్పించడం ముఖ్యం. ఇటీవల చేపలు అమ్ముకునే మహిళ వైపు కారుదూసుకొని రావడంతో మృత్యువాతపడడం గమనించవచ్చు. అలా ఒకేసారి కుటుంబ యజమానులను కోల్పోయి రోడ్డున పడకుండా బీమా కల్పించడం ద్వారా కొంత రక్షణ కల్పించినట్లు అవుతుంది. దేశంలో తొంభైశాతం మంది ప్రజలు అస్థిర రంగంలోనే ఉన్న నేపథ్యంలో ఎల్‌ఐసితో కలిసి ప్రజలు ప్రభుత్వం 70:30 నిష్పత్తిలో బీమా సౌకర్యం కల్పించే ఏర్పాటు చేయాలి. అస్థిరరంగంలో ఉన్న వారికి అందరికి బీమా సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ప్రాజెక్టుల నిర్వహణలో నిర్లక్ష్యమే ప్రజలకు శాపం!

**సాగునీటి జలాశయాలు నిధుల కొరతతో, పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా నిర్వహణ లోపాలతో ఉన్నాయి. కేంద్ర, రాష్ట్రబడ్జెట్లో పెద్దపీట వేశామని పాలకులు గొప్పగా చెబుతుంటారు. ఆచరణలో అందుకు విరుద్ధంగా సాగునీటి ప్రాజెక్టులు నిర్వహణ ఉంది. కొత్తగా ప్రాజెక్టుల నిర్మాణం సంగతి అలాఉంచితే ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ సక్రమంగా లేదు. గిరిజన ప్రాంతాల్లో కొండ ప్రాంతాల్లో ఈ జలాశయాలు ఉండటం వలన వీటిని పర్యాటక ప్రాంతాలుగా కూడా అభివృద్ధి చేయవచ్చు. సాగునీరు, తాగునీరు అవసరాలకే కాదు యువతకు ఉపాధి, ప్రభుత్వాలకు ఆదాయ మార్గాలుగా కూడా ఈ జలాశయాలు ఉపయోగించుకోవచ్చు. ఆహ్లాదకరంగా ఉండే కొండలు, అటవీ ప్రాంతాల్లో ఈ జలాశయాలు ఉన్నాయి. కేరళ రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా ప్రతి సాగునీటి జలాశయం ఒక పర్యాటక ప్రాంతంగా ఉంటుంది. అదే తరహాలో ఈ జలాశయాలను కూడా పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేయాలి.**



కె.శ్రీనివాస్

ఇవల కురిసిన భారీ వర్షాలకు ఆంధ్ర, తెలంగాణ సరిహద్దుల్లోని ఏలూరు, భద్రాది కొత్తగూడెం జిల్లాల పరిధిలో ఉన్న మీడియం ఇరిగేషన్ పెదవాగు ప్రాజెక్టుకు భారీ గండి పడింది. ఏలూరుజిల్లా వేలేరుపాడు మండలంలోని 12 గ్రామాలను తుడిచిపెట్టింది. ఇళ్లు, వాకిళ్లు అన్ని కొట్టుకుపోయాయి. వేలాది కుటుంబాల ప్రజలు నిరాశ్రులయ్యారు. రోడ్లు దెబ్బతిని వేలూరుపాడు మండలంలో 30 గ్రామాల ప్రజలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. వందల ఎకరాల్లో ఇసుక మేటలు వేసి పంటలు పండించుకునే అవకాశం లేకుండాపోయింది. పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆస్తినష్టం అంచనా రూ.150కోట్లు పైనే. ఇక్కడ రైతులు, ప్రజల బాధలు వర్ణనాతీతం. పెదవాగు ప్రాజెక్టు గండితో రాష్ట్రం ఉలిక్కిపడింది. ఈ ప్రాజెక్టు నిర్వహణకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు 85:15 నిష్పత్తులు నిధులు ఖర్చు చేయాలి. 1981లో పూర్తి చేసిన ఈ ప్రాజెక్టు ఆయకట్టు పరిధి 16వేల ఎకరాలుగా ఇందులో ఏలూరుజిల్లా పరిధిలోని వేలేరుపాడు మండలంలో 13640 ఎకరాలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో అశ్వరావుపేట మండలంలో 2360 ఎకరాల సాగు విస్తీర్ణం ఉంది. ఈ ప్రాజెక్టు నిర్వహణ పనులకు రూ.100 కోట్లు ప్రతిపాదనలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.85 కోట్లు, తెలంగాణ రూ.15 కోట్లు నిధులు మంజూరు చేయాల్సి ఉండగా ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. ప్రాజెక్టు గేట్లు నిర్వహణ లేకపోవడం, గట్టు బలహీనంగా ఉండడం వలన భారీ నష్టానికి కారణమైంది. మూడు భారీగండ్లు, 25 చిన్న గండ్లుపడడంతో నాలుగువేల కుటుంబాలు రోడ్డునపడ్డాయి. ఇళ్లు, పంటలు, పశువులు, సామాగ్రి అన్నీ కోల్పోయారు. పాలకుల నిర్లక్ష్యానికి రైతులు, ప్రజలు బలైపోయారు. ఒక్క పెదవాగు ప్రాజెక్టే కాదు. అర టిఎంసి వాటర్ స్టోరేజీ సామర్థ్యం కలిగిన పెదవాగు ప్రాజెక్టు పరిధిని పెంచి సాగువిస్తీర్ణం పెంచే అవకాశం ఉన్నా ఆ దిశగా ప్రణాళికలు కానీ, నిధులు కేటాయింపుకానీ లేకపోవడం అన్యాయమే. ప్రాజెక్టు పరిధి పెంచడం సంగతి అలా ఉంచితే కనీసం గేట్లకు గీజు పెట్టడానికి నిధులు ఇవ్వలేదంటే ఇంతకంటే నిర్లక్ష్యం ఏముంది. ఒకవైపు ప్రభుత్వాధినేతలు రైతు బాంధవులుగా, అపర భగీరథులుగా ప్రచారం చేసుకోవడం తప్ప ఆచరణ శూన్యం. ఏలూరు జిల్లా పరిధిలోని మిగిలిన ముఖ్యమైన జలాశయాల పరిస్థితి ఇదే. పెదవాగు ప్రాజెక్టు ఘటనతోనైనా పాలకులు కళ్లుతెరవాలి. ఇప్పటికైనా ప్రాజెక్టు నిర్వహణ లోపాలను సరిచేయాల్సిన అవసరం ఉంది. బుట్టాయిగూడెం మండలంలో గుబ్బల మంగమ్మ జల్లేరు జలాశయం 217 మీటర్ల నిల్వ సామర్థ్యంతో ఉంది. దీని నిర్వహణకు రూ.28 లక్షల ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా ఐదువేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. ప్రాజెక్టు నిర్వహణ చర్యలు చేపట్టడం లేదు. గేట్ల తలుపులకు చిల్లులు పడి వాటర్ లీక్ అవుతున్నా పట్టించుకునే పరస్థితి లేదు. గట్టు బలహీనంగా ఉంది. కాలువల్లో పూడికలు తీయకపోవడంతో తూడు, గుర్రపు డెక్కతో పేరుకుపోయాయి. ప్రాజెక్టు పరిధి పెంచి ఎక్కువ సాగు విస్తీర్ణానికి సాగునీరు అందించే అవకాశం ఉన్నా ముందు నిర్వహణకే దిక్కులేదు. ఎర్రకాలువ నది ఉమ్మడి పశ్చిమ



గోదావరి జిల్లాలో దుఃఖదాయనిగా పేరుగాంచింది. వరదల నుండి రక్షణకోసం జంగారెడ్డి గూడెం మండలం కొంగువారి గూడెం వద్ద కరాటం కృష్ణమూర్తి జలాశయం నిర్మించారు. నాలుగు టిఎంసిల నీరు నిల్వ సామర్థ్యం ఉంది. ప్రాజెక్టులు గట్లు బలహీనంగా ఉండడంతో మూడు టిఎంసిలు వాటర్ వస్తేనేగేట్లు ఎత్తేస్తున్నారు. ఏలూరుజిల్లా పరిధిలో కొయ్యలగూడెం మండలం, తూర్పుగోదావరిజిల్లా పరిధిలో నల్లజర్ల, నిడవవోలు మండలాల్లో పశ్చిమగోదావరి జిల్లా పరిధిలోని తాడేపల్లిగూడెం, తణుకు, భీమవరం తదితర మండలాల్లో వరద ముంపుతో వేలాది ఎకరాల్లో ప్రతియేటా పంటలు దెబ్బతింటున్నాయి. ఈ ప్రాజెక్టు నిర్వహణకు రూ.15 కోట్లు నిధులు ప్రతిపాదన ఉన్నాయి. కానీ నిధులు మంజూరు కాలేదు. ఈ ప్రాజెక్టు పరిధిలో అత్యధిక భాగం మెట్ట ప్రాంతంగా ఉంది. బోర్లపైన ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. భూగర్భజలాలు అడుగంటిపోవడంతో అన్నదాతల సాగునీటి కష్టాలు వర్ణనాతీతం. అనేక సందర్భాల్లో పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు. ప్రాజెక్టు విస్తృతిని పెంచి సాగు విస్తీర్ణం పెంచేందుకు మెట్ట ప్రాంతంలో ఎర్రకాలు నది వాటర్ ద్వారా చెరువులు నింపేందుకు అవకాశాలు ఉన్నాయి. పోలవరం మండలం ఎల్.ఎన్.డి పేట వద్ద కొవ్వాడ ప్రాజెక్టుఉంది. దీని నిల్వసామర్థ్యం 90.5 అడుగులు. గేట్లకు గ్రీజుకు కూడా నిధులు లేవు. ఎత్తేన మోటార్లు సైతం పాడైపోయాయి. ప్రాజెక్టు నిర్వహణకు రూ.30 లక్షలు ప్రతిపాదనలు ఉన్నా నిధులు కేటాయింపు లేదు. భారీ వర్షాలకు వరద వచ్చి చేరడంతో నిర్వహణ లోపాలతో ప్రజలు, రైతులు బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి. గండ్లు పడితే వేలాది ఎకరాలు రైతులు పంటలు నష్టపోతారు. ఈ ప్రాజెక్టు పరిధి పెంచే అవకాశం ఉంది. ఈ నీటి ద్వారా చెరువులు నింపుకునే విధంగా చర్యలు తీసుకుంటే మరింతగా సాగు ఆయకట్టు పెరుగుతుంది. చింతలపూడి మండలం పరిధిలో నాగిరెడ్డిగూడెం వద్ద తమ్మిలేరు ప్రాజెక్టు నిర్మాణం చేశారు. నిల్వ సామర్థ్యం మూడు టిఎంసిలుకాగా 1.7 టిఎంసిలు వాటర్ రాగానే గేట్లుఎత్తివేసే పరిస్థితి ప్రాజెక్టు మెట్లు, కల్వర్టులు దెబ్బతిన్నాయి. తమ్మిలేరుకు వరద పెరిగితే ఏలూరు నగరంతోపాటు వేలాది ఎకరాల పంటలు ముంపునకు గురవుతాయి. నిర్వహణ పనుల కోసం రూ.15 కోట్లు ప్రతిపాదన చేయగా నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించారు. కానీ నిధుల విడుదల చేయలేదు. బుట్టాయిగూడెం మండలం చింతలగూడెం వద్ద రూ.70కోట్లతో పోగొండ రిజర్వాయర్ నిర్మాణం చేశారు. ఈ రిజర్వాయర్ నిర్వహణకు నిధులు లేవు. కాలువలు పూర్తిగా తవ్వలేదు. కోట్లు ఖర్చు పెట్టినా కాలువల తవ్వకం జరగకపోవడంతో రైతులకు సాగునీరు అందే పరిస్థితిలేదు. ఈరకంగా ఏలూరు జిల్లా పరిధిలో ఉన్న సాగునీటి జలాశయాలు నిధుల కొరతతో, పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా నిర్వహణ లోపాలతో ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో పెద్దపీట వేశామని పాలకులు గొప్పగా చెబుతుంటారు. ఆచరణలో అందుకు విరుద్ధంగా సాగునీటి ప్రాజెక్టులు నిర్వహణ ఉంది. కొత్తగా ప్రాజెక్టుల నిర్మాణం సంగతి అలా ఉంచితే ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ సక్రమంగా లేదు. గిరిజన ప్రాంతాల్లో కొండ ప్రాంతాల్లో ఈ జలాశయాలు ఉండటం వలన వీటిని పర్యాటక ప్రాంతాలుగా కూడా అభివృద్ధి చేయవచ్చు. సాగునీరు, తాగునీరు అవసరాలకే కాదు యువతకు ఉపాధి, ప్రభుత్వాలకు ఆదాయ మార్గాలుగా కూడా ఈ జలాశయాలు ఉపయోగించుకోవచ్చు. ఆహ్లాదకరంగా ఉండే కొండలు, అటవీ ప్రాంతాల్లో ఈ జలాశయాలు ఉన్నాయి. కేరళ రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా ప్రతి సాగునీటి జలాశయం ఒక పర్యాటక ప్రాంతంగా ఉంటుంది. అదే తరహాలో ఈ జలాశయాలను కూడా పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేయాలి. ప్రాజెక్టు నిర్వహణ లోపాలను సరిచేయాలి. నిర్వహణకు అవసరమైన నిధులు ప్రభుత్వాలు కేటాయించాలి. పెదవాగు ప్రాజెక్టు నేర్పిన గుణపాఠంతోనైనా పాలకుల వైఖరిలో మార్పు రావాలి. మైనర్, మీడియం సాగునీటి ప్రాజెక్టుల నిధులు కేటాయింపులు, వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. ●

# ప్రకృతి విపత్తులకు కారణం ఎవరు?

ఐ.ప్రసాదరావు


అనాదిగా వివిధ రూపాల్లో మానవునిపై ప్రకృతి తన ప్రభావాన్ని చూపుతుంది. ఆస్తి, ప్రాణ, నష్టానికి కారణం అవుతుంది. తుఫానులు, భూకంపాలు, సునామీలు, వరదలు, కొండచరియలు విరిగి పడటం, అడవుల్లో కారుచిచ్చు, అగ్నిప్రమాదాలు, కరవులు ఇలా వివిధ రూపాల్లో మానవునిపై ప్రకృతి ప్రకోపం చూపెడుతుంది. అయితే ఇటీవల కాలంలో దాదాపు ప్రతీ దేశం ప్రకృతి ప్రకోపానికి గురి అవుతూ ఆస్తి, ప్రాణ నష్టానికి గురవటం పట్ల సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. టొర్నోడోలు, మంచు తుఫానులతో యూరప్ దేశాలు, సునామీలతో జపాన్, ఇండోనేషియా వంటి దేశాలు, తుఫానులు, వరదలతో భారత్, పాకిస్థాన్, చైనావంటి దేశాలు తరచూ ప్రకృతిప్రకోపానికి గురి అవుతూ ఆస్తి, ప్రాణనష్టాలను చవిచూస్తున్నాయి. గత 110 సంవత్సరాల కాలంలో ప్రపంచవ్యాప్తంగా 90లక్షల పైబడి ప్రజలు ఈ ప్రకృతి ప్రకోపానికి అకాల మరణానికి గురైనట్లు సమాచారం. అయితే ఇటీవల కాలంలో జరుగుతున్న ఈ ప్రకృతి విపత్తులకు ప్రధాన కారణం మానవ తప్పిదాలు, ప్రభుత్వ యంత్రాంగం, సంస్థలు ఫెయిల్యూర్ అని తెలుస్తోంది. గతంలో కంటే ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. టెక్నాలజీ అభివృద్ధి చెందింది. వాతావరణ శాఖ, విపత్తు నివారణ సంస్థ, జాతీయ అంతర్జాతీయ స్థాయినుంచి శాటిలైట్, మాధ్యమాలద్వారా అందుతున్న సమాచారం లభ్యం అవుతున్నా, ముఖ్యంగా మన దేశంలో ప్రతీ సంవత్సరం అనేక విపత్తులు సంభవించడం, కోట్ల రూపాయలు ఆస్తినష్టం, ప్రాణనష్టం జరుగుతుంది. వాతావరణ శాఖ, విపత్తు నివారణ సంస్థ పనితీరు, సామర్థ్యంపై పలువురు పెదవి విరుస్తున్నారు. ప్రస్తుతం వయనాడ్ కొండచరియలు విరిగిపడడం ద్వారా వందలమంది మరణించడం ద్వారా విలయనాడుగా మారి ఇది ప్రకృతి ప్రకోపమా? లేక మానవ తప్పిదమా? అనే ప్రశ్న ఉదయిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 41 దేశాలు ఎక్కువప్రకృతి విపత్తులకు గురవుతున్నట్లు, వీటిలో మన భారతదేశం ఉండుట ఆందోళన కలిగిస్తోంది. ప్రతి యేటా దేశ జిడిపిలో రెండుశాతానికి సమానమైన ఆదాయం ఈ ప్రకృతి విపత్తుల ద్వారా నష్టం వాటిల్లుతుందని నివేదికలు చెబుతున్నాయి. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, కేరళ, జమ్మూకాశ్మీర్ వంటి రాష్ట్రాల్లో ఈ కొండచరియలు విరిగిపడటం, భూప్రకంపనలు, వర్షాలు వరదలతో నష్టపోతుంటే, మరికొన్ని రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమబెంగాల్ తమిళనాడు వంటి తీర ప్రాంత రాష్ట్రాలు తుఫానులు వరదలతో నష్టపోతున్నాయి. ఇక మిగిలిన రాష్ట్రాల్లో కరవు తదితరకారణాలతో సతమతం అవుతూఉన్నాయి. కొన్ని సంఘటనలు ప్రకృతి విపత్తులు కాగా, మరికొన్ని మానవ తప్పిదాలు. భారత వాతావరణ శాఖ ఏర్పడి ఇప్పటికే దాదాపు 150 సంవత్సరాలు పూర్తి అయినా నేటికీ పూర్తిస్థాయిలో కరెక్ట్‌గా ముందస్తు వాతావరణం అందించుటలో విఫలం చెందుతుంది. దీంతో తరచూ అనేకచోట్ల ఆస్తి ప్రాణనష్టం జరుగుతుంది. ప్రమాదాలు జరిగిన తరువాత కూడా నష్టనివారణ చర్యలు తీసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు విపత్తు నివారణ సంస్థలు కూడా సమర్థవంతంగా పనిచేయడంలేదు. ప్రమాదాలుజరిగినప్పుడు హడావుడి చేస్తున్నారుతప్పా భవిష్యత్తు కార్యాచరణ, ప్రణాళిక రూపకల్పన చేసి, అమలు చేయడం లేదు. దీంతో ప్రతియేటా అనేక చోట్ల ఇటువంటి విపత్తులు జరిగి ప్రాణాలు కోల్పోవటం జరుగుతుంది. పర్యాటకరంగం అభివృద్ధికి, విద్యుత్ ఉత్పత్తి కొరకు, మైనింగ్ పేరుతో కొండలు గుట్టలు ఇష్టానుసారం తవ్వేయడం, అడవులు నరికివేయడంతో ప్రకృతి విపత్తులకు ప్రధాన కారణం అని ఇకనైనా గుర్తించాలి. 1992లో కేంద్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో విపత్తు నివారణ సంస్థ, 10వ పంచవర్షప్రణాళికలో విపత్తు నివారణకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. కే.సి పంత్ ఆధ్వర్యంలో కమిటీ వేశారు. ఈకమిటీ ఇచ్చిన సూచనలు ఏమీ పాటించలేదు. తదుపరి 2005నుంచి జాతీయ విపత్తు నివారణ సంస్థ ఏర్పాటు, అదేవిధంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలోను విపత్తు నివారణ సంస్థలు ఏర్పాటు చేశారు. అయినా వీటిని ఎదుర్కోవటంలో విఫలం చెందుతున్నారు. ఇకనైనా ప్రభుత్వాలు, సంస్థలు ఈ విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా వాతావరణశాఖను బలోపేతం చేయాలి. ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి వాటిని అందచేయాలి. విపత్తు నివారణకు అధిక నిధులు కేటాయించాలి. ●

# అందరికీ ఒకే చట్టం వర్తించే న్యాయపాలన అవసరం!



బి. వరుణ్

పాత శాసనాలు పాత న్యాయ స్మృతుల స్థానంలో కేంద్రం ప్రవేశపెట్టిన కొత్త న్యాయ చట్టాలు ఈ నెల ఒకటో తేదీ నుంచి అమలులోకి వచ్చాయి. వీటిలో విచిత్రమైన అంశాలతోపాటు మంచి విషయాలున్నాయి. మరికొన్ని నిబంధనలను సమూలంగా మార్చాల్సి ఉంది. బ్రిటిష్ కాలపుభారత శిక్షాస్మృతి (ఐపీసీ)కి బదులుగా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)ను కేంద్రం ఇటీవల అమలులోకి తెచ్చింది. నేర న్యాయ స్మృతి (సీఆర్‌పీసీ)స్థానంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్)ను ప్రవేశపెట్టారు. భారత సాక్ష్యాధారాల చట్టానికి బదులు భారతీయ సాక్ష్య అధినియమ్ (బిఎస్ఏ) అమలులోకి వచ్చింది. వలస పాలన నాటి మనస్తత్వాన్ని, ధోరణులను వదిలించడానికే కొత్త న్యాయ చట్టాలను తీసుకొచ్చినట్లు కేంద్రం చెబుతోంది. కానీ ఐపీసీ స్థానంలో వచ్చిన భారతీయ న్యాయ సంహితలోని 90 శాతం నిబంధనలు పాత చట్టం నుంచి అరువు తెచ్చుకున్నవే. పాత ఐపీసీ మౌలిక చట్రాన్ని మార్చకుండా బిఎన్ఎస్‌ను ప్రవేశపెట్టామని ఘనంగా చెప్పుకొన్నారు. ఇలా పేరుకు కొత్త చట్టాన్ని తెచ్చామని చెప్పుకొనే కన్నా పాత చట్టానికే తగిన మార్పులుచేర్పులు చేస్తే సరిపోయేది. ఐపీసీలో అత్యంత దుర్వినియోగమైన క్లాజు ఏదైనా ఉందీ అంటే అది రాజద్రోహానికి సంబంధించిన నిబంధనే. యువతీయువకులు ఏదో మామూలుగా చేసిన ట్వీట్లను సైతం ఆధారంగా చేసుకొని రాజద్రోహం కేసులు పెట్టిన సందర్భాలున్నాయి. వలస పాలన అవశేషం లాంటి ఈనిబంధనను రద్దు చేస్తామనే అభిప్రాయాన్ని ప్రజలకూ, సుప్రీంకోర్టుకూ కల్పించినా, చివరకు అది మిథ్యగా తేలిపోయింది. బిఎన్ఎస్‌లో 152వ సెక్షన్ రాజద్రోహాన్ని ఇదివరకటికన్నా తీవ్రమైన నేరంగా పరిగణిస్తోంది. మరింత తీవ్రమైన శిక్షలను విధిస్తోంది. ఈ నిబంధన దుర్వినియోగమయ్యే ప్రమాదం ఎక్కువే. కొద్ది రోజుల క్రితం పాలస్తీనా జెండాను ఊపినందుకు కొందరు వ్యక్తులను అరెస్టు చేశారు. తరువాత రాజద్రోహానికి పాల్పడ్డారంటూ బిఎన్ఎస్ 152వ నిబంధన కింద కేసు పెడితే అడ్డేముంది? నూతన నేర న్యాయ చట్టాల్లో మంచి అంశాలు ఉన్నాయి. అయితే వాటి విషయంలోనూ కొన్ని సందిగ్ధతలు నెలకొన్నాయి. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్)లో 185వ సెక్షన్ అలాంటిదే. సోదాలు, స్వాధీనాలు జరిగే సమయంలో ఆ దృశ్యాలను మొబైల్ ఫోన్‌లోవీడియో తీయడాన్ని ఈ సెక్షన్ తప్పనిసరి చేస్తోంది. ఇది పోలీసు దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేస్తుందని చెబుతున్నారు. అయితే దీనికి అనుసరించాల్సిన ప్రామాణిక పద్ధతిగురించి చట్టంలో



స్పష్టంగా పేర్కొనలేదు. బిఎన్ఎస్ఎస్‌లోని సెక్షన్ 37 ప్రకారం అరెస్టయిన వ్యక్తుల జాబితాను, ఫొటోలను పోలీసు స్టేషన్‌లో విధిగా ప్రదర్శించాలి. అంతవరకు బాగానే ఉంది. కానీ ఒక వ్యక్తిని అరెస్టు చేసినా దాన్ని రికార్డుల్లో చూపకపోతే ఇది వర్తించదు. మూడేళ్ల లోపు శిక్షలుపడే కేసుల్లో 60 యేళ్లుపైబడిన నిందితులను అరెస్టు చేయకూడదని 35వ సెక్షన్ నిర్దేశిస్తోంది. అయితే నిందితుడి వయసు నిర్ధారణకు ఏ పద్ధతిని అనుసరించాలో స్పష్టం చేయలేదు. ఏదిఏమైనా కొత్త చట్టాలకింద మూడేళ్ల లోపు శిక్షలుపడే కేసులన్నింటిలో బెయిల్ వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) ప్రకారం ఒక ఉగ్రవాదసంస్థలో సభ్యత్వం కలిగి ఉండటం నేరమే. సదరు సంస్థ సభ్యుడెవరైనా ఉగ్రదాడికి పాల్పడితే, మిగిలిన సభ్యులను శిక్షించవచ్చన్నమాట. చట్టప్రకారం ఎవరినైనా అరెస్టు చేసే అధికారం ఇప్పటికే పోలీసులకు ఉంది. దాన్ని వారు దుర్వినియోగం చేస్తున్నారని తరచూ ఆరోపణలు రావడం మనకు తెలిసిందే. స్వాతంత్ర్యం రాక ముందు బ్రిటిష్ హయాంలో పోలీసులు జవాబుదారీ లేకుండా ఇష్టారాజ్యంగా ప్రవర్తించేవారు. ఇదే ఇప్పటికీ కొనసాగడం శోచనీయం. దీన్ని సరిదిద్దడానికి కొత్త చట్టాల్లో ప్రయత్నం జరగలేదు. బోగస్ అరెస్టులు, బోగస్ ఎన్‌కౌంటర్లకు పోలీసులను జవాబుదారీగా చేయాలి. బెయిల్ మంజూరుకు సంబంధించి బిఎన్ఎస్ఎస్ 480 సెక్షన్‌లో వాడిన పదజాలంసందిగ్ధంగా ఉంది. దీంతో హత్యారోపణకు గురైన వ్యక్తికి బెయిలు నిరాకరించే వీలు ఏర్పడుతోంది. హత్యానేరం కింద ఒకవ్యక్తిని అరెస్టు చేసిన 40రోజుల్లో ఎన్ని సార్లయినా అత డిని మళ్లీ కస్టడీలోకి తీసుకోవచ్చని ఈ సెక్షన్ పేర్కొంటోం ది. అంటే నిందితుడిని ఏకపక్షంగా 40 రోజులు ఊచల మధ్య ఉంచే అవకాశాన్ని ఇది కల్పిస్తోందన్నమాట. బిఎన్ ఎస్ఎస్ 173వ సెక్షన్ జీరో ఎఫ్ఐఆర్ నమోదుకు వెసులుబాటు కల్పిస్తోంది. కానీ నేరం జరిగిన ప్రాంతంలోని పోలీసు స్టేషన్‌కు సదరు ఎఫ్ఐఆర్‌ను వెంటనే బదలీ చేయాలనే నిబంధన ఏదీలేదు. మణిపూర్‌లో ఇద్దరుమహిళలను నగ్నంగా ఊరేగించినప్పుడు జీరో ఎఫ్ఐఆర్‌ను దాఖలు చేసినా, దాన్ని సంబంధిత పోలీసుస్టేషన్‌కు బదలీ చేయడానికిరెండు వారాలు పట్టింది. ఆ ఆలస్యం ఎంత నష్టం కలిగించిందో అందరికీ తెలుసు. కొత్త చట్టాల్లో ఇలాంటి సందిగ్ధ నిబంధనలు మరెన్నో ఉన్నాయి. వాటిపై న్యాయవాదులు రోజుల తరబడి వాదించగలుగుతారు. దాంతో ట్రయల్ కోర్టులు, హై కోర్టులకు పని భారం పెరిగిపోతుంది. కొన్ని కేసులను పాత చట్టాల కింద పరిష్కరించాల్సి ఉంటుంది. అదేమీ తేలికైన విషయంకాదు. ఫలితంగా అంతటా అయోమయం అలముకొని, పెండింగ్ కేసులు మరింత పెరిగిపోతాయి. ఇది బాధితులకు ఏ మాత్రం ఉపయుక్తం కాదు. ఇలాంటి వాటన్నింటినీ సరిదిద్దాలి. లేదం టే అధికార, ధన సంపన్నులకు ఒక చట్టం, సామాన్యులకు మరో చట్టం వర్తిస్తుంది. అందరికీ ఒకేచట్టం వర్తించే న్యాయ పాలనను సాధించాలి. ●

(రచయిత: హైకోర్టు న్యాయవాది)

6-8pg5f.qxd:6-8pg5f.qxd 1/1/02 6:18 AM Page 1



# ఆర్టికల్ 370రద్దుకు ఐదేళ్లు పూర్తి



న్యూఢిల్లీ, ఆగస్టు 5: ఆర్టికల్ 370ను రద్దు చేసి ఐదేళ్లు పూర్తయిన నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో భద్రతా బలగాలను హై అలర్ట్‌లో ఉంచారు. జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే 370 ఆర్టికల్ కేంద్రం రద్దు చేసి నేటికి ఐదేళ్లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం అంత్యంత అప్రమత్తతతో వ్యవహరిస్తోంది. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది. ఇటీవలి వరుస ఉగ్రఘటనల నేపథ్యంలో భద్రతా బలగాలను హై అలర్ట్‌లో ఉంచింది. అలాగే సైనిక సిబ్బందిని తరలించే కాన్వాయ్‌ల రాకపోకలను నిలిపివేసినట్లు ఉన్నతధికారులు వెల్లడించారు. జవాన్ల కాన్వాయ్‌లపై దాడి జరిగేందుకు అవకాశం ఉందనన్న నిఘా వర్గాల సమాచారం మేరకు వాటి రాకపోలకలపై కఠిన ఆంక్షలు విధించామని సంబంధిత అధికారులు చెప్పారు. అమర్‌నాథ్ యాత్ర వాహనాలపై కూడా ఇవే ఆంక్షలున్నాయని తెలిపారు. జమ్ములో దాడి ముప్పు పొంచి ఉన్నందున బలగాలు ఒంటరిగా ఉండొద్దని హెచ్చరించారు. అలాగే ఇప్పటకే అదనపు భద్రతా సిబ్బందిని ఆ ప్రాంతానికి తరలించారు. తొలిసారి అస్సాం రైఫిల్స్‌ను ఈ ప్రాంతంలో మోహరించారు. చొర బాట్లు, అనుమానస్పద కదలికలను పర్యవేక్షించేందుకు సరిహద్దుల వద్ద భద్రతను మరింత కట్టు దిట్టం చేశారు. ఇదిలా ఉంటే..ఈ ఉదయం నియంత్రణరేఖ సమీపంలోని అఖ్నూర్, సుందర్‌బనీ సెక్టార్ల వద్ద అనుమానాస్పద కదలికలను గుర్తించడంతో ఆర్మీవార్నింగ్ షాట్స్‌ను పేల్చింది. ఈ ప్రాంతాల్లో మమ్మురగాలింపు చేపడుతోంది. జమ్మకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ప్రత్యేక హోదాను కల్పించే

## జమ్మూ కాశ్మీర్‌లో హై అలర్ట్!

370 ఆర్టికల్ కేంద్రం 2019 ఆగస్టు 5న రద్దు చేసింది. ఆ రాష్ట్రానికి రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జమ్మూకశ్మీర్‌కు చెందిన పలు పార్టీలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. ఆర్టికల్ 370రద్దు రాజ్యాంగ బద్ధమే అని సర్వోన్నత న్యాయస్థానం తీర్పు నిచ్చిన సంగతి తెలిసిందే. ఆ ఆర్టిల్ తాత్కాలిక ఏర్పాటు మాత్రమే గానీ.. శాశ్వతం కాదని తేల్చి చెప్పింది. జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమేనని స్పష్టం చేసింది.

**బిజెపి ర్యాలీతో అమర్నాథ్ యాత్ర నిలిపివేత**

మోడీ ప్రభుత్వం 'ఆర్టికల్ 370'ని రద్దు చేసి నేటికీ అంటే ఆగస్టు 5వ తేదీకి అయిదేళ్లు పూర్తయింది. ఈ నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో ఆర్‌ఎస్ పురాలోని బానాసింగ్ స్టేడియంలో ఏకాత్మ మహోత్సవ ర్యాలీని బిజెపి చేపట్టనుంది. సరిగ్గా అయిదేళ్ల క్రితం ఇదే రోజున అంటే 2019,ఆగస్ట్ 5వ తేదీన ఆర్టికల్ 370ని మోడీ ప్రభుత్వం రద్దుచేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏకాత్మ మహోత్సవ్ పేరిట ర్యాలీ నిర్వహించాలని బిజెపి సంకల్పించింది. మరోవైపు ఈ రోజును ప్రతిపక్షాలు బ్లాక్‌డేగా అభివర్ణించాయి. ఆర్టికల్ రద్దుచేసి నేడు వేడుకలు జరపడం సిగ్గుచేటంటూ బిజెపికి చురకలంటించారు. ఆర్టికల్ 370 రద్దుకు నిరసగా మహారాజా హారిసింగ్ పార్క్ వద్ద ఈ రోజు ఆందోళన నిర్వహిస్తామని డెమొక్రాటిక్ ప్రోసీసీవ్ ఆజాద్ పార్టీ ప్రతినిధి పేర్కొన్నారు. మరోవైపు అమర్నాథ్ యాత్రకు రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు విరామం ప్రకటించింది.

దీంతో అమర్నాథ్ యాత్రికులు భగవత్ క్యాంప్‌లో ఉండిపోయారు. ఇంకోవైపు ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టింది. 2019 ఎన్నికల్లో మోడీ వరుసగా రెండోసారి అధికారాన్ని చేపట్టారు. ఆ కొద్ది రోజులకే ఆయన జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక అధికారాలున్న ఆర్టికల్ 370ని రద్దు చేశారు. దాంతో ఆ ఆర్టికల్ రద్దు అయి నేటికీ అయిదేళ్లు పూర్తి అయింది. మరోవైపు జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తుంది. అందులో భాగంగా ఆగస్ట్ 8వ తేదీ నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు మూడు రోజులపాటు కేంద్రఎన్నికలసంఘం ఆ రాష్ట్రంలో పర్యటించ నుంది. అనంతరం కొద్దిరోజులకే అసెంబ్లీ ఎన్నికల నగారాను మోగించనుందని తెలు స్తుంది. ఇంకోవైపు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జమ్మూకశ్మీర్ ప్రజలు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. అయితే ఆర్టికల్ 370 రద్దు అనంతరం తొలిసారిగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు కావడంతో ప్రపంచవ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఆసక్తిని కనబరుస్తున్నారు.



## బంగ్లాదేశ్ ప్రధాని నివాసం ధ్వంసంచేసిన నిరసనకారులు

### దేశ ఆర్థిక వ్యవస్థకు 10 బిలియన్ డాలర్ల నష్టం

ఢాకా, ఆగస్టు 5: ప్రభుత్వ ఉద్యోగాల్లో 30శాతం కోటాకు సంబంధించి ఆందోళనకారులు, ప్రభుత్వానికి మధ్య నెలకొన్న ఆందోళన ఉగ్ర రూపం దాల్చడంతో మిలిటరీ జోక్యం అనివార్యం అయింది. సరిహద్దుదేశం బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. షేక్ హాసీనా ప్రధాని పదవికి రాజీనామాచేయడంతోపాటు ఆమె దేశం వీడి వెళ్లిపోయారు. భారత్‌మీదుగా ఆమె ప్రయాణిస్తున్న విమానం వెళ్లినట్లు చెపుతున్నా భారతప్రభుత్వంనుంచి ఎలాంటి నిర్ధారణ కాలేదు. ప్రధాని అధికారిక నివాసమైన గణభబన్‌ను ముట్టడించి ఆందోళనకారులు విధ్వంసం సృష్టించారు. విలువైన వస్తువుల్ని లూటీచేసినట్లు స్థానిక మీడియా ప్రసారాలు స్పష్టంచేస్తున్నాయి. చికెన్, ఫిష్, కూరగాయలు, ఫర్నిచర్ ఇతర విలువైన వస్తువులు పట్టుకుపోయినట్లు తేలింది. సుదీర్ఘకాలం దేశాన్ని పాలించిన ప్రధాని నిష్క్రమణతో పలువురు వీధుల్లోకివచ్చి జెండాలు ఊపుతూ సంతోషం వ్యక్తంచేసారు. ఢాకాలో పార్క్‌చేసిన యుద్ధట్యాంక్‌పైకి ఎక్కి డాన్సులు చేసారు.

ఉద్యోగాలు లేక అసహనంతో ఉన్న విద్యార్థులు చేపట్టిన ఉద్యమం ఫలితంగా పది బిలియన్ డాలర్లవరకూ ప్రభుత్వానికి నష్టం ఏర్పడుతోందని ప్రాథమిక అంచనాలున్నాయి. 1971లో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడినవారి కుటుంబ సభ్యులకు 30శాతం కోటా కల్పిస్తూ ప్రభుత్వం తెచ్చిన రిజర్వేషన్లను రద్దుచేయాలన్న డిమాండ్ తోనేఈ ఆందోళన నడిచింది. 2018లోనే ఈ విధానం అమలుచేసేందుకు నిర్ణయించినా నిరసనలతో వెనక్కి తగ్గింది. జూన్‌లో బంగ్లా హైకోర్టులో కోటా పునరుద్ధరిస్తూ తీర్పు వచ్చింది. మళ్లీ ఆందోళనలు లేచాయి. తర్వాత సుప్రీం కోర్టు ఐదుశాతానికితగ్గించింది. అయితే విపక్షాలు కూడా తోడవడంతో రాజకీయ రంగు పులుముకున్న ఆందోళన ప్రధాని షేక్ హాసీనా రాజీనామా చేయాలన్న ఏకైక డిమాండ్‌తో ఉధృత రూపం దాల్చింది. ఈనేపథ్యంలో దేశవ్యాప్తంగా కర్ఫ్యూ అమలుచేస్తూ ఫేస్‌బుక్, మెసెంజర్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రాం సేవలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మొబైల్ ఇంటర్నెట్ మొత్తం నిలిపివేసారు. ప్రజాభద్రత దృష్ట్యా మూడురోజులు సెలవులు ప్రకటించారు. కర్ఫ్యూను దాటుకుని నిరసనకారులు ప్రధాని నివాసం ముట్టడించి విధ్వంసంచేసారు. అన్ని లావాదేవీలకు తీవ్ర ఆటంకం ఏర్పడటంతో బంగ్లా ఆర్థిక వ్యవస్థకు పది బిలియన్ డాలర్లనష్టం చేకూరిందని అంచనా.



## 'ఏ అధికారికి క్షమాపణ చెప్పను'

### బెంగాల్ మంత్రి రాజీనామా

కోల్‌కతా, ఆగస్టు 5: ఏ అధికారికి తాను క్షమాపణ చెప్పబోనని పశ్చిమబెంగాల్ మంత్రి అఖిల్ గిరి తెలిపారు. సోమవారం తన మంత్రి పదవికి ఆయన రాజీనామా చేశారు. సిఎం మమతా బెనర్జీ కార్యాలయానికి రాజీనామా లేఖ పంపినట్లు చెప్పారు. నేను ప్రధాన కార్యదర్శి ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి రాజీనామా లేఖ పంపించినానన్నారు. కానీ నేను ఏ అధికారికి క్షమాపణ చెప్పను. అవసరమయితే ముఖ్యమంత్రికి క్షమాపణ చెబుతానని మీడియాతో అన్నారు. ఆ రోజు ప్రజల కష్టాలు చూసి, అటవీశాఖ వారు చిరు వ్యాపారులను ఎలా హింసిస్తున్నారో చూసి తానుసహించలేక పోయాయని కరెక్షనల్ సర్వీసెస్ మంత్రి అయిన అఖిల్ గిరి తెలిపారు. తాను మాట్లాడినందుకు కాదని, ఒక ప్రత్యేకమైన పదం వాడినందుకు క్షమించాలని కోరారు. కాగా, పూర్బా మేదినీపూర్ జిల్లా తాజ్‌పూర్‌లోని సముద్ర తీరంలో అటవీశాఖ భూమిలో కొన్ని షాపులను అక్రమంగా ఏర్పాటుచేశారు. సముద్రానికి చాలా దగ్గరగా, ప్రమాదకరస్థితిలో ఉన్న అక్రమ షాపులను అటవీ శాఖ సిబ్బంది తొలగించారు. చిరు వ్యాపారుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న అఖిల్‌గిరి అక్రమ షాపులను తొలగించడంపై మహిళా ఫారెస్ట్ రేంజర్ మనీషా సాహుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మహిళా అధికారిణిని దుర్భాషలాడటంతో పాటు ఆమె సర్వీస్‌ను తగ్గిస్తామని బెదిరించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో ఆయనపై చర్యలు తీసుకోవాలని బెంగాల్ బిజెపి డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో మంత్రివర్గం నుంచి వైదొలగాలని తృణమూల్ కాంగ్రెస్ నాయకత్వం ఆయనను ఆదేశించింది. దీంతో మంత్రిపదవికి ఆయన రాజీనామా చేశారు.

## ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడితో అమెరికా అప్రమత్తం!



వాషింగ్టన్, ఆగస్టు 5: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు అలాగే కొనసాగుతున్నాయి. ఏ క్షణంలో ఏ దేశం నుంచి దాడులు జరుగతాయోనని అర్థంకాని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఈ ఉద్రిక్తతలను చల్లార్చేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నామని ఆగ్రరాజ్యం అమెరికా వెల్లడించింది. అందులో భాగంగా పశ్చిమాసియా ప్రాంతంలో అదనపు బలగాలను మోహరిస్తున్నామని తెలిపింది. హమాస్ ఆగ్రనేత ఇస్మాయిల్ హనియా ఇటీవల దాడుల్లో హెజ్‌బొల్లా సీనియర్ మిలిటరీ కమాండర్ ఫాద్ షుక్ర్ మృతిచెందారు. హమాస్,హెజ్‌బొల్లా, గ్రూప్‌లక ఇరాన్ మద్దతున్న సంగతి తెలిసిందే. ఈ రెండు పరిణామల తర్వాత పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఇప్పటికే హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంతో వేడెక్కిన ఈ ప్రాంతం తాజా పరిణామాలతో మరింత అల్లకల్లోలంగా మారింది.

పశ్చిమాసియాలో తాజా పరిస్థితులపై సమీక్షించేందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సోమవారం జాతీయ భద్రతా మండలి సమావేశం కానున్నట్లు శ్వేతసౌధం వెల్లడించింది. జోర్డాన్ రాజు అబ్దుల్లాతోనూ ఆయన చర్చించనున్నట్లు తెలిపింది. తాజా పరిస్థితులపై విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెంట్ జి 7 దేశాల మంత్రులుతో మాట్లాడినట్లు అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. ఇజ్రాయెల్ పై ఇరాన్, హెజ్‌బొల్లా సోమవారం దాడులు చేసే ప్రమాదం ఉన్నట్లు తమకు సమాచారం ఉందని ఆయన వారికి వివరించారు. అయితే ఎలా, ఏ సమయంలో ఈ దాడులు ఉండొచ్చనేది మాత్రం ఖచ్చితంగా తెలియదని చెప్పారు. ఈ నేపథ్యంలో ఉద్రికత్తలను వీలైంత త్వరగా చల్లబర్చాల్సి అవసరం ఉందని తెలిపారు. మొత్తంగా పశ్చిమాసియాలో నెలకొన్న ఘర్షణ పూరిత పరిస్థితులను విచ్ఛిన్నం చేయాలనుకుంటున్నామని శ్వేతసౌధం ప్రతినిధి ఒకరు వెల్లడించారు. ఎలాంటి పర్థితులనైనా ఎదుర్కొనేందుకు ఇజ్రాయెల్‌తో కలిసి సిద్ధమవుతున్నట్లు తెలిపారు.



## మద్రాస్ ఐఐటికి కృష్ణా చివుకుల భూరి విరాళం!

చెన్నై,ఆగస్టు 5: అమెరికా, బెంగళూరుల్లో కార్పొరేట్ సంస్థలు నెలకొల్పి, ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న తెలుగు తేజం కృష్ణా చివుకుల తన ఉదారతను చాటుకున్నారు.అమెరికాలో స్థిరపడ్డా, మాతృదేశంపై మమకారంతో ఇక్కడి పేద పిల్లలకు విద్యాదానం చేయడం ఆదినుంచీ ముందున్నారాయన. తాజాగా తాను ఇంజనీరింగ్ విద్యనభ్యసించిన ఐఐటీ మద్రాస్‌కు రూ.228 కోట్ల భారీ విరాళం ప్రకటించారు. ఐఐటీ నిబంధన ప్రకారం విరాళాలిచ్చే దాతలతో ఒప్పందం చేసుకోవల్సి ఉంటుంది. ఈ నెల 6న క్యాంపస్‌లో జరిగే ఒప్పందం కార్యక్రమంలో పాల్గొనేందుకు కృష్ణా చివుకుల అమెరికా నుంచి చెన్నైకి వస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్లకు చెందిన డాక్టర్ చివుకుల కృష్ణారావు మధ్యతరగతి విద్యావంతుల కుటుంబం నుంచి వచ్చారు. ఐఐటీ బాంబేలో బీటెక్ చదివాక, ఐఐటీ మద్రాస్‌లో 1970 నాటికి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ ఎంటెక్ పూర్తి చేశారు. హార్వర్డ్ యూనివర్సిటీ ఉంచి ఎంబీఏ డిగ్రీ అందుకున్నారు. తుముకూర్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేశారు. యూఎస్‌లో ప్రముఖ హాఫ్‌మన్ ఇండస్ట్రీస్‌కి తొలి భారతీయ గ్రూప్ ప్రెసిడెంట్, సీఈవోగా సేవలందించారు. అప్పటికి ఆయన వయసు కేవలం 37 ఏళ్లు. ఆ కంపెనీ నుంచి బయటకొచ్చి న్యూయార్క కేంద్రంగా 'శివ టెక్నాలజీస్ను నెలకొల్పారు. మాస్ స్పెక్ట్రోస్కోపిక్ సాంకేతికను పరిచయం చేసింది కృష్ణానే. ఆ తర్వాత 'ఇండో ఎంఐఎన్లు సంస్థ బెంగళూరులో ప్రారంభించారు. ప్రస్తుతం 'ఇండో యూఎస్ ఎంఐఎం టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో నెలకొల్పిన సంస్థకు ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. భారత్‌లో వీరి టర్నోవర్ రూ. వెయ్యికోట్లకు పైనే. 2009లో ఆయన తిరుపతి జిల్లా రేణిగుంట కేంద్రంగా గౌరి వెంచర్స్‌ను స్థాపించారు.

## సర్వేలో ట్రంప్‌ను దాటేసిన కమలా హారిస్



వాషింగ్టన్,ఆగస్టు 5: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్ ట్రంప్ కంటే ముందజలో ఉన్నట్లు తాజాగా నిర్వహించిన పోల్ సర్వే వెల్లడించింది. అమెరికా అధ్యక్ష ఎన్నికలపై ప్రపంచ దేశాలు దృష్టి పెట్టాయి. ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరిస్తుందో అని ఎదురు చూస్తున్నాయి. మరోవైపు అమెరికాలోని పలు సంస్థలు దీనిపై సర్వేలు నిర్వహిస్తున్నాయి. తాజాగా పోల్ సర్వేలో ప్రస్తుత ఉపాధ్యక్షురాలు, డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్ ట్రంప్‌కంటే ముందంజలో ఉన్నట్లు పేర్కొంది. కొన్ని రాష్ట్రాల్లో పోటీ పోటీ ఉండనుందని తెలిపింది. నవంబర్ 5న ఎన్నికలు జరగనుండగా ఇరువురు అభ్యర్థులు వేగంగా పావులు కదుపుతున్నారు. ప్రస్తుతం అధ్యక్షుడు బైడెన్ అధ్యక్ష ఎన్నికల రేసు నుంచి తప్పుకోవడంతో ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌కు విజయావకాశాలు మెరుగయ్యాయి. భారీ మొత్తం విరాళాలు సైతం వచ్చాయి. ఆమె సభలకు జనం పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు.

కాగా త్వరలో ఆమె తన రన్నింగ్ మేట్‌ను ప్రకటించనున్నట్లు సమాచారం కమలా హారిస్‌కు దేశ మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మద్దతు పలికారు. ఈ విషయాన్ని ఆయన మనవడు జాసస్ తాజాగా విలేకర్లకు వెల్లడించారు. కార్టర్ 1977-81 మధ్య అమెరికా అధ్యక్షుడిగా పని చేశారు. మిన్నెసోటా గవర్నర్ టీమ్ వాల్జ్, పెన్సిల్వేనియా గవర్న్ జోష్ షాపిరో, అరిజోనా సెనేటర్ మార్క్‌కెల్లీ వాషింగ్టన్‌లో కలిసినట్లు వాష్టిగ్టన పోస్ట్ నివేదించింది.

కాగా గత నెలలో హత్యాయత్నం జరిగిన అనంతరం ట్రంప్‌నకు విజయావకాశాలు పెరిగినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం ఆయన నిర్వహించిన పలు ర్యాలీల్లో మాట్లాడుతూ హారీస్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో విమర్శలు ఎదుర్కొన్నారు.

## రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్‌లో తీర్మానం

కోల్‌కతా, ఆగస్టు 5: పశ్చిమ బెంగాల్ విభజనకు ఆ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ముఖ్యంగా ఉత్తర బెంగాల్‌తో కూడిన ప్రత్యేక కేంద్ర పాలిత ప్రాంతం ఏర్పాటు చేయాలని పలు వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికార తృణమూల్ కాంగ్రెస్ సోమవారం రూల్ 185 కింద అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసింది. సిఎం మమతా బెనర్జీ ఈ తీర్మానం గురించి అసెంబ్లీలో మాట్లాడారు. కో ఆపరేటివ్ ఫెడరలిజాన్ని తాము నమ్ముతామని, అయితే రాష్ట్రాన్ని విభజించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని అన్నారు. కాగా, బెంగాల్ విభజన డిమాండ్‌ను తెరపైకి తెచ్చిన ప్రతిపక్ష బిజెపి కూడా విభజన వ్యతిరేక తీర్మానానికి మద్దతిచ్చింది. అయితే ఉత్తర ప్రాంతాల అభివృద్ధిని కోరుతున్నట్లు పేర్కొంది. తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడైన సువేందు అధికారి మాట్లాడారు. ఐక్య పశ్చిమ బెంగాల్ సమగ్ర అభివృద్ధిని మేం కోరుకుంటున్నాం. రాష్ట్రాన్ని విభజించే ఏ ప్రయత్నానికైనా మేం వ్యతిరేకం అని స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్



సమగ్ర అభివృద్ధి గురించి తీర్మానంలో ప్రస్తావించాలని కోరారు. మరోవైపు ఈ ప్రతిపాదనను తీర్మానంలో చేర్చేందుకు సిఎం మమతా బెనర్జీ అంగీకరించారు. చర్చల అనంతరం ఎలాంటి విభజన డిమాండ్ చేయకుండా బెంగాల్‌ను ఆదుకుంటాం, బెంగాల్ అభివృద్ధికి కృషి చేస్తాం అన్న ప్రత్నామ్యాయ తీర్మానాలను సభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. గత ఏడాది ఫిబ్రవరిలో కూడా రాష్ట్ర విభజన ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఒక తీర్మానాన్ని వాయిస్ ఓటింగ్ ద్వారా అసెంబ్లీలో ఆమోదించారు.

## వయనాడ్ సూపర్ హీరో గల్లంతు?



వయనాడ్, ఆగస్టు 5: సూపర్ హీరోలను సినిమాల్లో చూసే ఉంటాం. వాళ్లంతా రీల్ హీరోలైతే.. ఆపద సమయాల్లో ఆదుకుంటూ కొందరు రియల్ సూపర్ హీరోలు అనిపించుకుంటున్నారు. ఇలాంటి కోవలోకే వస్తారు ప్రజీష్ అనే యువకుడు. కేరళ రాష్ట్రం వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో 300 మందికిపైగా ప్రజలు మరణించగా, వందకుపైగా గాయపడిన విషయం విదితమే. అయితే కొండల్లో చిక్కుకున్న బాధితులను రక్షించేందుకు ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహా, యువత చురుగ్గా సహాయక చర్యల్లో పాల్గొంటోంది. వీరంతా బాధితులను రక్షించి పునరావాస శిబిరాలకు తరలిస్తున్నారు. అయితే బాధితులను రక్షించేందుకు వెళ్లి ప్రజీష్ అనే కుర్రాడు తప్పిపోయాడు. అప్పటికే తన జీపులో రెండుసార్లు బాధితులను ఎక్కించుకుని పునరావాస కేంద్రాలకు తరలించగా.. మూడోసారి సాయం చేసేందుకు వెళ్లిన అతని ఆచూకీ ఇప్పటికీ లభ్యం కాలేదు.

ప్రజీష్ స్నేహితులు తెలిపిన వివరాల ప్రకారం.. వయనాడ్ జిల్లా చూరాల్‌మలలో ప్రజీష్ అనే యువకుడు నివసిస్తుంటాడు. చిన్నప్పటి నుంచి తోటివారు కష్టాల్లో ఉంటే ఆదుకోవాలనే మనస్తత్వం అతనిది. జులై 30 తెల్లవారు జామున ముండక్కై, చూరాల్‌మల ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయని తెలియగానే తోటి స్నేహితులతో ప్రజీష్ హుటాహుటిన ఘటనాస్థలనానికి చేరుకున్నాడు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది చేరుకునే లోపే అతను రంగంలోకి దిగాడు. కొండల్లో చిక్కుకుపోయిన బాధితులను రక్షించేందుకు ప్రమాదకర కొండ ప్రాంత మార్గంలో జీప్‌లో వెళ్లారు. అలా రెండుసార్లు పదులు సంఖ్యలో బాధితులను కాపాడగలిగాడు. అంతా అయిపోయిందనుకున్న సమయానికి పక్కనే ఉన్న మరో కొండలో ఇంకెవరో చిక్కుకున్నారనే సమాచారం వచ్చింది.మళ్లీ తన జీప్‌లోనే కొండపైకి వెళ్లాడు. రిస్క్ చేసి వెళ్లిన ప్రజీష్ తిరిగి రాలేదని అతని స్నేహితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'ప్రజీష్ అంటే మా అందరికీ ఇష్టం. మా ఇళ్లలో ఏ కార్యక్రమమైనా ముందుండి తన వంతు సహకారం అందిస్తాడు. నా కుమార్తె పెళ్లికి అతను చేసిన సహాయం మరువలేనిది' అని ఓ స్థానికుడు ఆవేదన వ్యక్తం చేశాడు. అయితే ప్రజీష్ జీపు తుక్కుగా మారి చూరల్ మలలో ఓచెట్టు పక్కన ఉన్నట్లు గుర్తించారు. కానీ జీపులో అతని జాడ కనిపించక పోవడంతో ప్రజీష్ కుటుంబసభ్యులు, స్నేహితులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సరిహద్దులపై బిఎస్‌ఎఫ్ నిఘానేత్రం

### కోల్‌కతాకు చేరుకున్న బిఎస్‌ఎఫ్ చీఫ్

న్యూఢిల్లీ, ఆగస్టు 5: బంగ్లాదేశ్‌లో వెల్లువెత్తిన హింస, అల్లర్ల కారణంగాను,మిలిటరీ రంగంలోకి దిగడం వంటిచర్యలతో సరిహద్దులు అప్రమత్తంచేసారు. సరిహద్దుభద్రతా దళం చీఫ్ దల్జీత్‌సింగ్ చౌదరి ఇతర కమాండర్లు కోల్‌కత్తాకు ఇప్పటికే చేరుకున్నారు. క్షేత్రస్థాయి కమాండర్లందరూకూడా అన్నివైపులా పర్యవేక్షణ చేయాలని, సరిహద్దుల్లోవిధులు వెంటనే మరింత పటిష్టం చేయాలని ఆదేశాలు జారీచేసారు. మొత్తం సిబ్బందిని బంగ్లాదేశ్ సరిహద్దు వెంబడి గస్తీకి నియమించారు. సరిహద్దులకు సైతం ఈ కోటా మంటలు ఎగబాకడంతో బిఎస్ఎఫ్ తమ దళాలను అప్రమత్తంచేసింది. గడచిన కొన్ని వారాలనుంచే సరిహద్దుల్లో భద్రతను మరింత పెంచారు. ఆందోళన రానురాను ఉధృతం అవుతుండటంతో ముందుగానే భారత్ బిఎస్ఎఫ్‌ను అప్రమత్తంచేసింది. భారత్‌వైపు ఉన్న తూర్పు కమాండింగ్ దళాలు ఐదురాష్ట్రాల వెంబడి గస్తీని ముమ్మరంచేసాయి.సోమవారమే ప్రధాని షేక్ హాసీనా తన పదవికి రాజీనామా చేసి మిలిటరీ హెలికాప్టర్‌లో అదృశ్య ప్రాంతానికి వెళ్లిపోయారు. ప్రస్తుతం ఆర్మీచీఫ్ వాకర్ ఉజ్‌జమాన్ పాలన పగ్గాలుచేపట్టారు.

## ఢిల్లీ హైకోర్టులో కేజ్రీవాల్‌కు చుక్కెదురు!

న్యూఢిల్లీ, ఆగస్టు 5: ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. అరెస్ట్‌ను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. మద్యం విధానం కుంభకోణంలో ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు చుక్కెదురైంది. మద్యం విధానంలో అక్రమాలపై సిబిఐ అరెస్టును సమర్థించింది. తన అరెస్టును సవాలు చేస్తూ కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేయగా.. జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ నేతృత్వంలోని ధర్మాసనం ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. సరైన కారణం లేకుండా అరెస్ట్ జరిగిందనడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంది. బెయిల్ కోసం చేసుకున్న దరఖాస్తునూ కొట్టివేసింది. అయితే బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఢిల్లీ మద్యం విధానం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై తొలుత కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెర్ డైరెక్టరేట్ ఈ ఏడాది మార్చి 21న అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఊరటలభించినప్పటికీ .. మద్యం విధానంలో అక్రమాలపై కేసు నమోదు చేసిన సిబిఐ తీహార్ జైల్లో కేజ్రీవాల్‌ను సిబిఐ అరెస్టు చేసింది. మనీలాండరింగ్ కేసులో జులై12న సుప్రీం కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరైన ప్పటికీ సిబిఐ కేసు కారణంగా ఆయన జైల్లో ఉన్నారు.



## సుప్రీంకోర్టులో ఆప్ సర్కార్‌కు ఎదురుదెబ్బ

న్యూఢిల్లీ, ఆగస్టు 5: సుప్రీంకోర్టు ఆమ్ ఆద్మీ పార్టీ (ఎఎపి) నేతృత్వంలోని ఢిల్లీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసిడి) సభ్యులను నామినేట్ చేసే అధికారం లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉందని స్పష్టం చేసింది. ఆ నామినేషన్ విషయంలో స్థానిక ప్రభుత్వం సలహా అవసరంలేదనితేల్చి చెప్పింది. ఎంసిడిలో 10 మంది సభ్యులను మంత్రి మండలి సలహా మేరకు నామినేట్ చేయాలంటే ఢిల్లీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. దీనిని విచారించిన న్యాయస్థానం ఆ అవసరం లేదని వెల్లడించింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్ నుంచి ఈ అధికారం వచ్చిందని, కాబట్టి లెఫ్టినెంట్ గవర్నర్ స్థానిక ప్రభుత్వ సలహాను పాటించాల్సిన అవసరం లేదని కోర్టు పేర్కొంది. ఆయనకు చట్టం ప్రకారం ఆ అధికారం లభించిందని వ్యాఖ్యానించింది.

2022 డిసెంబరులో జరిగిన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆప్ విజయం సాధించింది. మొత్తం 250 వార్డుల్లో మెజార్టీ మార్క్ (126)ను దాటి.. 134 స్థానాలను కైవసం చేసుకుంది.

అయితే.. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా నియమించిన 10 మంది నామినేటెడ్ కౌన్సిలర్ల చేత ప్రిసైడింగ్ ఆఫీసర్ ప్రమాణ స్వీకారం చేయించడం వివాదానికి కారణమ య్యింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆప్ ఆశ్రయించగా.. తాజాగా తీర్పు వెలువడింది.




## స్నేహితుల దినోత్సవ వేడకల్లో గంటా

విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తన మిత్రులతో కలిసి ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్నేహితులతో ఆనందాన్ని పంచుకున్నారు. అనేక ఏళ్ళుగా తన వెన్నంటే ఉంటూ ముందుకు నడిపిస్తున్న మిత్రులతో గడపడం సంతోషంగా ఉందని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తమ అనుబంధం ఇలాగే కొనసాగాలనికాంక్షించారు. పి సోమనాథ్ జాస్తి శ్రీకాంత్, రంగనాథ్, హరివర్మ, ఘట్టమనేని సుభాన్ చంద్రబోస్ పువ్వుల గణేష్,కళా హాస్పిటల్ ఎండీ పి రమణమూర్తి పాల్గొన్నారు.

## నేడు ప్రారంభం కానున్న యూనికామర్స్ సొల్యూషన్స్ లిమిటెడ్ ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్

విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

యూనికామర్స్ ఈసొల్యూషన్స్ లిమిటెడ్ ప్రతిపాదిత ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ 2026 ఆగస్టు 6న ప్రారంభిస్తు 2024 ఆగస్టు 8న ముగియనుంది. ఈ ఇష్యూలో భాగంగా 2,56,08,512వరకు షేర్లను ఆఫర్ ఫర్ సేల్ విధానంలో విక్రయించనున్నారు. ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డర్ ఏస్‌వ్యూ లిమిటెడ్ 94,38,272 వరకు షేర్లను ఇన్వెస్టర్ సెల్లింగ్ షేర్ హోల్డర్ అయిన ఏబీసీ ఇన్వెస్ట్ మెంట్ హోల్డింగ్స్ 1,61,70,240 వరకు షేర్లను విక్రయించనున్నాయి. ఈఆఫర్ కి ఐసీఐసీఐ సెక్యూరిటీస్ సీఎల్ఎస్ఏ ఇండియా సంస్థలు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. సెల్లింగ్ షేర్ హోల్డర్లు2,56,08,512 వరకు షేర్లను విక్రయించడం బీఎస్ఈ ఎన్ఎస్ఈల్లో షేర్లను లిస్ట్ చేయడం ద్వారా వచ్చే ప్రయోజనాలుపొందడం ఇష్యూ ప్రధాన లక్ష్యాలని సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

## గంటాతో టీడీపీ ఇంచార్జి సత్య భేటీ

### స్థాయి సంఘం, ఎమ్మెల్సీ ఎన్నికలపై చర్చ

విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో టీడీపీ ఇంచార్జ్ దామచర్ల సత్యసోమవారం ఎంవిపి కాలనీ లోని గంటా శ్రీనివాసరావు నివాసంలో భేటీ అయ్యారు. జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి ఇద్దరూ కొంతసేపు ముచ్చటించారు. జీవీఎంసీ స్థాయి సంఘం ఎన్నికల్లో పోటీ చేస్తున్న అన్ని స్థానాలను గెలుచుకునేలా పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి ఆసక్తి చూపుతున్న అభ్యర్థుల గురించి, విజయం సాధించడానికి ఏ రకంగా ముందుకు వెళ్లాలనే విషయమై చర్చించారు. గెలుపే లక్ష్యంగా ఈ రెండు ఎన్నికల్లో పోటీకి ఆసక్తి చూపుతున్న అభ్యర్థుల గురించి విజయం సాధించడానికి ఏరకంగా ముందుకు వెళ్లాలనేది మాట్లాడుకున్నారు. గెలుపే లక్ష్యంగా ఈ రెండు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహా ప్రతివ్యూహా లను చర్చించారు. స్థాయి సంఘం ఎన్నికలకు 10స్థానాలకు పోటీ చేయబోయే అభ్యర్థులను ఇప్పటికే ఖరారు చేయగా బుధవారం ఎన్నిక జరగనుంది. టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయడానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి, మాజీ ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడ్డ కోరాడ రాజబాబు, భైరా దిలీప్ చక్రవర్తి తాతయ్య బాబు, ప్రగడ నాగేశ్వరరావు తదితరులు ఆసక్తి చూపుతున్న విషయం తెలిసిందే ఈ రెండు ఎన్నికల్లో విజయం సాధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బహుమతిగా ఇవ్వాలన్నారు.

### గంటాను కలిసిన స్థాయి సంఘం అభ్యర్థులు

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును స్థాయి సంఘం చైర్మన్లుగా పోటీ చేస్తున్న పివి నరసింహారావు బొమ్మిడి రమణ, బల్ల శ్రీను, గొలగాని వీరారావు, విల్లూరి భాస్కరరావు, నొల్లి నూకరత్నం శివారం ఆయన నివాసంలో కలిశారు. అత్యధిక మెజారిటీతో పది చైర్మన్ పదవులను దక్కించుకోవాలని గంటా అన్నారు. విజయం సాధించడానికి అనుసరించాల్సిన వ్యూహాన్ని అభ్యర్థులతో చర్చించారు. గంటా శ్రీనివాసరావును కలిసిన వారిలో కార్పొరేటర్ లొడగల అప్పారావు, టీడీపీ నాయకులు గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు పిల్లా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ఆనందపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలో అమలు జరుగుతున్న కాలనీ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర్‌ప్రసాద్ ఆదేశించారు. ఆయన మండలంలోని గొట్టిపల్లి సర్వే నంబర్లు 20, 23లోనూ ఎంతక పంచాయతీ జగన్నాధపురంలో సర్వే నంబర్ 4లోనూ వేసిన లే అవుట్లను సందర్శించి పరోగతిని సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన గృహ నిర్మాణ శాఖ అధికారులకు కాంట్రాక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. మూడు నెలల్లో మొత్తం పనులు పూర్తి అయ్యేలా అధికారులు కాంట్రాక్టర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని చెప్పారు. పనులలో నాణ్యత లోపిస్తే ఇబ్బందులు తలెత్తుతాయని ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశాలిచ్చారు. రెండు ప్రాంతాల్లోనూ నీటి కొరత, ఇసుక కొరత ఉందని కాంట్రాక్టర్లు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. దీంతో ఆ సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ పీడీ డి ఆలీల గనుల శాఖ డిడిబి వివిఎస్ ఎస్ రాజు తహసీల్దార్ శ్యామ్ ప్రసాద్ ఎంపీడీఓఎన్ అప్పలనాయుడు, ఈఈ సత్యనారాయణ, డీఈలు రామకృష్ణ సూర్య ప్రకాష్, సీతారామ్ ఏఈ సూర్యప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పర్సనల్ బ్రాంచ్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాఖపట్నం, ఆగస్టు5 ప్రభాతవార్త



పర్సనల్ బ్రాంచ్ రిక్రియేషన్ క్లబ్ (పిబిఆర్‌సి) సోమవారం అరిన్నెవ దినోత్సవం పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ (సీనియర్ డిపిఒ) కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 56 మంది రక్తదాతలతో కూడిన ప్రత్యేక సూర్తిని కలిసి సమాజం సేవా స్ఫూర్తిని చాటి చెప్పారు. ఈ శిబిరంలో అసిస్టెంట్ పర్సనల్ అధికారులు ఎ.వెంకటేశ్వరరావు, అప్పారావు, వెల్ఫేర్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు. పిబిఆర్‌సి కన్వీనర్ రంజన్ మొహంతి సీనియర్ డివిజనల్ పర్సనల్ అధికారి, పిబిఆర్‌సి సెక్రెటరీ ఎం.రమేష్ నేతృత్వంలో లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్‌తో కలిసి ఈ శిబిరం నిర్వహించబడింది. ఈ ముఖ్యమైన సంఘటనలను నిజాయితీగా అమలు చేయడంలో వారి ప్రయత్నాలు కీలకమైనవి. సానుకూల ప్రభావం చూపడంలో సమిష్టి అంకితభావాన్ని ప్రతిబింబించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన ఉద్యోగులకు రంజన్ మొహంతి కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానిక ఎమ్మెల్సీగా గెలిపించండి

7వ పేజీ తరువాయి..

కోరారు. అధికార బలంతో కూటమి సమావేశం ప్రలోభాలకు తెరలేపేందుకు అవకాశం ఉందని దానికి దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు మాజీ ఎమ్మెల్సీ డిడి సూర్యనారాయణరాజు దొండ రాంబాబు, యేడువాక సత్యారావు, పల్లా నరసింహారావు, బండి నూకాలమ్మ, శ్రీనివాసరావు, పులేటి వెంకటరావు, వివిధ మండలాల జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## కృష్ణమహంతి చెరువును రక్షించండి...వార్తకు రక్షణ చర్యలు

గాజువాక, ఆగస్టు 5, ప్రభాతవార్త

కృష్ణ మహంతి చెరువును రక్షించండి అనే వార్త ఆగస్టు 4వ తేదీనజాతీయ దిన పత్రిక వార్తలో ప్రచురించిన కథనానికి గాజువాక మండల రెవెన్యూ యంత్రాంగం తక్షణమే స్పందించారు. చెరువు వద్దకు వెళ్లి తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వంతెన రహదారికోసం చెరువులో పెట్టిన పెద్ద సిమెంట్ పైప్‌లను ఆర్‌ఐ విజయ్, వి ఆర్‌ఓ ఇజాజ్ లు కొంతమంది సిబ్బందితో తొలగించారు. గాజువాక మండలంతుంగలం రెవెన్యూ పరిధి జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెం గ్రామంలోని కృష్ణమహంతిచెరువును కప్పి కొంతమంది ప్రైవేటు వ్యక్తులు ఇష్టానుసారం ఆక్రమించుకుంటున్నారు. సర్వే నెం.157లో 17ఎకరాలలో ఉన్న ఈ చెరువు ఒకప్పుడు సేద్యానికి, గ్రామస్తులు, రైతులు వ్యక్తిగత అవసరాలకు ఉపయోగంగా ఉండేది సహజ సిద్ధంగా ఏర్పడ్డ ఈ చెరువు పరిశ్రమలు కోళాయలు రావడంతో కాలక్రమేనా వ్యవసాయం తగ్గడంతో ఆదరణ కోల్పోయింది గతంలో దీనిపై కన్నేసిన కొంతమంది ప్రైవేటు వ్యక్తులు ఆక్రమణకు పాల్పడ్డారు అయితే గ్రామస్తులు ఫిర్యాదు మేరకు గాజువాక మండల రెవెన్యూ అధికారులు స్పందించి చెరువును ఆక్రమించి వ్యర్థ పదార్థాలతో నింపి రాత్రికి రాత్రే రహదారిని నిర్మించేసారు. వర్షాలకు చెరువు నిండితే నీరు బయటకు పోయేందుకు ఉన్న కాలువ మొత్తం ఆక్రమించి వ్యర్థ పదార్థాలు నింపి రోడ్డు వేసేశారు. దీనివలన చెరువు ఉప్పొంగి పోయే ప్రమాదం ఉంది. ఇదే జరిగితే నాతయ్య పాలెం ఊరంతా మునిగి భారీగా ప్రాణ ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉంది. దీంతో భయాందోళనకు గురైన గ్రామస్తులు ఫిర్యాదులు ఫలితం లేకపోవడంతో వార్త రూపంలో అధికారుల దృష్టికి చేరింది. దీంతో భయాందోళనకు గురైన గ్రామస్తులు ఫిర్యాదులు ఫలితం లేకపోవడంతో వార్త రూపంలో అధికారుల దృష్టికి చేరింది. దీంతో స్పందించిన ఆర్‌డి ఓ హుస్సేన్ గాజువాక మండల తహసీల్దార్ వల్లి రెవెన్యూ అధికారులు విజయ, ఆనంద్ సహకారంతో ఆక్రమణలను తొలగించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అయితే చెరువు కప్పి రహదారి వేసిన ప్రదేశాన్ని వదిలేయడం పై స్థానికులు అంధోళన చెందుతున్నారు. వ్యర్థ పదార్థాలు నింపి రోడ్డు వేసేసిన ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెరువుకు పూర్వ వైభవానికి తీసుకురావలని అధికారులను స్థానికులువిజ్ఞప్తి చేస్తున్నారు. అయితే దీనిపై గాజువాక తహసీల్దార్ శ్రీవల్లి ని వార్త ప్రతినిధి వివరణ కోరాగా, పై అధికారుల దృష్టి కి తీసుకెల్లి అవసరమైన చర్యలు చేపడతామని తహసీల్దార్ శ్రీవల్లి తెలిపారు.

## శభాష్...లోకేష్

7వ పేజీ తరువాయి..

ఐఐటీ లక్నోలో సీటు సంపాదించుకున్నారు. సీటు వచ్చిన సంతోషం ఆవిరైంది. ఎందుకంటే నాలుగు లక్షల రూపాయలు ఫీజు ఎలా చెల్లించాలి? అనే దిగులు పట్టుకుంది ఎక్కడో ఏన్ని ఆశతో తన పరిస్థితి వివరిస్తూ నారా లోకేష్ స్పందించి ఆర్థిక సహాయం అందిస్తానని బసవయ్య ఊహించలేదు. తన కుమారుడు కలను సాకారం చేసేందుకు లోకేష్ కు బసవయ్య తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు కూడా కృతజ్ఞతలు తెలిపారు. కాగా లోకేష్ స్పందించి నాలుగు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఆ విద్యార్థి కలను సాకారం చేయడం గొప్ప విషయమని శెభాష్ అంటూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రశంసించారు. ఆలాగే బాగా చదువుకుని తన కలను సాకారం చేసుకోవాలంటూ అయ్యన్నపాత్రుడు విద్యార్థికి ట్వీట్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

## ఎఎస్‌డిఎస్ ఆధ్వర్యంలో వరద బాధితులకు గృహోపకరణాల పంపిణీ

కూనవరం/విఆర్‌పురం, ఆగష్టు 4, (ప్రభాతవార్త) :



విఆర్‌పురం మండలం ధర్మతాళ్లగూడెం గ్రామంలోని వరద బాధిత కుటుంబాలకు ఎఎస్‌డిఎస్ స్వచ్ఛంద్ద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం గృహోపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని 171 కుటుంబాలకు 1200 రూపాయలు విలువ చేసే గృహోపకరణ దుస్తులు, చాప, తుమాళ్ల తదితర వస్తువుల కిట్లును పంపిణీ చేశారు. అలాగే గ్రామంలో ప్రభుత్వం నుండి దోమల తెరలను కూడా పంపిణీ చేయడం జరిగింది. ఎఎస్‌డిఎస్ స్వచ్ఛంద్ద సంస్థ వ్యవస్థాప కులు గాంధీబాబు, మండల తహసీల్దార్ సయ్యద్ మౌలానా, ఎంపిడిఓ, జడ్పిటిసి, సర్పంచ్, ప్రజాప్రతి నిధులు, రాజకీయ పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

## కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రేమ్చంద్ జన్మదినోత్సవం

అల్లిపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త

డాక్టర్ విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సోమవారం మున్సి ప్రేమ్చంద్ జన్మదినోత్సవాన్ని హిందీ సప్తాహ సమారోహంలో భాగంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి కళాశాల ప్రధానోపాధ్యయు లు డా. ఐ విజయ్‌బాబు అధ్యక్షత వహించారు. డా. బి లక్ష్మీ హిందీ అధ్యాపకులు మాట్లాడుతూ మున్సి ప్రేమ్చంద్ రచనలు భారతీయ గ్రామీణ జీవన విధానానికి దర్పణంగా గ్రామాలలోని రైతులు పేదలు ఎదుర్కొనే బాధలు పంటలు పావడైనప్పుడు పంటలు పెట్టుబడులకి వడ్డీలు కట్టలేనిపరిస్థితిలో రైతుల కండగండ్లు వర్ణిస్తూ ఆయన రచించిన గోదాన్ ప్రపంచలో అనేక భాషల్లోకి అనువాదం పొందే అర్హత పొందడంలో ఆయన రచనా సామార్థ్యాన్ని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ప్రేమ్చంద్ రచనలు ప్రాముఖ్యత విలువలు ప్రస్తావించారు. డా.బి లక్ష్మీ రచించిన పుస్తకం ప్రేమ్చంద్‌కి యాత్ర కహానియా డాక్టర్ ఐ విజయబాబు అధ్యాపక లు విద్యార్థులు సమక్షంలో ఆవిష్కరించారు. కళాశాల అద్యాపకులు డా. పి జయ, డా.డి శ్రావణ్‌కుమార్, డా. కే రవిబాబు, డా. ఆర్ రాణి, డా. పి ఉమామ హేశ్వరరావు డా. ఆర్ కుసుమకుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషీన్‌లను విడుదల చేసిన బిఎస్ హెచ్ హోమ్ అప్లయెన్సెస్

ఆరిలోవ, ఆగస్టు 5, ప్రభాతవార్త

గృహోపకరణాల పరిశ్రమలో అంతర్జాతీయంగా అ గ్రగామి అయిన బిఎస్ హెచ్ హోమ్ అప్లయెన్సెస్, మేడ్-ఇన్-ఇండియా బాష్, సిమెన్స్ ఫ్రంట్-లోడింగ్ వాషింగ్ మెషీన్‌ల యొక్క సరికొత్త శ్రేణిని పరిచయం చేసింది. 9-10 కిలోలలోడ్‌లను నిర్వహి చగల సామర్థ్యంతో అధునాతన శక్తి సామర్థ్యం, అత్యాధునిక సాంకేతికత కలిగిన ఈ వాషింగ్ మెషీన్లు ఖచ్చితత్వం, శక్తితో అన్ని లాండ్రీ అవసరాలను తీర్చడానికి రూపొందించబడ్డాయి. సిల్వర్, డార్క్ గ్రే, డార్క్ లేక్ యొక్క ఆకర్షణీయమైన రంగులలో అందు బాటులో ఉన్న ఈ మెషీన్లు చక్కటి పనితీరును అందించడమేకాకుండా మీ లాండ్రీ ప్రాంగణానికి అధునాతనతను జోడిస్తాయి. 2022 నుండి 2023 వరకు, 9కిలోల ఫ్రంట్‌లోడ్ వాషింగ్ మెషీన్లు మార్కెట్ 70 శాతం ఆకట్టుకునే వృద్ధిని సాదించింది.



మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలంతో ఉన్న స్నేహా సంబంధాల మేరకు ఆయన తనయుడు పల్లా శ్రీనివాసరావు గాజువాక ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతోపాటు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియిమితులైన నేపథ్యంలో సోమవారం రాజేంద్రనగర్లోని ఆయన స్వగృహంలో పల్లా శ్రీనివాస్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి అభినందించి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఎ రహమాన్, కాశీ విశ్వనాధ్‌లు పాల్గొన్నారు. విశాఖపట్నం, ప్రభాతవార్త

## అఖిల భారత తేలి సాహూ మహాసభ జాతీయ సమావేశం

### రాష్ట్ర ప్రతినిధిగా డా.పెబ్బిలి రవికుమార్

విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త



అఖిల భారత తేలి సాహూ మహాసబ జాతీయ సమావేశానికి ఏపీ అధ్యక్షునిగా రాష్ట్ర ప్రతినిధిగా డా.పెబ్బిలి రవికుమార్ పాల్గొన్నారు. కేంద్ర గ్రామీణ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి తోకన్ సాహు, జాతీయ అధ్యక్షులు మహారాష్ట్ర హోమ్ మినిస్టర్ అన్నాజీ, దేశంలోని వివిధ రాష్ట్రల నుంచి దాదాపు 17మంది ఎంపీలు నేపాల్ నుంచి 5గురు ఎంపీలు దాదాపు 73మంది శాసనమండలి శాసనసభ్యులు హాజరవుటం జరిగింది. ఈసందర్భంగా డా.పెబ్బిలి రవికుమార్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రంలో గాండ్ల తేల్తిల సమాజం సామాజిక ఆర్థిక రాజకీయ అభివృద్ధికి తోడ్పడవలసినదిగా అమరావతిలో ఎకరా స్థలం రెండు ఓట్ల నగదు ఇప్పించవలసిందిగా నామినెటెడ్ పదవులు రాష్ట్ర స్థాయిలో ఇప్పించవలసిందిగా కోరారు. ఈనేపథ్యంలో అందరికీ అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షులు డా.దాడి సత్యనారాయణ, కన్వీనర్ ఎన్నేటి తాతారావు, సెక్రటరీలు చిత్రాడ అప్పారావు, పేరూరి గణేశ్వరరావు, కోశాధికారి ఎన్నేటి సన్యాసిరావు, దాడి లక్ష్మణ్‌కుమార్, గండేపల్లి సతీష్ పాల్గొన్నారు.

## కూలీలతో కలిసి వరినాట్లు వేసిన రంపచోడవరం ఎమ్మెల్యే

రాజవొమ్మంగి, అగష్టు 5, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలంలో వివిద కార్యక్రమాల నిమిత్తం సోమవారం వచ్చిన రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి వట్టిగడ్డ గ్రామంలో జాతీయ రహదారి ప్రక్కనే వరినాట్లు జరుగుతుండటంతో కూలీలతో కలిసి వరినాట్లు వేసారు. ఎమ్మెల్యేతో కలిసి నాట్లు వేయడంపై కూలీలు ఆనందంవ్యక్తం చేసారు. ఎమ్మెల్యేతో బాటు జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, బిజెపి నాయకులు స్వప్నకుమారి, తంటికొండ మాజీ యంపిటిసి కొంగర సావిత్రి, చిన్నమ్ములు కూడా వరినాట్లు వేయడం జరిగింది. అనంతరం మండలంలో మూడు పిహెచ్‌సిలకు ఆరు ఇన్వయిటర్లు, బ్యాటరీ లను ఎమ్మెల్యేశిరీషాదేవి తన నెల జీతంతో కొనుగోలు చేసి సోమవారం పిహెచ్‌సిల వైద్యులకు ఎమ్మెల్యే శిరీషాదేవి, భర్త విజయ్‌బాస్కర్ అందించారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం : రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషాదేవి

రాజవొమ్మంగి, అగష్టు 5, ప్రభాతవార్త



తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. సోమవారం రాజవొమ్మంగి మండలం లబ్బర్తి గ్రామఅంగన్వడీ కేంద్రంలో సిడిపిఓ ఎల్.దేవమణి అధ్యక్షతన జరిగిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమానికి రంపచోడవరం ఎమ్మెల్యే ముఖ్య అతిధిగావిచ్చేసారు. ఈసందర్భంగా సిడిపిఓ దేవమణి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు ద్వారా అందించే పోషకాహారంపై వివరించారు. ఎమ్మెల్యే శిరీషాదేవి మాట్లాడుతూ పిల్లలకు డబ్బా పాలు పట్టరాదన్నారు. జ్వరాలు వచ్చే సీజను కాబట్టి కాచి చల్లార్చిన నీటిని త్రాగాలన్నారు. కంగారు మదర్ కేర్ పద్ధతిపై వెల్లడించారు. తదుపరి శ్రీమంతాలు కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు ఎమ్మెల్యే బొట్టు పెట్టి సామాగ్రిని అందించారు. సూపర్‌వైజరు అమ్మాజీ మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కరుగా ఇదే సెక్టార్‌లో పనిచేసిన శిరీషాదేవి ఎమ్మెల్యే కావడం ఆనందదాయమని అన్నారు. సిడిపిఓ ఎల్.దేవమణి, సూపర్‌వైజర్ సింగిరెడ్డి అమ్మాజీ, 20 మంది అంగన్వడీ వర్కర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నెల జీతంతో మూడు పిహెచ్‌సిలకు ఐదు ఇన్వయిటర్లు బ్యాటరీలు అందజేత

రాజవొమ్మంగి, అగష్టు 5, ప్రభాతవార్త



రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి తన నెల జీతంతో రాజవొమ్మంగి మండలంలో గల మూడు పిహెచ్‌సిలకు ఇన్వయిటర్లు, బ్యాటరీలనుకొనుగోలు చేసి సోమవారం జెడ్డంగి, రాజవొమ్మంగి, లాగరాయి పిహెచ్‌సిల వైద్యులకు ఎమ్మెల్యే శిరీషాదేవి, భర్త విజయ్‌బాస్కర్ అందజేసారు.రాత్రి వేళల్లో పిహెచ్‌సిలో విద్యుత్ అంతరాయం ఏర్పడిన సందర్భాలో ఇబ్బందులను తను స్వయంగా చూసానని ఎమ్మెల్యే అన్నారు. మండలస్థాయి సమీక్షా సమావేశంలో ఇన్వయిటర్లు ఇబ్బందులను వైద్యులు తెలుపడంతో ఈకార్యక్రమాన్ని చేసానన్నారు. మూడు పిహెచ్‌సిల వైద్యులు ఎమ్మెల్యే దంపతులకు పూలమాలలు వేసి శాలువాలను కప్పి సత్కరించారు. ఎమ్మెల్యే దంపతులకు అభినందనలు తెలిపారు. లాగరాయి సర్పంచ్ గణిలక్ష్మి, మధు దంపతులు కూడా ఎమ్మెల్యే దంపతులను శాలువా కప్పి సత్కరించారు. మూడు పిహెచ్‌సిల్లో సమస్యలను వైద్యులు ఎమ్మెల్యేకు తెలిపారు. మూడు పిహెచ్‌సిల వద్ద మహిళా సంఘ సభ్యులు, విఓఏలు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలను ఇచ్చారు. ఇన్వయిటర్లు ఇవ్వడంపై యంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ గణిలక్ష్మి ఎమ్మెల్యే దంపతులకు అభినందనలు తెలిపారు. అమీనాబాద్ కాలనీ గ్రామంలో జలజీవన్ మిషన్ పథకంలో రూ.28.50 లక్షలు వ్యయంతో నలభై వేల లీటర్లు నిల్వ సామర్థ్యం గలత్రాగునీటి పథక పనులకు ఎమ్మెల్యే శిరీషాదేవి, భర్త తెలుగు యువత అధ్యక్షులు విజయ్‌బాస్కర్ పూజలను చేసారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైయినేజీలు లేవని గ్రామస్థులు ఎమ్మెల్యేకు తెలుపడంతో స్వయంగా పరిశీలించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మొట్టమొదటిగా త్రాగునీటిపథకానికి శంకుస్థాపన చేయడం ఆనందకర విషయమన్నారు. ప్రజలనుండి వినతులను ఎమ్మెల్యే తీసుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, జనసేన అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, బిజెపి జిల్లా నాయకులు స్వప్నకుమారి, మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు, ముప్పన కేశవ్, యంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు, ఏపిఓ సురేష్‌కుమార్, ఏపియం ఆదినారాయణ, సిడిపిఓ ఎల్.దేవమణి, విద్యుత్ ఏఇ చిన్నబాబు, యంఇఓ సత్యనారాయణదొర, వైద్యులు నాగార్జున, యామినిప్రియ, సుష్మ,ఉషశ్రీ, మండల నాయకులు చీడిపల్లి అప్పారావు, గణజాల తాతారావు, వాశంశెట్టి గంగాధర్, వజ్రపు అప్పారావు, చెక్కా పండుబాబు, బారంగి అనుదీప్, శెట్టి సుబ్బారావు, కొచ్చా లోకేష్, మాతిరెడ్డి సోమినాయుడు, తోలాటి దుర్గాప్రసాద్, జెట్టి మధు, కోటిలింగ వీరబాబు, రాజు, గురుజు ప్రతాప్, కొప్పిలి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. రాజవొమ్మంగి సిఐ సన్యాసినాయుడు, ఎస్‌ఐలు వెంకయ్య, రఘునాధరావుల పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు.

**BEFORE THE HONOURABLE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**

**O.S 1968/2022 & I.A 349/2024 in O.S 1968/2022**

Between:
Canara Bank, Chinna Waltair Branch (Former Syndicate Bank) Visakhapatnam ......Plaintiff
AND:
Sri. T. Bharath Reddy and 1 other ...Defendants

**SUMMONS (SUBSTITUTE SERVICE BY WAY OF PAPER PUBLICATION)**

To,
(1st Defendant): Sri. T. Bharath Reddy, S/o late T.V.S.Prasad Reddy, Aged 30 yrs, D.No:8-45-8/2/2, Sri Ammaji Nilayam, Vidyanagar Colony, Old CBI Junction, Peda Waltair, Visakhapatnam – 530 003.
WHEREAS the plaintiff had instituted a suit against you under Order VII Rule 1 of C.P.C and read with Section 26 of C.P.C, you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or you shall be accompanied by some person able to answer all such questions on the **25th day of September 2024 at 10-30 a.m** in the forenoon to answer the claim, and further you are hereby directed to file a written statement within 30 days of service of this summon of your defense and to produce on the said day all documents in your possession or power upon which you base your defense.
Take notice that in default of your appearance and to file your written statement within 30 days the suit will be heard and determined in your absence.
Y.N. Rao, Advocate for Plaintiff Bank, Visakhapatnam, Ph: 9247165839

**BEFORE THE HONOURABLE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**

**O.S. 1310/2022**

Between:
Canara Bank, Chinna Waltair Branch, (Former Syndicate Bank) Visakhapatnam ......Plaintiff
AND:
M/s S.P. Enterprises and 4 other ...Defendants

**SUMMONS (SUBSTITUTE SERVICE BY WAY OF PAPER PUBLICATION)**

To,
(1st Defendant): M/s S.P. Enterprises, rep by its Managing partner, Smt. S.Yokeshwari, W/o Sujai Abel, D Block, Plot No.147, Shed No.F-37, Autonagar, Gajuwaka, Visakhapatnam – 530 012.
(2nd Defendant): Smt. S.Yokeshwari, W/o Sujai Abel, Managing Partner of M/s S.P. Enterprises, D.No:32-10-5/37, Flat no.502, Padmasree Arcade, Venkateswara Colony, Sheelanagar, Pedagantyada, Visakhapatnam – 530 012.
(3rd Defendant): Smt R.V.Sudha Madhuri, W/o P. Padmakumar Krishnan, Partner of M/s S.P. Enterprises, D.No: 1-111-18, MVP Colony, Sector-8, Visakhapatnam-530017.
(4th Defendant): Sri. A. Premakumar, S/o A.Narasimha Rao, Partner of M/s S.P. Enterprises, Railway Quarter No.660/D, Sevanagar, Opp. Railway Stadium, Visakhapatnam-530004.
(5th Defendant): Sri Abel Sujai, S/o Nallathambi Abei, Partner of M/s S.P. Enterprises, D.No: 32-10-5/37, Flat no.502, Padmasree Arcade, Venkateswara Colony, Sheelanagar, Pedagantyada, Visakhapatnam – 530 012.
WHEREAS the plaintiff had instituted a suit against you under Order VII Rule 1 of C.P.C and read with Section 26 of C.P.C, you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or you shall be accompanied by some person able to answer all such questions on the **3rd day of September 2024** at 10-30 a.m in the forenoon to answer the claim, and further you are hereby directed to file a written statement within 30 days of service of this summon of your defense and to produce on the said day all documents in your possession or power upon which you base your defense.
Take notice that in default of your appearance and to file your written statement within 30 days the suit will be heard and determined in your absence.
Y.N. Rao, Advocate for Plaintiff Bank, Visakhapatnam, Ph: 9247165839.

## రైల్వే అగ్నిప్రమాదంపై మొదలైన దర్యాప్తు ..

### ప్రత్యేక దర్యాప్తు అదికారులతో ఉన్నత శ్రేణి దర్యాప్తు ..

జ్ఞానాపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త

విశాఖ రైల్వే స్టేషన్‌లో కోర్బా రైలులో చెలరేగిన మంటలపై రైల్వేశాఖ ఉన్నత శ్రేణి కమిటీని నియమించింది. ఈ కమిటీ సభ్యులు సోమవారం ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్ళి పరిశీలన చేశారు. దర్యాప్తు కమిటీ సభ్యుల్లో ఎలక్ట్రికల్ ఛీఫ్ ఇంజనీర్ సూరత్ జైన్, చీఫ్ రోలింగ్ స్టాక్ ఇంజనీర్ ఎస్‌సి బెహారా, చీఫ్ సెక్యూరిటీ కమీషనర్ బిఎస్ నాథ్‌లు ఇన్విస్టిగేటింగ్ అదికారులుగా విశాఖ వచ్చారు. ఈ బృందం ఈ నెల 4వ తేదీ ఆదివారం ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని నిశితంగా పరిశీలించారు. అలాగే ఈ బృందం సోమవారం కూడా పర్యవేక్షించింది. మెయింటినెన్స్ డిపోలో ఉన్న కోర్బా కోచ్‌లను పరిశీలన చేశారు. సంఘటన జరిగిన తీరుపై రైల్వే అదికారులతో చర్చించారు. అలాగే చెన్నై ఇంటిగ్రల్ కోచ్ కర్మాగారం నుంచి ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), ఆర్‌డిఎస్‌ఓ లక్నో నుంచి ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ విశాఖ వచ్చారు. రాష్ట్ర ఫోర్సినిక్ బృందం కూడా ఈ దర్యాప్తులో భాగస్వామ్యం కానుంది.

## కొండవాలు ప్రాంతాలలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచండ

7వ పేజీ తరువాయి..

మరమ్మత్తులు చేపట్టాలని పర్యవేక్షక ఇంజినీరు వేణుగోపాల్‌రావు ను ఆదేశించారు. ఆ ప్రాంతంలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ లేనందున నివాసితులు ఎప్పటికప్పుడు మురుగునీటిని తరలిం చుకునేలా అవగాహన కల్పించాలన్నారు. కొండవాలు ప్రాంతంలో నివాసాలు అధికంగా ఉన్నందున పారిశుద్ధ్యం విధినిర్వహణకు వయస్సు పైబడిన పారిశుద్ధ్య కార్మికులకు వేరోక ప్రాంతంలో నివాసాలు అధికంగా ఉన్నందున పారిశుద్ధ్యం విధినిర్వాహణకు వయస్సు పైబడిన పారిశుద్ధ్య కార్మికులకు వేరొక ప్రాంతాలకు మార్పిచేసి సమర్థలైన పారిశుద్ధ్యం పనులను వేగవంతం అయ్యేలా చూడాలని జోనల్ కమిషనర్ ఆర్ ఐవి క్రిష్ట ను కమీషనరు ఆదేశించారు. ఈపర్యటనలో కార్యనిర్వాహక ఇంజినీరు ప్రసన్న సహాయక వైద్యాధికారి డా.సునీల్ కుమార్, ఏసిపి వెంకటేశ్వరరావు, హార్టికల్చర్ అధికారి అర్చన, శానిటేషన్ ఎమినిటీస్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఇది మాకు....అది మీకు..

అనకాపల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త

అనకాపల్లిలో వివాదాస్పద భూముల విషయమై హాట్ టాపిక్ నడుస్తుంది. ఆర్టీసి కాంప్లెక్స్ దరి ఫూల్ బాగ్ రోడ్డులో సుమారు 1100కోట్ల రూపాయల దేవాదాయ శాఖ భూములలో అధికార పార్టీకి చెందిన వ్యక్తులు వారంరోజులు క్రితం దౌర్జన్యంగా కంచెను తొలగించి ప్రభుత్వహంగామా చేయడం తెలిసిందే సీపీఎం పార్టీ నాయకులు మీడియా రంగ ప్రవేశంతో ఆక్రమణదారులు జారుకున్నారు. దీనిపై మీడియాలో కథనాలు వెలువడ్డాయి సీపీఎం నాయకులు కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళనను సైతం చేపట్టారు. దీనిపై నేటికీ కూడా వైసీపీ నాయకులు స్పందించకపోవడం విశేషం వైసీపీ నాయకులు ఆందోళనలతో హోరెత్తించేస్తారని కూటమి ప్రభుత్వ పై విరుచుకుపడతారిని అంతా భావించారు అదేమీ జరగలేదు సరికాదా చిన్న పత్రికా ప్రకటన కూడా లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అలాగే కశింకోట మండలం విస్సన్నపేటలో వందల కోట్ల రూపాయలు విలువైన భూములు వైసీపీ నాయకులు ఆక్రమించుకున్నారని బాహాటంగా ప్రభుత్వం భూమలను కబ్జా చేసారని కూటమి నాయకులు చేసిన హంగామా అంతా ఇంతా కాదు. ఇదంతా అధికారంలోకి రాకముందు జరిగిన తంతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చర్యలు ఉంటాయని భావించారు ప్రభుత్వ చర్యలు సంగతి పక్కన పెడితే ఇక్కడ కూటమి నాయకులు కూడా పెదవి విప్పకపోవడం పలు సందేహాలకు తావిస్తోంది. కాగా అధికార, ప్రతిపక్షంలో ఉన్న కొందరు నాయకులు చక్రం తిప్పి వ్యహారం చక్కదిద్దారనే వదంతులు వినిపిస్తున్నాయి. మీ భూముల జోలికి మీరు రాకండి అనే సర్దుబాట్లు కుదిరినట్లు విశ్వసనీయ సమాచారం సోమవారం వైసీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంకు ఆ పార్టీ నాయకులు అందరూ హాజరయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నిక గూర్చి మాట్లాడుకున్నారు. తప్పితే ఎవరూ దేవాదాయ శాఖ భూముల గురించి మాట్లాడుకోలేదు అనకాపల్లిలో సంచలనం సృష్టించిన ఈ భూముల విషయంలో వీరు ఎందుకు మౌనం పాటిస్తున్నారు.? అలాగే దేవాదాయశాఖ భూముల వ్యవహారం రా ష్ట్రంలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు ఎందుకు మౌనం పాటిస్తున్నారు? దీనిపై అధికార ప్రతిపక్ష నాయకులు ఒక క్లారిటీ ఇచ్చి ఆపోహాలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

**బహిరంగ ప్రకటన**

భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, న్యూ ఢీల్లీ ద్వారా **ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్** కు, ఇసి ఐడెంటిఫికేషన్ నెంబరు EC23A1006AP5290681N మరియు ఫైల్ నెం. **J-11011/131/2022-IA.II(IND-1)** తేది 25.07.2024 ద్వారా పర్యావరణ అనుమతి (ఇసి) మంజూరు చేసినట్లు ప్రజలకు తెలియజేయబడింది. మా ప్రతిపాదిత ఇనుప ఖనిజం పెల్లటైజేషన్ను 7.0 MTPA నుండి 11.0 MTPA కు ప్రస్తుత ఉన్న 110 ఎకరాల ప్లాంట్‌లో, సర్వే నెం.15A, కంచరపాలెం ఫ్లై ఓవర్ ప్రక్కన, సింధియా రోడ్, విశాఖపట్నం అర్బన్, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్, భారతదేశం, ఇఐఎ నోటిఫికేషన్, 2006 యొక్క నిబంధనల ప్రకారం విస్తరించడం జరుగుతుంది. పర్యావరణ అనుమతుల లేఖ యొక్క కాపీ ఎపిపిసిబి వద్ద అందుబాటులో ఉంది మరియు మినిస్ట్రీ యొక్క వెబ్ సైట్ లో కూడా చూడవచ్చు http://parivesh.nic.in

స్థలం: విశాఖపట్నం
తేది: 01-08-2024

హెడ్ హెచ్ఎస్ఈ
ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్

**డాక్యుమెంట్లు పోయినవి**

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నేను భూమాత రియల్ ఎస్టేట్స్ & డెవలపర్స్ తరపున మేనేజింగ్ డైరక్టర్ అగు తాళ్ళూరి పూర్ణచంద్రరావు. S/o. (లేటు) నరసింహరావు. డోర్ నం.48-14-85&86. శ్రీనగర్. రామాటాకీస్ జంక్షన్. విశాఖపట్నం – 530 013. ఈ దిగువ షెడ్యూలు ఆస్థి నేను శ్రీమతి లొడగల సన్యాసమ్మ (ఉరఫ్) బొన్నులమ్మ. W/o. (లేటు) లొడగల రాముడు మరియు ఇతరుల నుండి డాక్యుమెంటు నెం.2901/2014. సర్వే నెం.13-3 లో విస్తీర్ణం 363 చ.గజములను మరియు డాక్యుమెంటు నెం.2902/2014. సర్వే నెం.13-3 లో విస్తీర్ణం 363 చ.గజములను కొనుగోలుచేసి యున్నాను. మా కార్యాలయపు సిబ్బంది యగు దాసరి శ్రీనివాసరావు. S/o. (లేటు) సన్యాసిరావు. సదరు ఒరిజినల్ డాక్యుమెంట్లను రామాటాకీస్ మా యొక్క ఆఫీస్ నుండి MVP కాలనీలో గల మా బ్రాంచ్ ఆఫీసకు వెళ్ళు మార్గంలో సదరు ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోగొట్టుకున్నాడు. కావున సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ ఎవరికైననూ దొరికిన ఎడల ఈ క్రింది అడ్రస్‌ను సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

ఆస్థి షెడ్యూల్డ్

విజయనగరం జిల్లా, మోదవలస రెవెన్యూ గ్రామం & పంచాయితీలో చేరిన డెంకాడ మండలం. భోగాపురం సబ్‌రిజిస్ట్రార్ ఇలాకా. సర్వే నంబరు.13-3. విస్తీర్ణం 726 చ.గజములు లేదా 607.02 చ.మీటర్లు.

తూర్పు : పెరివెల జగన్నాధరావు గారికి ఇదివరలో క్రయపరిచిన ఇందలి మిగులు జిరాయితీ మెట్టు భూమి.
దక్షిణం : బొట్ట అప్పన్న మరియు పైడయ్య వగైరాల జిరాయితీ మెట్టు భూమి
పడమర : లొడగల అప్పలస్వామి వగైరాల తాటిపెండు జిరాయితీ మెట్టు భూమి
ఉత్తరం : గొర్జ మరియు 20 అడుగుల వెడల్పు గల రాస్తా.

భూమాత రియల్ ఎస్టేట్స్ & డెవలపర్స్ తరపున
మేనేజింగ్ డైరక్టర్, తాళ్ళూరి పూర్ణచంద్రరావు
S/o. (లేటు) నరసింహరావు.
డోర్ నం.48-14-85&86. శ్రీనగర్. రామాటాకీస్ జంక్షన్.
విశాఖపట్నం. మొబైల్ నం.77997 12205

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
మంగళవారం, 6 ఆగస్టు, 2024







# శభాష్... లోకేష్

## విద్యార్థి చదువుకు ఆర్థిక సహాయం -అభినందించిన స్పీకర్ అయ్యన్న



విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

బాగా చదువుకుని ఐఐటీ లక్నోలో సీటు తెచ్చుకుని 4లక్షలు ఫీజు కట్టలేని నిస్సహాయ స్థితిలో ఉన్న విద్యార్థికి మంత్రి నారా లోకేష్ ఆర్థిక సహాయం అందించడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తణుకు నియోజకవర్గం అత్తిలి గ్రామానికి చెందిన బసవమ్మ అనే విద్యార్థి చిన్నప్పటి నుంచి చదవులో ఫస్ట్ బాగా చదువుకుని కుటుంబానికి ఆర్థికంగా సపోర్ట్ ఇవ్వాలనే కసితో చదివి మిగతా 6లో

### గంటాతో

# టీడీపీ ఇన్‌చార్జి సత్య భేటీ




స్థాయి సంఘం, ఎమ్మెల్సీ ఎన్నికలపై చర్చ

6లో

### వీఎంఆర్‌డిఏ

# ఆదాయానికి గండి...!

- కైలాసగిరి పర్యాటక ప్రాంతం కొందరికి అక్రమ అర్జన అడ్డా
- అసాంఘిక కార్యకలాపాలకు దర్జా కేంద్రమూ ఇదే..
- ఓ పక్క జీతాలు .. మరో పక్క పక్కదారి ఆదాయాలు
- తనిఖీలు చేసేదెవరు... బాధ్యులు భయపడేదెవరికి?
- అడ్డులేని అక్రమార్కులతోనే గబ్బు కొడుతున్న ప్రతిష్ట




8లో



### జాతీయ స్థాయి పారా అథ్లెట్ విజేతలకు

# జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్ అభినందన

విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

బెంగుళూరు కంఠీరావ స్టేడియం వేదికగా జూలై 15 నుచి 17వరకు జరిగిన జాతీయ స్థాయి జూనియర్ సబ్ జూనియర్ పారా అథ్లెటిక్స్ చాంఫియన్షిప్ 2024లో గెలుపొందిన పారా అథ్లెటింక్స్ క్రీడాకారులను జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్ సోమవారం అబినందించారు. బెంగళూరు వేదికగా జరిగిన ఈ ఛాంపియన్షిప్‌లో విశాఖపట్నం జిల్లాకు చెందిన క్రీడాకారులు కె.తేజ, లాంగ్ జంప్‌లో బంగారు పతకం వంద మీటరసలో రజత పతకం ఎం.సాయినిఖిల్ గౌతమ్ 1500మీటర్స్‌లో కాంస్య పతకం జి.సూర్య రోహిత్ వంద మీటర్స్‌లో కాంస్య పతకం, 400మీటర్స్‌లో కాంస్య పతకం బి.లక్ష్మణ వంద మీటర్స్ రంజతం 400మీటర్స్‌లో బంగారు పతకం, కె.గౌతమ్, 400మీటర్స్ రజతం లాంగ్ జంప్‌లో బంగారు పతకాలు సాదించారు ఈక్రీడకారులను జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని విశాఖ జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా కోచ్ గిరిష్, పారాస్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ వి.రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సంక్షేమమే ధ్యేయం

### ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

మహారాణిపేటలో సంపూర్ణ వికలాంగుల సేవా సంస్థను దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా వికలాంగులు స్వయం కృషితో తయారు చేస్తున్న ఆహార వస్తువులు బొమ్మలు నేత, వస్తువులను స్వయంగా పరిశీలించారు వికలాంగులు తయారు చేస్తున్న వస్తువుల వివరాలు సహాయ సహారాలు గురించి నిర్వాహకులను అడిగి తెలుసు కున్నారు. ఈసందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఆదేవిధంగా ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుం దని తెలిపారు. పలువురు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అప్పడాల మిషిన్ ను ప్రారంభిం చారు. వికలాంగుల తయారు చేస్తున్న ఆహార సామాగ్రిని ప్రభుత్వం పాఠశాలల్లో వినియోగించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వికలాగులు తయారు చేసిన వస్తువులు ఆహార సామాగ్రి మంచి నాణ్యతను కలిగి ఉన్నాయని వారిని అభినందించి పళ్ళను అందజేశారు. కార్యక్రమంలో విన్నకోట రమణమూర్తి, రాజేశ్వరి స్థానిక జనసేన, టీడీపీ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

### కృష్ణమహంతి

# చెరువుకు రక్షణ చర్యలు..

- వార్తకు స్పందించిన గాజువాక మండల రెవెన్యూ యంత్రాంగం
- హర్షం వ్యక్తం చేసిన స్థానికులు



వార్త ప్రభావం

6లో

### త్వరితగతిన ..

# కాలనీ పనులు పూర్తి చేయాలి

## ఇసుక, నీటి కొరత లేకుండా చర్యలు -అధికారులకు కలెక్టర్ ఆదేశాలు



6లో

### కొండవాలు ప్రాంతాలలో

# పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచండి

విశాఖపట్నం , ఆగస్టు 5, ప్రభాతవార్త

కొంవడాలు ప్రాంతాలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలని జీవీఎంసీ కమిష నర్ పి.సంపత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-5 నందు 45, 47,53 వార్డుల పరిధిలోని వైఎస్సార్ నగర్ ఎఫ్‌సిఐ గోడౌన్ సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌లను కప్పరాడ పరసర ప్రాం తాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వైఎస్సార్ ఎఫ్‌సిఐ గోడౌన్ పరిధిలో ఉన్న అన్న క్యాంటీన్ పనులను పరిశీలించి పను లను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసికురావాలని అన్ని అన్న క్యాం టీన్లలో డ్రైనేజ్ సిస్టమ్ క్రమపద్ధతిలో మురుగు నీరు సాఫీగా పోయే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. తదుపరి కప్పరాడలోని కొండవాలు ప్రాంతాల లోని కాలవులు రోడ్లతో పాటు పారిశుధ్యం పనులను పరిశీలించి మరింత పారిశుధ్యాన్ని మెరుగుపరడాలని అధికారులను ఆదేశించారు. కొండవాలు ప్రాంతాలలో దుకాణదారులు వీధి వ్యాపారులుకాలువల లో వ్యర్థాలు వేయకుండా వారికి అవగాహన కల్పించాలని పూర్తిగా పాడైన మరామత్తుకు గురైన కాలువలకు మిగతా 6లో



జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్

# స్థానిక ఎమ్మెల్సీగా గెలిపించండి

## వైసీపీ అభ్యర్థి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ

విశాఖపట్నం జనవరి 2, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ స్థానిక ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విజ్ఞ ప్తి చేశారు. సోమవారం స్థానిక వైసిపి కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అధ్యక్షతన పార్టీ నాయకులకు స్థానిక సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి తనపై ఎంతో నమ్మకంతో ఉమ్మడి విశాఖ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తన పేరు ఖరారు చేశారన్నారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ఐక్యమత్యంతో నిలచి తనకు ఓటు వేసి గెలిపించాలని మిగతా 6లో



# ఇది మాకు.. అది మీకు..



6లో

దేవాదాయశాఖ భూములపై పెదవి విప్పని వైసీపీ -అధికార, ప్రతిపక్షాల తీరుపై విస్మయం

## పాడేరులో కదం తొక్కిన కార్మికులు

పాడేరు,ఆగస్టు 5,ప్రభాతవార్త:



రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు అవుతున్నా ఈ తరుణంలో పెద్ద ఎత్తున స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం వెలుగు వివో ఏలు ఫీల్డ్ అసిస్టెంట్లను రాష్ట్రవ్యాప్తంగా తొలగింపులకు గురి చేస్తున్నారని, సిఐటియు అల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాడేరు పట్టణంలో కార్మికులు కదం తొక్కారు. జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టారు, ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ కార్మికులు ఏ ప్రభుత్వానికి బానిసలు కాదని ప్రభుత్వం ఇచ్చిన ఏ పనైనా కష్టమైనా ఇష్టపడి తక్కువ జీతాలతో పని చేస్తున్నారని కార్మికులకు రక్షణగా ఉండవలసిన ప్రభుత్వం ఇటువంటి తొలిగింపులకు పాల్పడితే కార్మికులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. కార్మికులు తప్పు చేస్తే ప్రాథమిక విచారణ జరిపి మొదటి తప్పుగా క్షమించి విడిచిపెడతారు తప్ప ఎటువంటి విచారణ చేపట్టకుండా నిర్ధాక్షణంగా తీసేయడం అంటే కార్మికులకు ఉరితాడు బిగించినట్టేనని అన్నారు. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలంలో ఒక అంగన్వాడి టీచర్ ఉద్యోగానికి 90 వేలకు వేలంపాట ఎవరైనా పాడుకోవచ్చని పనిచేస్తున్న టీచర్ కూడా వేలంపాటలో పాల్గొవాలని వేలంపాట నిర్వహించడం అంటే అర్థమేంటని అన్నారు. సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు పోతురాజు మాట్లాడుతూ ప్రభుత్వ మారిన తర్వాత రాజకీయంగా వేధింపులకు పనిచేస్తున్న కార్మికులకు గురి చేస్తున్నారన్నారు. వెలుగు వివోఏల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భాను రాజ్ కుమార్ మాట్లాడుతూ కాల పరిమితి సర్కులర్ ను రద్దు చేయాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ ఒకరిని కల్పించాలని కోరారు. సిఐటియు పీఎంఆర్సి కార్యాలయం నుంచి ర్యాలీగా కలెక్టరేట్ ఆఫీస్ వరకు వెళ్లి అక్కడ ధర్నా నిర్వహించారు. కలెక్టర్ లేకపోవడంతో సంబంధించి రెవెన్యూ అధికారి వారికి సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేశారు. అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం కార్మికులు వెలుగు వివో ఏలు జాతీయ ఉపాధి పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు సుమారు 400 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే శంకర్రావు జి సత్యనారాయణ సోమలింగం రవి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా నాయకులు ఉప్పాటి కోటేశ్వరరావు , పాంగి కృష్ణారావు మజ్జి సురేష్ కుమార్, ఆశా వర్కర్ల సంఘం జిల్లా నాయకులు దాసమ్మ, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు రాములమ్మ పూర్ణిమ, మధ్యాహ్నం భోజనం కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మి మినుముల జ్యోతి, రైతు మిత్ర సంఘం నుంచి వై యేసురత్నం మరియు పెద్ద ఎత్తున కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## వీఎమ్మార్డీయే ఆదాయానికి గండి ..!

(విశాఖపట్నం – ప్రభాత వార్త):

ప్రపంచం ఏ మూల నుండి విశాఖ వచ్చినా విజిట్ చేసి వెళ్ళే ముఖ్య ప్రాంతం కైలాశగిరి అక్రమార్కుల వలన గబ్బు పట్టేసింది. అంత పెద్ద కొండ (గిరి) పైకి వెళ్ళిన ఎవ్వరైనా అక్కడి నుండి కనిపించే ప్రకృతి అందాలకు ఫిదా అయిపోక తప్పదు. ఎంత పెద్ద అధికారి, ఎంత పెద్ద హూదాపరులు ఇక్కడికి వచ్చినా పులకింతల ఆహ్లాదాన్ని ఫోటోలు వీడియోలు తీసుకుని మురిపాల ముచ్చటగా మలచుకుని వెళ్లి పోవాల్సిందే తప్పా రోజుల తరబడి కైలాస గిరిపై ఉండే ఛాన్స్ లేదు. ఇదే కొందరు అక్రమార్కులకు వరంగా మారింది. ఓ పక్క 3/4 పదుల వేళల్లో జీతాలు విఎంఆర్డిఎ నుండి నెల నెలా పొందుతూ ఎన్ని విధాలుగా కైలాస గిరిని ఉపయోగించుకుని అడ్డంగా ఆదాయం పొందొచ్చునో అన్ని విధాలుగా దోచేసుకుం టున్న దర్జా బాబుల అక్రమ ఆర్జన లెక్క తీస్తే కమిషనర్ జీతాన్ని కూడా మించిపోవడం గమనార్హం. పేకాట, మద్యం, శృంగార కార్యకలాపాలు, అశ్లీల విన్యాసాలకు.. ఇలా ఒక్కో దానికీ ఒక్కో రేట్ వసూలు చేసేడుకుంటూ ఒక వేళ పొరపాటున ఎప్పుడైనా పై అధికారి వస్తె మస్కా కొట్టీ., వారిని ప్రసన్నం చేసుకుని ఏమీ తెలీని శుద్ధ అమాయక వ్యక్తుల్లా డ్రామాలు అడేసి ప్రసన్నం చేసుకుని మరింత రెచ్చిపోయి విశృంఖలంగా కైలాస గిరిని వాడేసుకునేలా అదనపు అనుజ్ఞలు, ఆదేశాలు పవర్ పొందేసే లౌక్యం తో బలీయంగా మారిపోయిన వీరిని ఇక్కడి నుండి కదల్చటం ఇవన్నీ తెలిసినా ఎవ్వరితరమూ కావడం లేదు అంటే వీరి దర్జా లైఫ్ రేంజ్ అర్థం అయిపోతుంది. ఇక్కడికి వచ్చే పర్యాటకులకు కూడ తప్పని బెదిరింపులూ రుసుము జులుంలు దౌర్జన్యాలు పడినా నోరుతో పాటూ అన్నీ మూసుకుని వచ్చిన దారిన వెళ్ళక తప్పడం లేదని వాపోయే ఇక్కడి అడ్డగోలు అకృత్యాలు తీరని వీడని ఆగడాల అన్యాయాలు తెలిసిన ఎవ్వరూ ఏమీ చేయలేని దౌర్భాగ్యం అని తిట్టుకోవడమే మిగిలింది.

**దోచుకున్నోడికి దోచుకున్నంత :**

విఎంఆర్డిఏ పరిధిలో విశాఖలో ఉన్న మూడు ప్రధానమైన పార్కులయిన విఎంఆర్డిఏ పార్క్, సెంట్రల్ పార్క్, కైలాసగిరి, ఈ మూడింటిలో ఉద్యోగులు ఎప్పటికప్పుడు జంబ్లింగ్ విధానంలో మారుతూ ఉంటే ఎటువంటి ఇబ్బందులు ఉండేవి కాదు. కానీ అలా కాకుండా ఒకే చోట ఉద్యోగం చేస్తూ స్థానికంగా లొసుగులు తెలుసుకొని అక్రమంగా ఆదాయాన్ని సమకూర్చుంటున్నారనే ఆరోపణలకు బలం చేకూరుస్తూ, విధిల్లో నిర్లక్ష్యం వహిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ పర్యాటకులకు చుక్కలు చూపిస్తున్నారు. విఎంఆర్డిఏ పార్కులో మద్యం తాగినందుకు ప్రత్యేక అనుమతులట! ఫోటో సెషన్ కంటూ ప్రత్యేక అనుమతులు ఇస్తూ! తమ జేబులు నింపుకుంటూ వీఎంఆర్డీఏ ఉద్యోగులు కాలం వెళ్లదీస్తున్నారని సమాచారం.

**ఆ అధికారిని ప్రసన్నం చేసుకొనే చాలు :**

ఫోటోషూట్ కి ప్రత్యేకంగా రుసుం చెల్లించి వెళ్ళాలి...కాని కైలాసగిరి, తెన్నేటి పార్కు ల్లో ఆ అధికారిని ప్రసన్నం చేసుకొని వారి జేబులో కొంత తాంబులం ఇస్తే ఇంకేముంది...రోజుల తరబడి షూట్లు చేసుకుంటున్నారు... దీంతో ప్రభుత్వ ఆదాయానికి లక్షల్లో నష్టం వస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు... మరోపక్క కైలాసగిరి లాంటి ప్రాంతాల్లో ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో నుంచి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న టాయ్ ట్రైన్ దర్శన్ ను గాలికి వదిలేసారు... ఎంతలా అంటే వేలాది రూపాయల జీతం తీసుకుంటున్న ఓ విశ్రాంత ఉద్యోగి నిత్యం మొబైల్ లో పేకాడుకుంటూ కనీసం పర్యాటకుల అవసరాలకు అనుగుణంగా ట్రైన్ నిర్వహణ జరగడం లేదన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి..నిత్యం అక్కడే ఉండి పర్యవేక్షించాల్సిన ఓ అధికారి ఇటు ఆర్థికంగాను, అటు ఉద్యోగరీత్యా తన కిందిస్థాయి సిబ్బంది నీ గాలికి వదిలేసారని విమర్శలు వస్తున్నాయి. అయితే ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకొంటున్నట్టు తెలుస్తుంది..

**అనుమతులు లేకుండా ఫొటో షూట్స్**

విపరీతంగా పెరుగుతున్న సోషల్ మీడియాలో భాగంగా షూట్ లంటూ కొన్ని వందల మంది షూట్ లు నిర్వహించేందుకు పార్కులకు వస్తున్నారు అయితే విఎంఆర్డిఏ పార్కుల్లో అధికారికంగా ఎటువంటి షూట్లు అవుతున్నట్టు టికెట్లు తెగుతున్న దాఖలలో లేవని అధికారుల లెక్కలు చెబుతున్నాయి... అయితే ఈ షూటింగ్ లు అవుతున్న డబ్బులు ఎక్కడికి వెళ్తున్నట్టు! ఇన్ని తప్పులు మీద తప్పులు జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నప్పటికీ సదరు అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోలేకపోతున్నారు! ఈ విషయంలో పై అధికారులు కూడా వాటా ఉందా! అంటూ పలువురు చర్చించుకోవడం కోస మెరుపు. ఇన్ని ఆరోపణలు బలంగా వినిపిస్తున్న అధికారులు సరైన చర్యలు ఎందుకు తీసుకోలేకపోతున్నారాణి ప్రజలు విమర్శిస్తున్నారు .. ...ప్రభుత్వపరంగా పై అధికారులు అన్ని రకాల సదుపాయాలు పర్యాటకులకు సమకూర్చినప్పటికీ ఆ సదుపాయాలను ఉద్యోగులు సాఫీగా వినియోగించుకుంటూ పర్యాటకులకు చుక్కలు చూపిస్తూ, విఎంఆర్డిఏ ఆదాయానికి గండి కొడుతున్నారని పై అంశాల ద్వారా అర్థం అవుతోంది... ఇటువంటి విషయాలపై నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ విశ్వనాథన్ విచారించి అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్న ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి లేకుండా అబాసపాలు కాకుండా మంచి నిర్ణయం తీసుకోగలరని పర్యాటకులు కోరుతున్నారు సదరు ఉద్యోగులపై ఎన్ని విమర్శలు వస్తున్నా వారి పై అధికారులు మాత్రం చర్యలు తీసుకుంటామని చెప్తున్నారు. కానీ ఎటువంటి చర్యలకు ముందుకు రాకపోవడానికి కారణం అమ్యమ్యాలే అంటూ పెద్ద ఎత్తున విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

## గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల పరిశీలన

ఆనందపురం, ఆగస్టు5, ప్రభాతవార్త:

గ్రామ పంచాయితీలలో అమలు పరచబోయే అభి వృద్ధి కార్యక్రమాలపై రూపొందించిన ప్రణాళికల వివరాలను రాష్ట్ర అధికారులు సోమవారం పెద్ది పాలెం పంచాయతీ కార్యాలయంలో పరిశీలించారు. జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రతినిధి నాగరాజు కార్యాలయాన్ని సందర్శించారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.రాజేష్, ఎంపీడీవో ఎన్. అప్పలనాయుడు, మండల జేఈ బట్టు వేంకటేశ్వర రావు, పెద్దిపాలెం వెల్లంకి కార్యదర్శులు నగేష్, శ్రీరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి రామ్మోహన్ దృష్టికి షిప్‌యార్డు కార్మికుల సమస్యలు

గాజువాక,ఆగస్టు 5,ప్రభాతవార్త:



శ్రీకాకుళం ఎంపి ,కేంద్ర సివిల్ ఏవియేషన్ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడును హిందుస్థాన్ షిప్‌యార్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టిఎన్‌టియుసి )నాయకులు, సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. షిప్ యార్డ్ పర్మనెంట్ ,ఎల్ అండ్ సిరీస్ ఎంప్లాయిస్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చి, ఒకసారి హిందూస్థాన్ షిప్ యార్డ్ ను సందర్శించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి రాంమోహన్ నాయుడు త్వరలోనే షిప్ యార్డు ను సందర్శించి షిప్ యార్డ్ ఎంప్లాయిస్ సమస్యలను ఏపీ సి ఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తానని,సంబంధిత కేంద్ర మంత్రివర్గ సభ్యులతో,సెక్రటేరియస్ తో మాట్లాడి చాలా సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న సమస్యలకు పరిష్కార మార్గం లభించే విధంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. మంత్రి ని కలిసినవారిలో జిల్లా టి ఎన్ టి యు సి ప్రెసిడెంట్ నక్కా లక్ష్మణరావు,వైస్ ప్రెసిడెంట్ మాడిస రమణమూర్తి,మాజీ హెచ్.ఎస్.ఎల్ ఆఫీసర్ బండారు జ్ఞానేశ్వర్ రావు ఉన్నారు.

## ధర్మసాగరంలో పొలంబడి కార్యక్రమం

నర్సీపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త:



నర్సీపట్నం మండలం ధర్మసాగరం గ్రామంలో సోమవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. అసిస్టెంట్ డైరెక్టర్ టీ. శ్రీదేవి మాట్లాడుతూ పొలంబడిలో 30 మంది రైతులకు 14 వారాల పాటు శిక్షణ ఇస్తామని, వరి పంట నాట్లు వేసినది మొదలుకొని కోత కోసే దశ వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. మాకవరపాలెం వ్యవసాయాధికారి చిరంజీవి మాట్లాడుతూ ఈ ఏడాది ఐఎన్జి జీఏపీ సర్టిఫికెట్ పొలంబడి నిర్వహిస్తున్నామని, దీని వలన రైతులకు మంచి లాభం వస్తుందన్నారు. ఈ సర్టిఫికెట్ ఉండడం వలన ధాన్యం ఎక్కువ రేటుకి అమ్మకం చేసుకోవచ్చునని తెలిపారు. ఏడిఏ డిఆర్సి పి.శ్రీదర్ రావు మాట్లాడుతూ పొలంబడిలో 14 వారాలలో విత్తన శుద్ధి, విత్తన మొలక శాతం, మట్టి నమూనాల సేకరణ, నారుమడి యాజమాన్యం, ప్రధాన పొలం తయారీ, ఎరువుల యాజమాన్యం, కలుపు యాజమాన్యం, నీటి యాజమాన్యం పంటపై వచ్చు తెగుళ్ల యాజమాన్యం, వరిలో వచ్చు పురుగుల యాజమాన్యం గురించి ఈ 14 వారాలలో శిక్షణ ఉంటుందన్నారు. మండల వ్యవసాయాధికారి డి. అప్పారావు మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం నాణ్యమైన దిగుబడి సాధించడం, తన పొలములో తానే శాస్త్రవేత్త గా తయారు చేయడం, పంటలో మిత్ర పురుగులను, శత్రు పురుగులను గుర్తించడం, క్రమం తప్పకుండా వారం వారం చేనును పరిశీలించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి విజేత, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## భీమిలి, కాపులుప్పాడ డంపింగ్ యార్డులను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



(విశాఖపట్నం – ప్రభాత వార్త)

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ పి.సంపత్ కుమార్ భీమిలి జోన్ డంపింగ్ యార్డ్, కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ బయోమైనింగ్ ప్లాంటును ను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భీమిలి డంపింగ్ యార్డ్‌లో ముందుగా గార్బేజ్ క్లోజ్డ్ కంప్రెషన్ మిషన్ పనితీరును పరిశీలించి, భీమిలి డంపింగ్ యార్డ్ వద్ద వర్మీ కంపోస్ట్, విండ్రోస్ కంపోస్ట్ కేంద్రాలను సందర్శించి వర్మీ కంపోస్ట్ కేంద్రంలో పలు పైపులను మార్చాలని జోనల్ కమిషనర్ కు ఆదేశించారు. అనంతరం రాసా ఇన్ఫ్రా సంస్థ తయారుచేసిన మొబైల్ కాంపాక్టర్ బిన్ పనితీరును పరిశీలించిన కమిషనర్ క్లాప్ వాహనాల ద్వారా వచ్చిన వ్యర్థాలను నేరుగా మొబైల్ కాంపాక్టర్ బిన్ లో వేసే పద్ధతిని పరిశీలించి, నగరంలో వ్యర్థాల తరలింపుకు వీలుగా ఈ మొబైల్ కాంపాక్టర్ బిన్ ను సవరించాలని పర్యవేక్షక ఇంజినీరు (మెకానికల్) కృష్ణరావుకు పలు సూచనలు చేశారు. తదుపరి తగరపువలస వద్ద జరుగుచున్న అన్న క్యాంటీన్ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, భీమిలి జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మికి కమిషనర్ ఆదేశించారు .అనంతరం కాపులప్పాడ డంపింగ్ యార్డ్ నందు జరుగుచున్న బయో మైనింగ్ ప్లాంట్ ను పరిశీలించిన అనంతరం జిగ్మా సంస్థ ప్రతినిధులతో మాట్లాడుతూ ప్లాంట్ నందు లెగసి వేస్ట్ ఎక్కువగా ఉందని త్వరగా లెగిసి వేస్ట్ తగ్గిస్తూ సమస్యను పరిష్కరించినట్లయితే, 2024 స్వచ్ఛ సర్వేక్షన్ లో గార్బేజ్ ఫ్రీ సిటీ ర్యాంకింగ్ నందు సెవెన్ స్టార్ రేటింగ్ జీవీఎంసీకి దక్కడం ద్వారా ఉత్తమ ర్యాంకును విశాఖపట్నం దక్కించుకుంటుందని వారికి తెలిపారు. ఇండోర్ సిటీకి లెగసీ వేస్ట్ లేనందున స్వచ్ఛ సర్వేక్షన్ లో వరుసగా ప్రథమ స్థానం లభిస్తుందని, విశాఖ నగరంలో కూడా లెగసి వేస్ట్ పూర్తిగా లేకుండా చేసినట్లయితే ప్రథమ స్థానం విశాఖ నగరానికి దక్కుతుందని ఆ దిశగా సంస్థ ప్రతినిధులు దృష్టి సారించేటట్లు త్వరితగతిన లెగసీ వేస్ట్ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీరు మెకానికల్ కృష్ణారావుకు కమిషనర్ ఆదేశించారు. పర్యటనలో చీఫ్ ఇంజనీర్ వినయ్ కుమార్, రెండవ జోనల్ కమిషనర్ శైలజ వల్లి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఇ ఇ మెకానికల్ దిలీప్, సహాయ వైద్యాధికారి డాక్టర్ ఎన్. కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ఏ బి సి డి లుగా వర్గీకరించిన ఎస్ సి వర్గీకరణను వెంటనే రద్దు చేయాలి

## అరకులోయ మాలమహానాడు కమిటీ సభ్యులు ర్యాలీ

అరకులోయ, ఆగస్టు 5, ప్రభాతవార్త :

అరకలోయలో సోమవారం ఏ బి సి డి లుగా వర్గీకరించిన ఏసీ వర్గీకరణను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మాల మహానాడు కమిటీ సభ్యులు అడ్వకేట్ రత్నరాజు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కు పూలమాలవేసి తమ నిరసనలు తెలియజేశారు. అలాగే ర్యాలీ నిర్వహించి నినదించారు. ఆయా కార్యక్రమాల్లో మాల మహానాడు కమిటీ సభ్యులు అడ్వకేట్ రత్న రాజు,, లెనిన్ రాజు, చందర్రావు టీచర్ రిటైర్డ్, తిరుగుల చంద్రరావు, తిరుగుల సతీష్ కుమార్,ఎన్ అర్జున్ రావు, ఎం. చంద్రశేఖర్ ప్రసాద్, కె రవికుమార్, మోజేష్, డి రాజేంద్రప్రసాద్, డి లక్ష్మణ్, చందర్రావు జిసిసి, కిరణ్ (ఆటో డ్రైవర్), పైడి రాజు, రాజు, ఎం. శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## బొర్రా గుహలను కాపాడండి

### కేంద్రమంత్రిని కలిసిన అరుకు ఎంపీ తనూజారాణి

అరకులోయ, ఆగస్టు 5, ప్రభాత వార్త :



అరకలోయ నియోజకవర్గ అనంతగిరి మండలంలో సహజ సిద్ధంగా ఏర్పడిన బొర్రా గుహలను కాపాడాలంటు, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవును సోమవారం అరకు ఎంపీ గుమ్మ తనుజరాణి పార్లమెంట్లులో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. బొర్రాగుహలు పై నుంచి రెండో రైల్వే లైన్ వేసేందుకు, రైల్వే శాఖ సన్నాహాలు చేస్తుందని, దింతో బొర్రాగుహలుకు పెనూ ప్రమాదం పొంచి ఉందని కేంద్ర రైల్వే శాఖ మంత్రికి తెలియజేసినట్లు సోమవారం ఫోన్లో విలేకరులకు ఎంపీ చెప్పారు. ఇప్పటికే గుహలు పై నుంచి మొదటి లైన్ ఉందని, ఇప్పుడు రెండో లైన్ వెయ్యడంతో చరిత్ర కలిగిన గుహలను కోల్పోతామని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. దేశంలోని ప్రముఖ పర్యాటక కేంద్రంగా బొర్రాగుహలకు మంచి గుర్తింపు పొంది, ఎంతో ప్రఖ్యాత గాంచిందని, అలాగే ప్రముఖులు సైతం గుహలు అందాలకు మంత్రముగ్దులైనట్లుగా వివరించామని, సహజ సిద్ధంగా ఏర్పడిన గుహలు కూలిపోతే గిరిజనులు మనుగడకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. గుహలపైనే సుమారు వెయ్యి కుటుంబాలు గిరిజనులు ఆధారపడి జీవిస్తున్నారని, విన్నవించామని, గుహలు పై నుంచి రెండో లైన్ వేసే ఆలోచన విరమించుకొని, 40 మీట్లర్ దూరంగా రెండో లైన్ వేసేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసినట్లు ఎంపీ తెలిపారు. దీనిపై స్పందించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్వే శాఖ జనరల్ మేనేజర్ తో ఫోన్ మాట్లాడారని, ముందుగా సమస్యను తెలుసుకొన్నరన్నారు. గుహలు పై నుంచి రెండో లైన్ మార్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. అరకు ఎంపీ వెంట, సహచర ఎంపీలు మిధున్ రెడ్డి, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి సంరక్షించాలి



ప్రిన్సిపల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్

అరకలోయ, ఆగస్టు 5, ప్రభాత వార్త :

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సోమవారం కళాశాల కు చెందిన జాతీయ సేవ పథకం మరియు బోటనీ విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా కళాశాల ప్రాంగణంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్, అధ్యాపకులు కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మొక్కలును నాటి రక్షించాలి అన్నారు. బోటనీ అధ్యాపకులు బి లచ్చన్న మాట్లాడుతూ విద్యార్థులు విరివిగా మొక్కలు నాటాలి అన్నారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు పీ నాగబాబు, వై విజయలక్ష్మి, ఎం అనిత కుమారి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాలలో పుష్ప జాతుల మొక్కలు నాటామన్నారు. ప్రతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ దీనిలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమం లో ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్, పి సుందరి రాణి, ఎస్ రాజు, వి కామేశ్వరరావు, ఎస్ అప్పారావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.


## స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాల సమావేశం

పాడేరు, ఆగస్టు 5,ప్రభాతవార్త



పాడేరు నియోజకవర్గ స్థాయి స్థానిక ఎంపీపీ లు ఎంపీటీసీ లతో పాడేరు వి ఆర్ ఫంక్షన్ హాలులో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి చిన్నాశ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలను ఉద్దేశించి చైర్మన్ మజ్జి చిన్నశ్రీను, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాసవిశ్వేశ్వర రాజు, మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించారనీ కావున ప్రతి ఒక్క జెడ్పీటీసీ లు ఎంపీటీసీలు అందరు కలిసికట్టుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బొత్స ను గెలిపించుకోవాలని అకావునా ప్రతి ఒక్క ఓటు ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎమ్మెల్సీ డా.కుంభ రవిబాబు అల్లూరి జిల్లా వైసిపి అధ్యక్షురాలు, మాజీ శాసన సభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ,అరకు మాజీ పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి,శివప్రసాద్,నియోజక వర్గంలో ఉన్న ఐదు మండలాల జడ్పిటిసి లు,ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు,మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.అంతకు ముందు చైర్మన్ చిన్నశ్రీనుకు ఎమ్మెల్యే పూలబోకెను అందజేసి ఘనంగా సత్కరించారు.

## ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ



అరకులోయ, ఆగస్టు 5, ప్రభాత వార్త :

అకలోయ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్న పాఠ్యపుస్తకాలను డి ఐ ఈ ఓ కే అప్పల రాము, కళాశాల ప్రిన్సిపల్ కే పార్వతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కాగా పాఠ్యపుస్తకాలతో పాటు, నోట్ పుస్తకాలను కూడా విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కే పార్వతీ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న పాఠ్య పుస్తకాలను, నోట్ పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాలకు చెందిన అధ్యాపకులు, వార్డెన్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల డ్యూటీ సర్టిఫికెట్లు ఇప్పించాలని వినతి

నర్సీపట్నం, ఆగస్టు 5:ప్రభాతవార్త:



ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఎన్నికల డ్యూటీ సర్టిఫికేట్ ఇప్పించాలని యూటీఎఫ్ జిల్లా సహ అధ్యక్షులు పీ. గాయత్రి కోరారు. ఈ మేరకు నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో యూటీఎఫ్ నర్సీపట్నం డివిజన్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. 2024 ఎన్నికల విధుల నిర్వహణ కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు మే 12, 13, 14 తేదీల్లో ఉపాధ్యాయులు ఎన్నికల విధుల్లో పాల్గనడం జరిగిందన్నారు. అయితే ఎన్నికల డ్యూటీ సర్టిఫికేట్ మండల తహశీల్దార్ ద్వారా ఇప్పించాల్సి ఉన్నా ఇంకా ఇవ్వలేదన్నారు. తక్షణమే వీటిని అందించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో నర్సీపట్నం డివిజన్ నాయకులు చిట్టయ్య, నర్సీపట్నం మండల కన్వీనర్ సాంబమూర్తి, గొలుగొండ మండల ప్రధాన కార్యదర్శి శోభన్, తదితరులు పాల్గొన్నారు.

## నాటకరంగంలో వినూత్న ప్రయోగం

నక్కపల్లి, ప్రభాతవార్త, ఆగష్టు 5:



శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని సాంఘిక రంగంలో వినూత్న ప్రయోగం చేపట్టినట్లు ద్విశత నాటక దర్శకుడు కొప్పిశెట్టి సత్య శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఉదయం తిమ్మాపురం శివారు కోనవానిపాలెం గ్రామంలో గ్రామ నాయకుడు కోన అప్పల రాజు నేతృత్వంలో శ్రీకృష్ణ జన్మాష్టమికి గ్రామంలోని అందరూ విద్యార్థినులచే లక్ష్మణ గీత సాంఘిక నాటకం రిహార్సల్స్‌ను, మునగపాక గ్రామానికి చెందిన నాటక రచయిత దాడి జగన్నాథరావు, గ్రామపెద్దల సమక్షంలో ప్రదర్శించారు. విద్యార్థినులంతా పదిహేను నుండి ఇరవై రెండు సంవత్సరాలలోపు వారు కావడం పన్నెండు మంది విద్యార్థినులతో సాంఘిక నాటకం ప్రదర్శనకు సిద్ధం కావడం నాటకరంగ చరిత్రలో ఈ ప్రాంతంలో మొదటి ప్రయోగంగా రచయిత జగన్నాథరావు అభివర్ణించారు. నాటకం తిలకించేందుకు రాష్ట్ర హోం మంత్రి వం గలపూడి అనిత ముఖ్య అతిథిగా రానున్నందున ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామ నాయకుడు అప్పలరాజు తెలిపారు. నాటకం విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరు సహకరించాలని పెద్దలు వంగలపూడి గోవిందరావు, మామిడి నాగరాజు, కోన దుర్గాప్రసాద్, కోన రాజేష్ , నటులు ముత్తా గోవిందరావు, నాగం వాసు, తదితరులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం

నక్కపల్లి, ప్రభాతవార్త:

మిషన్ వందరోజుల కార్యక్రమాలలో భాగంగా సోమవారం సీతంపాలెంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాలతోనే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారంటూ అంగన్వాడీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది కార్యక్రమాన్ని చేపట్టారు. భోదన విరామం సమయంలో హాజరైన ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్. ఆచార్యులు మాట్లాడుతూ పోషకవిలువలు తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలను వారికి వివరించారు. బ్యూలారాణి, ఏఎన్ఎం ఆదిలక్ష్మి, సత్యవతి, అంగన్వాడీ సిబ్బంది లక్ష్మి, ఆమ్మాజీ, గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు.

**బుచ్చిరాజుపేట గ్రామంలో**

మిషన్ వందరోజుల కార్యక్రమాలలో భాగంగా సోమవారం బుచ్చిరాజుపేటలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్త పి. రమణమ్మ ఆధ్వర్యంలో భోదన విరామం సమయంలో హాజరైన మహిళ పోలీస్ నూర్జహాన్ మాట్లాడుతూ పోషకవిలువలు తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలను వారికి వివరించారు. ఏఎన్ఎం సింహాచలం , ఎమ్ ఎల్ హెచ్ పి. సాయి పద్మ, ఆశ కార్యకర్త, లక్ష్మి, గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు తప్పనిసరి

ఆనందపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త :



2024 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఈ పంట నమోదు కార్యక్రమం ప్రారంభమైందని మండల వ్యవసాయాధికారి సంధ్యా రత్నప్రభ తెలిపారు. భూమి వున్న ప్రతీ రైతు గ్రామాలలో గల రైతు సేవా కేంద్రాలలో ఈ పంట నమోదును తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. అన్నదాత, సుఖీభవ, పిఎం కిసాన్, పంట రుణాలు, పంట నష్ట పరిహారం, పంటల బీమా, సబ్సిడీపై విత్తనాలు ఎరువులు వంటివి పొందాలంటే కచ్చితంగా ఈ పంట నమోదు వివరాలు ఉండాలన్నారు. ఈ పంట నమోదు కోసం దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, 1బి ఖాతా ఫామ్, బ్యాంక్ ఖాతా పుస్తకం జెరాక్స్‌తో పాటు ఫోన్ నెంబర్‌ను విధిగా అందించవలసి ఉంటుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఏవో సంధ్యా రత్నప్రభ ఈ సందర్భంగా కోరారు.

## సీతం కళాశాలలో బిబిఏ కొత్త కోర్సు

**మాధవధార,ఆగస్టు 5, ప్రభాతవార్త :** ఈ ఏడాది 2024 విద్యా సంవత్సరం నుంచి , జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ–గురజాడ విజయనగరం మరియు సత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ కళాసాల అనుసంధానంతో డిగ్రీలో బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బీబీఏ) కోర్సు ప్రారంభించడం జరిగింది.బీబీఏ డిగ్రీ కోర్సులో చేరబోయే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం చేత అమ్మకు వందనం స్కాలర్షిప్ అందజేస్తారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## మైనర్ బాలికపై అత్యాచారం నిందితుడు అరెస్ట్

ఆనందపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త :

ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని గంభీరం పంచాయితీ కల్లివానిపాలెం గ్రామానికి చెందిన ఒక మైనర్ బాలికపై అత్యాచారం జరిగినట్టు పోలీసులకు ఫిర్యాదు అందగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. కల్లివానిపాలెం జె ఎన్ఆర్ఎం కాలనీకి చెందిన 16 సంవత్సరాల మైనర్ బాలిక కొమ్మాదిలో గల ఒక కళాశాలలో ఇంటర్ చదువుతోంది. ఖాళీ సమయంలో డాన్స్ ఈవెంట్లుకు వెళ్తుంది. అయితే బోయపాలెం హైస్కూల్లో చదువుకునేటప్పుడు రాజేష్ అనే విద్యార్థితో చనువుగా ఉండేది. ఈ క్రమంలో అది ప్రేమగా మారి శారీరకంగా మరింత దగ్గరయ్యారు. ఈ నేపథ్యంలో అక్కడకు సమీపంలో గల ఒక లేఅవుట్ ఇంట్లో శారీరక పలుమార్లు కలుసుకున్నారు. బాలికకు కడునొప్పి వస్తుందని తల్లికి తెలపగా పరీక్షలు చేయించగా బాలిక గర్భం దాల్చినట్టు బయట పడింది. దీంతో తల్లి దండ్రులు ఆరా తీయగా బాలిక మొత్తం వివరాలు తెలిపింది. ఈ విషయమై తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు రాజేష్ ను అదుపులోకి తీసుకొని ఫ్యాక్సో చట్టం కింద అరెస్ట్ చేశారు. కేసును ఆనందపురం సిఐ తిరుపతిరావు పర్యవేక్షణలో ఎస్ఐ శివ దర్యాప్తు చేస్తున్నారు.



## రైతులకు వరి పంటపై అవగాహన

భీమునిపట్నం,ఆగస్టు 5, ప్రభాతవార్త:

సింగనబందలోని ఉడుపులు అవుతున్న వరిపొలాలని భీమిలి మండల వ్యవసాయాధికారి శివ కోమలి సందర్శించడం జరిగింది. నాట్లు పై పైన నాటితే పిలకలు ఎక్కువగా తొడిగే అవకాశం ఉంటుందని తెలిపిరి.నాటిన తరువాత ప్రతీ రెండు మీటర్లకి 30సెంటీమీటర్ల బాటలు తీయటం వల్ల పైరుకు గాలి వెలుతురు బాగా సోకి చీడపీడల ఉదృతి కొంతవరకు అదుపు చేయవచ్చని, ఎరువులు, పురుగుమందులు కలుపు మందులు వెయ్యటానికి ఇంకా పైరు పరిస్థితిని గమనించడానికి ఈ బాటలు ఉపయోగపడతాయని తెలిపారు. వీరితో పాటు రైతు సేవ కేంద్రం సిబ్బంది హరీష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రఘు ఇంజనీరింగ్ కళాశాలలో ..
## మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

భీమునిపట్నం, ఆగస్టు 5, ప్రభాత వార్త:



దాకమర్రిలో గల రఘు ఇంజినీరింగ్ కళాశాల నందు 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు గంజాయి, హెరాయిన్, కోకైన్ వంటి మాదకద్రవ్యాలు వాడటం వల్ల వచ్చే నష్టాలు, వాటి దుష్ప్రభావాలు గురించి భీమునిపట్నం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సబ్‌ఇన్స్పెక్టర్ చిన్నమనాయుడు, సిబ్బంది వివరించారు. విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జగదీశ్ పండా , అధ్యాపకులు, విద్యార్థులు, సెబ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

**అధికారులకు కలెక్టర్ ఆదేశాలు**

ఆనందపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త:



మండలంలో అమలు జరుగుతున్న కాలనీ ఇళ్ల నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధర్ ప్రసాద్ ఆదేశించారు. ఆయన మండలంలోని గొట్టిపల్లి సర్వే నంబర్లు 20, 23లోనూ, చందక పంచాయితీ జగన్నాథపురంలో సర్వే నంబర్ 4 లోనూ వేసిన లే అవుట్ లను సందర్శించి పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన గృహ నిర్మాణ శాఖ అధికారులకు, కాంట్రాక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. మూడు నెలలో మొత్తం పనులు పూర్తీ అయ్యేలా అధికారులు, కాంట్రాక్టర్లు చిత్త శుద్ధితో పని చేయాలని చెప్పారు. పనులలో నాణ్యత లోపిస్తే ఇబ్బందులు తలెత్తుతాయని ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశాలిచ్చారు. రెండు ప్రాంతాల్లోనూ నీటి కొరత, ఇసుక కొరత ఉందని కాంట్రాక్టర్లు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. దీంతో ఆ సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. హౌసింగ్ పీడీ డి.అఖిల, గనుల శాఖ డిడి డి వి వి ఎస్ ఎన్ రాజు, తహసిల్దార్ శ్యామ్ ప్రసాద్, ఎంపీడీవో ఎన్.అప్పల నాయుడు, ఈఈ సత్యనారాయణ, డీఈలు రామకృష్ణ, సూర్య ప్రకాష్, సీతారామ్, ఏఈ సూర్య ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు మంచి ఆరోగ్యం



నక్కపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా గునిపూడి, కాగిత అంగన్ వాడి కేంద్రంలో బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత, ముర్రుపాల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగిందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్ వైజర్ సత్యవతి,కార్యకర్త ఝాన్సీ తెలిపారు. ఈ సందర్భంగా గునిపూడి,కాగిత కేంద్ర పరిధిలో ఉండే బాలింతలకు తల్లిపాలు బిడ్డలకు మంచి ఆరోగ్యం ఉంటుందనీ తెలిపారు. గునిపూడిలో బియ్యపు గింజలతో చేసిన తల్లిపాలు చిత్రం పలువురిని ఆకట్టు కుంది. తల్లిపాల ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతిరోజు తీసుకోవలసిన ఆహారం, ఆరోగ్య సూత్రాలు వివరించారు. కార్యక్రమంలో కార్యదర్శి నరసింగరావు, మహిళా పోలిసు సునీత,డిజిస్టల్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎ ఎన్ఎం భారతి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండవాలు ప్రాంతాలలో..
## పారిశుధ్యాన్ని మెరుగుపరచండి

(విశాఖపట్నం– ప్రభాత వార్త):



కొండవాలు ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్–5 నందు 45, 47, 53 వార్డుల పరిధిలోని వైయస్సార్ నగర్ ఎఫ్.సి.ఐ గోడౌన్ సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ లను, కప్పరాడ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వైయస్సార్, ఎఫ్.సి.ఐ గోడౌన్ పరిధిలో ఉన్న అన్న క్యాంటీన్ పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్ని అన్న క్యాంటీన్ల లో డ్రైనేజ్ సిస్టమ్ క్రమ పద్ధతిలో మురుగు నీరు సాఫీగా పోయే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. తదుపరి కప్పరాడ లోని కొండవాలు ప్రాంతాలలోని కాలువలు, రోడ్లతో పాటు పారిశుధ్యం పనులను పరిశీలించి మరింత పారిశుద్యాన్ని మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో కార్యనిర్వాహక ఇంజినీర్ మత్స్యరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు ప్రసన్న, సహాయక వైద్యాధికారి డాక్టర్ సునీల్ కుమార్, ఏసిపి వెంకటేశ్వరరావు, హార్టికల్చర్ అధికారి అర్చన, శానిటేషన్, ఎమినిటీస్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కురుస బొజ్జయ్య 5వ వర్ధంతి

పాడేరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:

బిజెపి సీనియర్ నేత, మాజీ కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు, మాజీ బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కీ,శే, కురుస బొజ్జయ్య 5 వ వర్ధంతిని మంగళవారం కొత్త పాడేరులోని ఆయన స్వగృహంలో నిర్వహించనున్నామని అతని కుమారుడు, కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు కురుస ఉమా మహేశ్వర రావు సోమవారం తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు అభిమానులు, కుటుంబసభ్యులు పాల్గొని నివాళులు అర్పించాలని ఆయన కోరారు.

## పశు వైద్య శిబిరానికి విశేష స్పందన

గొలుగొండ, ఆగస్టు 5, ప్రభాతవార్త:

ఏఎల్ పురం గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన పశు వైద్య శిబిరానికి రైతుల నుండి విశేష స్పందన లభించింది. స్థానిక పశు వైద్యురాలు డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరానికి రైతులు తమ పశువులను తీసుకొచ్చి గర్భకోస తోపాటు పలు వ్యాధులకు వైద్య పరీక్షలు చేయించారు. ఈ కార్యక్రమానికి చోద్యం పశువైద్యులు డా.రామ్మోహన్ పాల్గొని శిబిరంలో 25 గైనిక్ కేసులు,650 జీవాలకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. కేడీపేట పశువైద్య కేంద్రానికి చెందిన పశు వైద్య సహాయకులు మరియు పశు వైద్య శిక్షణ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లి పాలు పట్టించాలి

**సిడిపిఓ ఝాన్సీ రాణి**

పాడేరు,ఆగస్టు 5,ప్రభాతవార్త:





పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లి పాలు పట్టించాలని,పిల్లలకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనదని అల్లూరి జిల్లా ఐసిడిఎస్ సిడిపిఓ ఝాన్సీ రాణి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సీడీపీఓ ఝాన్సీ రాణి వారి ఆధ్వర్యంలో పాడేరు ఐసిడిఎస్ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9 నెలలు మోసి కన్న బిడ్డలను పెంచడంలో తల్లి పాత్ర ప్రముఖమైనదని, తల్లిపాలలో అద్భుతమైన శక్తి ఉంటుందని, పుట్టిన బిడ్డకు వెంటనే స్తన్యం ఇవ్వడం చాలా అవసరమని తెలిపారు.దీనిపై అవగాహన కల్పించేందుకు ఆగస్టు 1–7 తేదీ వరకు ప్రపంచ దేశాలలో తల్లి పాల వారోత్సవాలను జరుపుకుంటారని తెలిపారు.తల్లిపాలు బిడ్డలకు పోషకాలను అందించడమే కాకుండా పసి వయసులో వ్యాధుల బారిన పడకుండా కాపాడుతాయని సూచించారు.తల్లిపాలు పుట్టిన బిడ్డకు వెంటనే పట్టించాలని దీని ద్వారా ఆ బిడ్డకు రోగనిరోధకశక్తి పెరుగుతుందన్నారు.పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలన్నారు.పిల్లలకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనదని,మొదటి ఆరు నెలలు తల్లిపాలు శ్రేష్టమ న్నారు. డబ్బాపాలు వద్దు తల్లిపాలు ముద్దు అన్నారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్స్, ఊర్మిళ రెడ్డి, రాజేశ్వరి, కవిత, లక్ష్మి, అచీయమ్మ,రమణి, అలాగే అన్ని సెక్టర్ల అంగన్వాడీ టీచర్స్ ,తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన యువకుడు మృతి

డుంబ్రిగుడరూరల్, ఆగస్టు 5 , ప్రభాత వార్త :

అదృష్టమైన యువకుడు జాంగుడ(బొందు గూడ)సమీపంలోని పొలం గడ్డ వాగులో మృతి చెందినట్లు గుర్తించడం జరిగిందని స్థానిక సీఐ రుద్రశేఖర్ తెలిపారు. సోమవారం అయిన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత నెల 30న కంచరపాలెంకు చెందిన బంగారి కోటేశ్వరరావు, ఈశ్వరి దంపతులకు చెందిన చంద్రకాంత్ (17)అదృశ్యమైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కోణంలో దర్యాప్తు చేస్తుండగా మండలంలోని కోర్రాయి పంచాయతీ జాంగుడ పొలం గడ్డ వాగులో యువకుడు మృతి చెందినట్లు సోమవారం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో క్లూస్ టీంతో పోలీసులు సంఘటన ప్రదేశంలో చేరుకుని మృతదేహాన్ని వెలికి తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అరకులోయ ఏరియా హాస్పిటల్ కు తరలించారు. యువకుడు మృతికి గల కారణాలపై సమగ్రంగా దర్యాప్తు చేపడతామని సిఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## వెల్డింగ్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకుల సమస్య పరిస్కారానికి కృషి

**–టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్**

గాజువాక, ఆగస్టు 5,ప్రభాతవార్త



ఆటోనగర్ వెల్డింగ్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. గాజువాక తెదేపా కార్యాలయంలో సోమవారం గాజువాక ఆటోనగర్ వెల్డింగ్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌ని కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. మూడు దశాబ్దాలకు పైగా నిరుద్యోగులకు వెల్డింగ్ లో శిక్షణను ఇచ్చి దేశ విదేశాలలో ఉపాధి కల్పిస్తున్న ఏపీ వెల్డింగ్ ఇన్స్టిట్యూట్ అసోసియేషన్ కు ఆటోనగర్ లో ఇప్పటికి వరకు సొంత భవనం లేకపోవడంతో ఇబ్బందులకు గురౌతున్నట్టు వెల్డింగ్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. దింతో పల్లా శ్రీనివాసురావు స్పందిస్తూ తప్పకుండా సొంత భవనం నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చినట్టు అసోసియేషన్ అధ్యక్షులు కరణం కనకారావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వెల్డింగ్ ఇన్స్టిట్యూట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంతో మంది యువతకు వెల్డింగ్ లో శిక్షణ ఇవ్వడం, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. ఆటోనగర్ లో సొంత భవనం ఉంటే నిరుద్యోగులకు మరింతగా నాణ్యమైన శిక్షణ ఇచ్చి వారికీ ఉపాధి కల్పించడంలో కృషి చేస్తామన్నారు. కలిసి వినతి పత్రం ఇచ్చిన వారిలో పాపారావు, వెంకట రమణ, సి హెచ్ ప్రసాద్,నందరాపు రమణ, బోండ అచ్చిబాబు, తదితరులు ఉన్నారు.

## ముర్రుపాలే పుట్టిన బిడ్డకు ప్రథమ టీకా



ఆనందపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త

ముర్రుపాలు పిల్లలకు దివ్య ఔషధంగా పని చేస్తాయని, జన్మించిన గంటలోపే బిడ్డకు తల్లిపాలు తాగించాలని భీమిలి ఐసిడిఎస్ పిఓ శ్రీదేవి చెప్పారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సోమవారం ఆనందపురం అంగన్వాడి కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పదిమంది గర్భిణిలకు ఆనందపురం కార్యకర్త కాసులమ్మ శ్రీమంతం జరిపించారు. కార్యక్రమంలోకార్యదర్శి రామకృష్ణ నాయుడు, అంగన్వాడి సూపర్ వైజర్ వెంకటరత్నం, హెచ్ఎం అంజలీ దేవి, అంగన్వాడీ కార్యకర్తలు దొంతల కాసులమ్మ, పద్మ, ధనలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కశింకోట పిహెచ్‌సి సందర్శన

కసింకోట, ఆగస్టు 5, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన కసింకోటలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం క్షయ వ్యాధి జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అయ్యప్ప రెడ్డి ఎస్‌టిఎస్ వెంకటరమణ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు వచ్చి క్షయ వ్యాధి తాలూకా రికార్డ్స్ ,కార్డ్స్ అన్ని పరిశీలించారు. క్షయ వ్యాధిగ్రస్తులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డాక్టర్ యశోద అయ్యప్ప రెడ్డి వివరించారు. కసింకోట ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ యశోద మాట్లాడుతూ ప్రతి కేసును ప్రతి నెల ఫాలోఅప్ చేస్తున్నామని చెప్పారు. ఫార్మసీ ఆఫీసర్ ఫణి భూషణం, ఫీల్డ్ సూపర్వైజర్ రామ్మూర్తి ఫీల్డ్ స్టాఫ్ సుభాని, హనుమంతు పాల్గొన్నారు.

## కూల్చిన ఇంటిని పరిశీలించిన వైసీపీ నేతలు



కసింకోట, ఆగస్టు 5, ప్రభాతవార్త:

కసింకోటలోని బండారు కామేశ్వరికి చెందిన జగనన్న ఇంటిని ఆదివారం జెసిబితో కూల్చివేయడం తెలిసిన విషయమే. సోమవారం అనకాపల్లి వైసిపి ఇన్చార్జ్ మలసాల భరత్ కుమార్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడు ప్రసాద్, సీనియర్ వైసీపీ నాయకులు దంతులు దిలీప్ కుమార్ కసింకోట అనకాపల్లి ఎంపీపీలు కలగా లక్ష్మీ గున్నయ్యనాయుడు, గొర్లి సూరిబాబు, జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు,వైస్ ఎంపీపీ నమ్మి మీనా గణేష్ తదితరులు దుండగులు చేత కూల్చబడిన ఇంటిని సందర్శించి బాధితులతో మాట్లాడి అన్ని విధాల వైసిపి పార్టీ అండగా ఉంటదని ధైర్యం చెప్పారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీలతో మాట్లాడి బాధితులకు న్యాయం జరిగేటట్టు న్యాయం జరిగేటట్టు చెప్పారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అనకాపల్లి చరిత్రలో ఇలాంటి సంస్కృతి ఎన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి నేతలు విధ్వంసాలు చేయకూడదని చెబుతూనే పేదవారి ఇల్లులను కూల్ చేస్తున్నారని విమర్శించారు. అనకాపల్లి నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు విధ్వంశాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు.

## జాముగుడ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి

డుంబ్రిగుడ, ఆగస్టు 5, ప్రభాత వార్త :



గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిన కొర్రాయి పంచాయతీ జామగుడ సమీపంలో బ్రిడ్జి నిర్మాణం వెంటనే పూర్తి చేయలని సిపిఎం పార్టి డిమాండ్ చేసింది. ఈ మేరకు మండలంలోని కొర్రాయి పంచాయతి జాముగుడ గ్రామ సమీపంలో నిర్మాణ పనులు నిలిచిపోయిన బ్రిడ్జిని సోమవారం సిపిఎం నాయకులు పరిశిలించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పోతురాజు, పాంగి. సురేష్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా కొర్రాయి (జాముగుడ) బ్రిడ్జి నిర్మాణం జరగలేదని చెప్పారు. ఈ బ్రిడ్జి ఆనుకుని కొర్రాయి, కొల్లపుట్ పంచాయితీలకు చెందిన సుమారు 22 గ్రామాల ప్రజలు జీవనం సాగిస్తున్నారని అన్నారు. అలాగే ఇదే మార్గంలో ఆంధ్రా, ఒరిస్సా ప్రజలు కూడా ప్రయాణం చేస్తుంటారని చెప్పారు.ఎంతో రద్దీగా ఉండే మార్గంలో కొర్రాయి బ్రిడ్జి ప్రజలకు శాపంగా మారిందని ఎన్నో ఏళ్ళుగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రజలు ఆందోళన చేస్తున్న ప్రభుత్వ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడంపై వారు మండిపడ్డారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే, ఎంపీల దగ్గర మొరా పెట్టుకున్న ఫలితం లేకుండా పోయిందని చెప్పారు. ప్రభుత్వం నిర్వహించే స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఐటిడిఎ ప్రోజెక్టు అధికారిని కూడా పిర్యాదు చేసిన బ్రిడ్జి నిర్మాణం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు బ్రిడ్జి నిర్మాణం కోసం చొరవ చూపాలని కోరారు. లేదంటే ప్రజలను కూడగట్టుకొని ప్రజా ఉద్యమం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పాంగి. సత్యనారాయణ, పాంగి. మోహన్ దాస్, జగన్ ,కేశవరావు , తదితరులు పాల్గొన్నారు.

## పాతకృష్ణదేవిపేటలో పారిశుధ్య పనులు



గొలుగొండ, ఆగస్టు 5, ప్రభాతవార్త:

పాతకృష్ణాదేవి పేట గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్మయి ఆధ్వర్యంలో పల్లవూరు గ్రామం వద్ద ఉన్న మంచి నీటి ట్యాంకు వద్ద పారిశుధ్య పనులు నిర్వహించారు. ట్యాంక్ ఉన్న పిచ్చి మొక్కలు,చెత్తను పారిశుద్ధ్య కార్మికులు చేత పనులు చేపట్టారు. అంతేకాకుండా నీళ్ల ట్యాంకు సమీపంలో ఉన్న ఇళ్ళ వద్ద చెత్తను ట్రాక్టర్ ద్వారా తరలించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మువ్వల వరహాలుబాబు పాల్గొన్నారు.

## ఏటిఎల్ మారథాన్ జాతీయ స్థాయి పోటీల్లో
# సత్తా చాటిన ఫోర్ట్ సిటీ విద్యార్థులు

**విజయనగరం, ఆగస్టు 5 ప్రభాతవార్త ప్రతినిధి :** అటల్ టింకరింగ్ ల్యాబ్ (ఏటిఎల్) ఉన్న పాఠశాలలకు సంబంధించి ఏటిఎల్ మారథాన్ 2023-24 పేరిట ఇటీవల ఆన్‌లైన్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీల్లో జిల్లా కేంద్రం విజయనగరంలోని ఫోర్ట్ సిటీ పాఠశాల ప్రోజక్టు ఎంపికయింది. ఈ పాఠశాల 9వ తరగతి విద్యార్థులు ఎం.నిఖిల్, డి.కార్తికేయ, ప్రణయ్ కౌశిక్ సమగ్ర నీటి నాణ్యత పర్యవేక్షణ వ్యవస్థ' అనే ప్రోజక్టును తమ ప్రతిభను కనబర్చి ప్రదర్శించారు. ఈ ప్రోజక్టు వల్ల మనం తాగే నీరు స్వచ్ఛమైనదా? కాదా? అని సులభంగా తెలుసుకోవచ్చుని , అనారోగ్యానికి గురి కాకుండా మనల్ని మనమే కాపాడుకోవచ్చుని, పర్యాటకులకు సైతం ఈ ప్రోజక్టు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అతి తక్కువ ఖర్చుతో కూడిన ఈ ప్రోజక్టు సామాన్యులకు కూడా అందుబాటులో ఉంటుందని విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కెపి రాజు (శివ) మాట్లాడుతూ ఈ విధంగా తమ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రోజక్టు జాతీయ స్థాయిలో ఎంపికవ్వడం చాలా గర్వకారణంగా ఉందని అన్నారు. విద్యార్థులు ఈ తరహాలోనే తమ సృజనాత్మక శక్తిని పెంపొందించుకుని వైజ్ఞానిక ప్రదర్శనల్లోయ పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ డాక్టర్ రోయినాఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ తదితరులు విద్యార్థులను, వారి తల్లి దండ్రులను అభినందించారు. ప్రోజక్టు తయారీలో వీరికి మార్గదర్శిలుగా నిలిచి సహకరించిన సైన్స్ ఉపాధ్యాయులను ప్రశంసించారు.




# వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జడ్జి వాణి



**శృంగవరపుకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :** ఎస్.కోట మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని కొట్టాం గ్రామంలో సోమవారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయ మూర్తి కుమారి సబ్బవరపు వాణి ప్రారంభించారు. ఈ శిబిరంలో కొట్టాం పిహెచ్‌సి వైద్యాధికారి జె.హారిక శిబిరానికి హాజరైన పలువురు రోగులకు, న్యాయవాదులకు బిపి,షుగర్, లివర్, కిడ్నీ తదితర పరీక్షలు నిర్వహించారు. రోగులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. అనంతరం పిహెచ్‌సిలోని పలు విభాగాలు అందుబాటులో ఉన్న మందులను న్యాయమూర్తి పరిశీలించారు. అత్యవసరమైన కుక్కకాటు, పాముకాటు మందులు, హెపటైటిస్, బిసిజి వంటివి కూడా అందుబాటులో ఉన్నాయని వైద్యాధికారి హారిక స్పష్టం చేశారు. కాగా పిహెచ్‌సి ద్వారా మండల పరిధిలోని ప్రజలకు, గిరిజనులకు అందిస్తున్న వైద్య సేవలపై న్యాయమూర్తి వాణి ఆరా తీశారు. వైద్య శిబిరంలో ఎస్.కోట సెకెండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జి.అప్పలనాయుడు,న్యాయవాదుల సంఘం అధ్యక్ష, కార్యదర్శి జి.సూరిదేముడు, బి.సత్య నారాయణ, సీనియర్ న్యాయవాదులు అల్లు సత్యాజీ, బి.త్రిమూర్తులు,వారాది ఈశ్వరరావు, డబ్బు ఎన్ శర్మ, టివిఆర్ మూర్తి, ఎల్ అప్పారావు, బొడ్డు వెంకటరావు, పిహెచ్‌సి సిహెచ్‌ఓ ఎం.తారక రావు, వైద్య సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కురుపాం, ఆగస్టు 5 ప్రభాతవార్త :** మండల న్యాయ సేవాసంస్థ ఆధ్వర్యంలో చైర్‌పర్సన్, న్యాయమూర్తి జె.సౌమ్య జోస్పెన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక శివన్నపేట ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గైన కాలజిస్టు డాక్టర్ శోభారాణి, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ సునీల్, డాక్టర్ సుక్షిత,డాక్టర తనూజ, రమేష్ తదితరులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.శంకరరావు, న్యాయవాది బరాటం చంద్రమౌళి, ఎంపీడీఓ ఎస్.అప్పారావు,లోక్ అదాలత్ సభ్యులు, లీగల్ సెల్ కమిటి మెంబర్ జి.వెంకటరావు,కోర్టు గుమస్తా శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది, రోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టాలి



**రామభద్రపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త :** షెడ్యూల్ కులాల వర్గీకరణకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కారణంగా రాష్ట్రంలో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని మండలంలోని ఆరికితోటకు చెందిన పలువురు ఎంఆర్‌పిఎస్ ప్రతినిధులు కోరారు. సుప్రీం కోర్టు తీర్పును దృష్టిలో పెట్టుకుని ఆరికితోటలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఇందుకు పోరాటం చేసిన మంద కృష్ణ మాదిగ, సిఎం చంద్రబాబునాయుడుచిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కిల్లాడ చిన్నారావు, సురగాల చిట్టిబాబు, అలమండ రమేష్, ఎజ్జల రవి తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యకరం

**దత్తిరాజేరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సంద ర్భంగా మండలంలోని పాచలవలస, రామ చంద్రపురం, గుచ్చిమి అంగన్‌వాడీ కేంద్రాల్లో కె.కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.స్రవంతి ఆధ్వర్యంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ డి.వి.గిరిబాబు మాట్లాడుతూ తల్లిపాలు ప్రాముఖ్యత గురించి తల్లికి, బిడ్డకు కలిగే లాభాలు గురించి వివరించారు. తల్లి ప్రసవం అయిన వెంటనే గంట లోపే బిడ్డకు ముర్రుపాలను బిడ్డకు తాగించాలని అన్నారు. దానివల్ల బిడ్డ ఎదుగుతూ ఆరోగ్యంగా ఉంటాడని అన్నారు. అదే విధంగా బిడ్డ పుట్టిన రోజు నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టాలని సూచించారు. తల్లిపాలు తాగిన బిడ్డలు తెలివిగా, చురుగ్గా ఉంటారని అన్నారు. వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యవంతంగా ఉండడానికి తల్లిపాలు దోహదపడతాయని అన్నారు. డయేరియా శ్వాస కోశ సంబంధ వ్యాధులు చెవి, కన్నుకు సంబంధించిన వ్యాధులు వంటివి రాకుండా ఉండడం, చర్మ వ్యాధులు రాకుండా ఉంటాయని అన్నారు. ఏడు నెలల నుంచి రెండు సంవత్సరాలు వరకు తల్లి పాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు ఆర్.శ్రీనివాసరావు, కె.రత్నమ్మ, ఆర్.పద్మ, ఎఎన్ఎం భారతి, అంగన్‌వాడీ కార్యకర్తలు రాములమ్మ, సుజాత, జ్యోతి, మంగ, రమణమ్మ, ఎంఎల్‌హెచ్‌పి శిరీష ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# దశ పత్ర రసాయనంతోనే రసం పీల్చే పురుగుల నివారణ



**పాచిపెంట, ఆగస్టు 5 ప్రభాతవార్త :** రసం పీల్చే పురుగుల నివారణకు దశ పత్ర కషాయం ఎంతో దోహదపడుతుందని మండల వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు రైతులకు సూచించారు. ఈ కషాయాన్ని రైతుల ఇంటి వద్దనే అతి తక్కువ ఖర్చుతో రైతులు తయారు చేసుకోవచ్చని అన్నారు. మండలంలోని అమ్మవలస గ్రామంలో ప్రకృతి సేద్యం సోమవారం ఎల్ టు విజయ్‌కమార్ ఆధ్వర్యంలో ప్రకృతి సేద్య కషాయాలను రైతులకు తయారు చేయడం చూపించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎకరానికి కేవలం 80 రూపాయిలు లోపు ఖర్చుతెఓ చీడపీడలను నివారించుకోవచ్చని అన్నారు. రసాయన పురుగు మందులను తప్పనిసరి పరిస్థితుల్లోనే మాత్రమే వాడుకోవాలని సూచించారు. ఆసక్తిగల రైతులకు తయారు చేసి చూపించడమే కాకుండా అతి తక్కువ ఖర్చుతో రైతులకు సరఫరా చేయడం జరుగుతుందని, కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మోహనకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

# జరజాపుపేటలో చురుగ్గా జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం
## - పార్టీ నాయకుడు ఎం.ఎం.నాయుడు వెల్లడి



**నెల్లిమర్ల, ఆగస్టు 5 ప్రభాతవార్త :** నగరపంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో జనసేన పార్టీకి సంబంధించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చురుగ్గా చేపట్టినట్లు ఆ పార్టీ నాయకుడు ఎం.ఎం.నాయుడు వెల్లడించారు. ఇందుకు సంబంధించి గత మూడు రోజులుగా ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటుచేసి సభ్యత్వ నమోదు చేపట్టినట్లు వెల్లడించారు. తనతో పాటు గ్రామానికి చెందిన పార్టీ నాయకులు పొండ్రంకి సత్యనారాయణ, అవనాపు మురళీకృష్ణ, మద్దిల అప్పన్న కలిసి సమిష్టిగా 500 సభ్యత్వాలను నమోదు చేశామని నాయుడు వివరించారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడారు. జనసేన పార్టీ సభ్యత్వాలను స్వీకరించేందుకు యువత ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో గ్రామంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషిచేస్తున్నామని వారు వివరివంచారు. త్వరలో ఎంఎల్ఎ లోకం నాగమాధవిని కలిసి సభ్యత్వ నమోదు వివరాలను అందజేస్తామని ఎం.ఎం.నాయుడు, సత్యనారాయణ, మురళీకృష్ణ, అప్పన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో డొంక కృష్ణ, సుంకర ముత్యాలనాయుడు, మద్దిల భరత్‌కుమార్ (చిన్న),తాడుతూరి నాయుడు, కాళ్ల గణేష్, దోమ కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ద్వారపూడి సోలార్ ప్లాంట్‌ను పునరుద్ధరించాలి



**విజయనగరం,ఆగస్టు 5 ప్రభాతవార్త :** విజయనగరం మున్సిపాలిటీ పరిధిలో 2017లో ద్వారపూడి గ్రామంలో గల కొండపై ఏర్పాటు చేసిన 1మెగావాట్ ప్లాంట్‌ను గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించి పూర్తిగా ధ్వంసం చేసిందని, సదరు సోలార్ ప్లాంట్‌ను పునరుద్ద రించాలని కోరుతూ టీడీపీ నియోజకవర్గ నాయకులు గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్‌కు నియోజకవర్గ నాయకులు ఈ సమస్యను విన్నవించారు.

# చిట్టంపాడులో డయేరియా విజృంభణ

**శృంగవరపు కోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :** మండలంలోని కొండప్రాంతంలో ఉన్న మూల బొడ్డవర పంచాయితీలోని చిట్టంపాడు గిరిజన గ్రామంలో డయేరియా విజృంభించింది. గత నాలుగు రోజుల నుంచి చిట్టంపాడులో డయేరియా, మలేరియా వ్యాధులతో పలువురు గిరిజనులు మంచాన పడ్డారు. ఈ మేరకు మండలంలోని కొట్టాం పిహెచ్‌సి వైద్యాధికారులు, సిబ్బంది కలిసి ఆయా గిరిజన గ్రామంలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తు వస్తున్నారు. అయినప్పటికి డయేరియా తగ్గుముఖం పట్టడం లేదని తెలుస్తోంది. సోమవారం మరో ముగ్గురు గిరిజనులు డయేరియా వ్యాధి బారిన పడినట్లు సమాచారం. ఈ మేరకు ఎస్.కోట ఎంఎల్ఎ కోళ్ల లలితకుమారి ఆదేశాలు మేరకు మండల టిడిపి పార్టీ ప్రచార కమిటిస కార్యదర్శి ఇందుకూరి శ్రీనురాజు చిట్టంపాడు గ్రామానికి చేరుకుని అక్కడ వ్యాధులతో బాధ పడుతున్న గిరిజన రోగులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బి.మురళీరాజు,వైసిపి నాయకులు డి.దేముడు, గ్రామ కార్యదర్శి బంగారు నాయుడు, విఆర్ఓ సోమరాజు, పిహెచ్‌సి వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కొండపోడు భూములకు పట్టాలివ్వాలి : సిపిఎం



**దత్తిరాజేరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** గిరిజనులు సాగు చేసిన కొండపోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.రాము డిమాండ్ చేశారు. మండలంలోని రాజుల రామచంద్రపురం మధుర గ్రామం ఎస్‌టి కొత్తవలస గిరిజన సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం డిప్యూటీ తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ కొండపోడు భూములు గత 20 సంవత్సరాలు నుంచి సాగు చేస్తున్నప్పటికి పలు మార్లు రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకువెళ్లగా వారు స్పందించి కొండపోడు భూములను పరిశీలించారని వివరించారు. సాగు చేస్తున్న భూములను సదరు గిరిజన రైతులకు పట్టాలు మంజూరుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గిరిజన గ్రామ సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. కనీస మౌలిక సదుపాయాలు రోడ్డు, విద్యుత్ సౌకర్యం, విద్య, వైద్య సదుపాయాలు లేకపోవడం దారుణమని ఆయన అన్నారు. రక్షిత నీరు సరఫరా సదుపాయం లేక కొండ నుంచి జాలు వారుతున్న నీటిని పట్టుకుని గ్రామస్తులు తాగుతున్నారని ఆయన తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని మంజూరు చేయాలని రాము, గ్రామస్తులు కోరారు.

# జూట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**నెల్లిమర్ల, ఆగస్టు 5 ప్రభాతవార్త :** నెల్లిమర్ల జూట్ మిల్లు వ్యవహారాల్లో జోక్యం చేసుకుని కార్మికుల సమస్యలను పరి ష్కారం చేయాలని ఇఫ్టూ నాయకులు ఎంఎల్ఎ లోకం మాధవికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు భోగాపురం మండలం ముంజేరులోని ఆమె స్వగృహంలో సోమవారం ఇఫ్టూ నాయకులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గీత, జిల్లా ఉపాధ్యక్షుడు కాళ్ల అప్పలసూరి,నెల్లిమర్ల జూట్ మిల్లు కార్మిక సంఘం నాయకులు నామాల తిరుపతిరావు, తివనాని అప్పారావు,గంటా పాపారావు, పడాల జయమ్మ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను ఎంఎల్ఎకు వివరించారు. మిల్లు యాజమాన్యం ఉద్దేశ పూర్వకంగా మిల్లు తరచు మూసివేస్తున్నదని ఆమెకు వివరించారు. ఇందుకు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులను యాజమాన్యం పొందలేదని వారు ఆమెకు వివరించారు. కార్మికులకు గ్రాట్యుటీ బకాయిలు చెల్లింపు చేయలేదని, పిఎఫ్ ఖాతాకు పిఎఫ్ మొత్తం కూడా జమచేయలేదని వారు వివరించారు. ఇందుకు ఎంఎల్ఎ లోకం నాగమాధవి సానుకూలంగా స్పందించినట్లు ఇఫ్టూ నాయకులు తెలిపారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు ఆమె తెలిపారని చెప్పారు.



# గజపతినగరంలో మెగా వైద్య శిబిరం నిర్వహణ



**గజపతినగరం, ఆగస్టు 5 ప్రభాతవార్త :** దివంగత డాక్టర్ బిఎస్ఆర్ మూర్తి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని గజపతినగరంలో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ప్రవర్ధన్ సుమారు వంద మంది రోగులను పరీక్షించారు. 40మంది నేత్ర రోగులను తనిఖీ చేశారు.అలాగే చిన్నారులకు కూడా నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రేమ సమాజంలో 120 మందికి అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. అలాగే వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బెల్లాన లక్ష్మీ నరేన్, లయన్ పి.టి కుమార్,బాబి, గేదెల జగదీష్, బెల్లాన త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

# చురుగ్గా జన సేన సభ్యత్వ నమోదు

**చీపురుపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త :** చీపురుపల్లి నియోజక వర్గ పరిధిలో గల నాలుగు మండలాల్లో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుగ్గా సాగుతున్నదని ఆ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ విసిని గిరి శ్రీనివాసరావు అన్నారు.సోమవారం నాడు గరివిడి మండలం కొండదాడి గ్రామంలో జరిగిన సభ్యత్వాలు నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని భారీగా సభ్యత్వాలను నమోదుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినాయకులు కొణిదల పవన్ కల్యాణ్ పార్టీ సిద్దాంతాలకు, ఆశయాలకు అనుగుణంగా యువత అధిక సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో పార్టీని బలోపేతం చేసి బాధ్యత యువతపైనే ఉందని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శంకర్ నారాయణ, ఉదయ్ పాల్గొన్నారు.



పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# కేజీబీవీ గర్ల్స్ హాస్టల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే అదితి



**విజయనగరం,ఆగస్టు 5 ప్రభాతవార్త :** విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు సోమవారం మహారాణిపేటలో ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌ను, జమ్ములో గల జ్యోతిరావు పూలే హాస్టల్, డబుల్ కాలనీలో గల కేజీబీవీ (ఎస్ఎస్ఎ) గర్ల్స్ హాస్టల్‌ను సందర్శించారు. అదేవిధంగా అక్కడి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం మొదటిసారి ఇంటర్మీడియట్ విద్యార్థులకు టెక్ట్స్ బుక్స్, నోట్, బ్యాగ్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు.

# ఎంపీ కలిశెట్టి లేఖకు స్పందించిన ఢిల్లీ ప్రభుత్వం

**విజయనగరం,ఆగస్టు 5 ప్రభాతవార్త :** ఢిల్లీలో ఓల్డ్ రాజేంద్రనగర్‌లో ఇటీవల జరిగిన విషాద సంఘటనపై విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు రాసిన లేఖపై ఢిల్లీ ప్రభుత్వం స్పందించింది. ఢిల్లీలో ఓల్డ్ రాజేంద్రపురంలో గల ఐఎఎస్ కోచింగ్ సెంటర్‌లో ఇటీవల జరిగిన విషాద సంఘట నలో ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం చాలా దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఈ దుర దృష్టకర సంఘటనకు దారి తీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కి ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఈమెయిల్ ద్వారా లేఖను పంపించిన విషయం తెలిసిందే. ఈ లేఖపై ఢిల్లీ మంత్రి సౌరబ్ భరద్వాజ్ స్పందిస్తూ కలిశెట్టికి కృతజ్ఞతలు తెలిపారు. బాధిత కుటుంబాలను తక్షణమే ఆదుకుంటామని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఎంపీకి పంపిన లేఖ ద్వారా ఢిల్లీ మంత్రి సౌరబ్ భరద్వాజ్ స్పష్టం చేశారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 265 అర్జీలు



**విజయనగరం, ఆగస్టు 5 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 265 అర్జీలు అందాయి. ఈవారం కూడా రెవెన్యూ శాఖకు సంబంధించిన వినతులే అధికంగా వచ్చాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్‌డి అనిత ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 265 అర్జీలు అందగా, బభ సమస్యలకు సంబంధించి 130, పింఛన్లు మంజూరు చేయాలని తదితర అంశాలపై ఆర్‌డిఓకు 87 వినతులు అందాయి. ఇంకా విద్యాశాఖకు సంబంధించి 4, మున్సిపాలిటీకి 10, విద్యుత్ శాఖకు 8, హౌసింగ్‌కు 1, పంచాయితీశాఖకు 12, గ్రామ వార్డు సచివాలయాలకు సంబంధించి 6, వైద్య ఆరోగ్యశాఖకు 5, డిసిహెచ్ఎస్2 వినతులు వచ్చాయి. వీటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని డిఆర్ఓ కోరారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మురళీకృష్ణ, సుమబాల కూడా వినతులు స్వీకరించగా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేద సహ విద్యార్థులకు 'సబ్బవరపు' చేయూత



**గరివిడి, ఆగస్టు 5 ప్రభాతవార్త :** శ్రీరామ్‌నగర్, శ్రీరామ్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సబ్బవరపు రావు (వాసు)తన తోటి విద్యార్థులతో పాటు గరివిడికి చెందిన నిరుపేదలకు ఆర్థిక చేయూత అందించి తన దయార్థ్ర హృదయాన్ని చాటుకున్నారు. తన జన్మభూమికి, కన్ననేలకు, తమ ఊరు బిడ్డలకు ఆదుకునేందుక ముందుకు వెళ్తూ తన సేవా దృక్ప దాన్ని చాటుకుంటున్నారు. పేదల ఆకలి తీర్చడంలో తన వంతు సాయం అందిస్తూ కన్న ఊరు రుణం తీర్చుకుంటున్నారు. ఆయన శ్రీరామ్ ఉన్నత పాఠశాలలో 1982-83 విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యాభ్యాసం చేసన రావు ఐసిఐసి ప్రుడెన్సియల్ ముంబై విభాగంలో ఉన్నతోద్యోగం చేస్తున్నారు. తన తో పాటు విద్యాభ్యాసం చేసిన ఎల్‌విడి ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో ఆసుపత్రిలో చేర్పించి లక్ష రూపాయిలకు పైగా ఖర్చును భరించడంతో పాటు నెలకు వైద్య ఖర్చుని భరించడం ముదావహం. అలాగే తనతో పాటు శ్రీరామ్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసి ఆర్థికంగా చితికి పోయిన మరో మహిళా సహచర విద్యార్థికి ఆర్థిక చేయూత అందించి తన సేవా గుణాన్ని చాటుకోవడం అభినందనీయం. పూర్వవిద్యార్థుల సమ్మేళనం స్థానికంగా నిర్వహించిన 1982-83 టెన్త్ విద్యార్థుల సమూహం తమ జ్ఞాపకాలతో తరించారు. చిన్ననాటి మధుర స్మృతులను నెమరు వేసుకుని ఆనందపరవశులయ్యారు. కాగా సేవకు చిరునామాగా నిలిచే సబ్బవరపు కి పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించి సేవలను కీర్తించారు. అలీఖాన్‌తో పాటు పూర్వ విద్యార్థులు రావుకి సత్కరించి సేవలను కొనియాడారు. కాగా అలీఖాన్ కూడా పది వేల రూపాయిలను ఈ సందర్భంగా పేదలకు అందివ్వడం అభినందనీయం.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పి.కుమార్,మురళీ, జగన్నాధరావు,శ్రీను, భాను తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి వాలీబాల్ విజేతలు కొండకరకాం, విజయనగరం జట్లు

**నెల్లిమర్ల, ఆగస్టు 5 ప్రభాతవార్త :** మండలంలోని పారసాం గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సంగంరెడ్డి జగదీష్ స్మారక జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో కొండకరకాం జట్టు ప్రథమ స్థానం సాధించింది. ద్వితీయ బహుమతిని విజయనగరం రాజీవ్ స్టేడియం జట్టు, తృతీయ స్థానాన్ని ఎం.ఆర్. స్టేడియం జట్టు గెలుచుకున్నాయి. కాగా నాలుగో స్తానాన్ని ముద్దూరు జట్టు దక్కించుకుంది. గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎయిమ్ విద్యా సంస్థల చైర్మన్,టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ చేతుల మీదుగా నగదు బహుమతులను, షీల్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొలజాన నారాయణరావు, ఎంపీటీసీ సంగంరెడ్డి జగన్నాధం, మాజీ సర్పంచ్ తర్లాడ శంకరరావు, సాయి యువజన సంఘం సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.





అమరావతిలోని సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్.

అమరావతి సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్లు అంబేద్కర్, శ్యాంప్రసాద్, స్వప్నిల్.



## సత్యసాయి స్కూల్ బస్సు బోల్తా




**ఇచ్ఛాపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త :** మండలం ఎం. తోటూరు సత్యసాయి హైస్కూల్ బస్సు బోల్తా పడింది. ఒడిశా జట్టిపద్ర గ్రామం నుంచి కె.సువాని వైపు స్కూల్ పిల్లలను తీసుకుని వస్తుండగా సువాని మలుపు వద్ద బస్సు బోల్తా కొట్టింది. ఆ సమయంలో బస్సులో సుమారు 20 మంది చిన్నారులు ఉన్నారు. డ్రైవర్ వెంటనే బస్సును, చిన్నారులను విడిచిపెట్టి పరారయ్యాడు. స్థానికులు సంఘటనా స్థలానికి చేరు కుని విద్యార్థులకు ప్రథమ చికిత్స నిర్వహించారు. అనంతరం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. స్థానిక మహాలక్ష్మి నర్సింగ్‌హోంలో చికిత్స పొందుతున్న చిన్నారులను ఎమ్మెల్సీ నర్తు రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, పట్టణ వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు బలివాడ ప్రకాష్ పట్నా యక్‌లు పరామర్శించారు. విద్యార్థులంతా స్వల్ప గాయాలతో బయట పడడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవల ప్రైవేటు స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ చేయాల్సి ఉంది. కాని మూడు నెలల వ్యవధిలో ముగ్గురు ఎంవీఐలు మారడంతో రవాణా శాఖ అధికారులు ఉదాసీనత వైఖరి ప్రైవేటు స్కూళ్లకు కలిసొచ్చింది. అనుభవం లేని డ్రైవర్లును, శిక్షణ లేని, లైసెన్స్ లేని వ్యక్తులను, వయోపరిమితి దాటిన వారిని డ్రైవర్లుగా నియమిస్తుండడంతో ప్రమాదాలు అధికమవుతున్నాయి. కేవలం ఈ ఒక్క స్కూల్ నుంచే బస్సు ప్రమాదాలు మూడు జరగడం విశేషం.

## నూతన తహశీల్దార్‌ను కలిసిన మండల నాయకులు



**కంచిలి, ఆగస్టు 5 ప్రభాతవార్త :** కంచిలి మండల తహశీల్దార్ కార్యాలయంలో నూతనంగా నియమితులైన తహశీల్దార్ వై.జయలక్ష్మి మండల తెలుగు దేశం పార్టీ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఎన్నికలైన తర్వాత నూతన ప్రభుత్వ ఆదేశాల మేరకు నియమితులైన జయలక్ష్మిని కలిసి అభినందనలు తెలుపుతూ మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బంగారు కురయ్య, మాదిన రామారావు, పిలక చిన్నబాబు, మద్దిల ఆనంద్, మద్దిల భాస్కరరావు, టీవీ రమణ, గరిబుడ్డి మన్మధరావు, కిషోర్‌వాడి, మర్రిపాటి పూర్ణ, రమేష్ మహంతి, కొర్రాయి వెంకటరమణ, గుమ్మడి వెంకటరావు, దుబ్బ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



**పాతపట్నం, ఆసగ్టు 5 ప్రభాతవార్త :** పాతపట్నం నియోజకవర్గం లక్ష్మి నర్సుపేట, హిరమండలం, కొత్తూరు, నివగాం మరయు పాతపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మామిడి గోవిందరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని దానిని సాధించే దిశగా ప్రయత్నం చేస్తూ విద్యపైనే దృష్టి సారించాలని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యతోనే సమాజ అభివృద్ధి అని తెలిపారు. ప్రతి ఒక్కరు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. అలా చదివి మంచి ఫలితాలు సాధించి ఉన్నత పదవులు అధిరోహించాలని హితవు పలికారు. ప్రభుత్వ ప్రభుత్వ విద్య బలోపేతంలో భాగంగా ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఏర్పరుచుకుని దాన్ని సాధించే దిశగా ప్రయత్నం చేయాలన్నారు. విద్యార్థి దశలో ఇతర విషయాలపై దృష్టి సారించకుండా చదువుపైనే మనసు లగ్నం చేసి తల్లిదండ్రులు, ఉపాధ్యా యుల ఆశలను నెరవేర్చాలని కోరారు. చిత్తశుద్ధి, పట్టుదలతో ప్రయత్నించిన వారికి విజయాలు తప్పక సొంతమవుతాయని విద్యార్థి, విద్యార్థినులకు చెప్పారు. విద్యార్థి దశలో ఇంటర్మీడియెట్ ఎంతో కీలకమని, మీరు ఏం సాధించాలనుకుంటున్నారో దానికి ఇక్కడే పునాది పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆగస్టు 21న ఐక్యూ జెడ్9ఎస్ ప్రో 5జీ, ఐక్యూ జెడ్9ఎస్ 5జీ విడుదల

**టెక్కలి, ఆగస్టు 5 ప్రభాతవార్త :** హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ తన అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐక్యూ జెడ్9ఎస్ సిరీస్‌ను 2024 ఆగస్టు 21న విడుదల చేయనుంది. ఐక్యూ జెడ్ సిరీస్ ఎప్పుడూ కదిలే యువ మల్టీ టాస్కర్‌ల కోసం రూపొందించబడింది. వారి వేగవంతమైన జీవనశైలికి అనుగుణంగా ప్రత్యేకమైన డిజైన్, పనితీరు అధునాతన కెమెరా సెటప్ ఖచ్చితమైన కలయికను వారు అభినందించారు. రాబోయే ఐక్యూ జెడ్9ఎస్ సిరీస్ ఫుల్లీ లోడ్ ఫర్ ది మెగా టాస్కర్స్ ప్రధానంగా కళాశాల విద్యార్థులు మరియు యువ నిపుణులు పని/అకడమిక్స్, సామాజిక జీవితం మరియు పాఠ్యేతర కార్యకలాపాలను సమతుల్యం చేస్తున్నారు మరియు వేగవంతమైన కనెక్టివిటీ మరియు అంతరాయం లేని వినోదం కోసం వారి అవసరాన్ని సమతుల్యం చేస్తున్నారు. ఐక్యూ జెడ్9ఎస్ సిరీస్ వారిని సులభంగా మల్టీటాస్క్ చేయడానికి శక్తివంతం చేస్తోంది. వారి బిజీ షెడ్యూల్‌ను సమర్థవంతంగా నిర్వహించడానికి మరియు రోజంతా కనెక్ట్ అవ్వడానికి వారికి సహాయపడుతుంది.

## రెండు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురికి గాయాలు




**కోటబొమ్మాళి, ఆగస్టు 5 ప్రభాతవార్త :** మండలం జాతీయ రహదారిలో స్థానిక సామాజిక ఆసుపత్రి సమీపంలో సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒడిశా గారబందకు చెందిన కారు డ్రైవర్ ముఖేష్ గాయపడ్డాడు. ఒరిస్సా నుంచి కోటబొమ్మాళి మండలం నిమ్మాడలో గల ఓ గ్రానైట్ కంపెనీకి వస్తుండగా కారు అదుపు తప్పి పక్కనున్న డివైడర్ నుంచి మరో రోడ్డుపైకి తుళ్లి పడుతుండగా నరసన్నపేట వైపు నుంచి వస్తున్న ఒక కంటైనర్ బలంగా ఢీకొనడంతో అవతలి డివైడర్ పైకి కారు తుళ్లి పడింది. దీనిలో ఉన్న కంపెనీ యజమాని కారు బెలూన్ సహాయంతో సురక్షితంగా బయట పడగా డ్రైవర్ ముఖేష్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ముఖేష్ స్థానిక సామాజిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇదిలా ఉండగా కోటబొమ్మాళి-కన్నేవలస బైపాస్ రోడ్డులో సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. బైపాస్ రోడ్డులో ఒక ద్విచక్ర వాహనానికి మరో ద్విచక్ర వాహనం ఓవర్‌టేక్ చేసే క్రమంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో సంతబొమ్మాళి మండలం ఆకుల సత్యవరం గ్రామానికి చెందిన వై.నీలకంఠం, బృందావనంకు చెందిన బి.ప్రసాద్‌లు, అలాగే కోటబొమ్మాళి మండలం తల్లిపేటకు చెందిన టి.సింహాచలం, జి.కృష్ణలు గాయపడ్డారు. ఈ మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## తల్లిపాలు అమృతంతో సమానం



**రణస్థలం, ఆగస్టు 5 ప్రభాతవార్త :** తల్లిపాలు అమృతంతో సమానమని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా మండలంలోని పిషిణి పంచాయతీలో పరిధిలో గల మాదిగపేటలో స్త్రీ శిశు సంక్షేమశాఖ, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ ఝాన్సీ ఆద్వర్యంలో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు భాగంగా సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి దివ్య ఔషదం లాంటిదన్నారు. రోగ నిరోధకశక్తిని పెంచుతాయన్నారు. తల్లిపాలు సమృద్ధిగా అందుతున్న పిల్లలు ఆరోగ్యవంతమైన ఎదుగుదలను పొందుతారన్నారు. నేటి ఆధునిక పోకడలతో తల్లులు వారి బిడ్డలకు పాలు అందివ్వడం నామోషిగా బావిస్తున్నట్లు వివిధ అధికారిక నివేధికలు బహిర్గతం చేస్తుండడం దిగ్భ్రాంతిని కలిగిస్తోందన్నారు. బిడ్డకు జన్మనిచ్చిన అరగంటలో తల్లి పాలివ్వడం వలన ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్న విషయాన్ని పెడచెవిన పెడుతున్న దాఖలాలు కొకొల్లలుగా కనిపిస్తున్నాయన్నారు. ఈ పాలివ్వడం వల్ల శిశువుకు సంపూర్ణ ఆహారంతో పాటు నాణ్యమైన ప్రోటీన్లు అందించవచ్చని బిడ్డ మెదడు వికాసానికి తోడ్పాడుతో లాక్టోజ్ వల్ల కాల్షియం నిల్వలు వృద్ధి చెందుతాయన్నారు. ఈ అంశాలను అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది సమాజంలో విరివిగా అవగాహన కార్యక్రమాలు, సదస్సులు ఏర్పాటు చేసి బహిత్గతమైతే చక్కని ఫలితాలను చూడగలమన్నారు. తల్లిపాలు అన్ని రోగాలను నివారించే దివ్య ఔషదం వంటిదన్న ప్రచారాన్ని విస్తృత పరుచనున్నట్లు తెలిపారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి కెవి రమణ మాట్లాడుతూ తల్లిపాలు వల్ల బిడ్డలకు జరిగే ఆరోగ్యవంతమైన మేలుపై విస్తృత ప్రచారం చేస్తామన్నారు.

## సంఘాలు ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా పని చేయాలి

- ఎం.ఎం.ఎస్.ప్రెసిడెంట్ ధనలక్ష్మి



**ఆముదాలవలస, ఆగస్టు 5 ప్రభాతవార్త :** మహిళా స్వయంశక్తి సంఘాలు తీసుకున్న రుణాల నుంచి వారి కుటుంబా లకు ఆదాయాభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ప్రభుత్వ ఆశయానికి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి కోరారు. సోమవారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్ని సంఘాలు పంచ సూత్రాలను పాటిస్తూ ఏ గ్రేడ్‌లో ఉండాలన్నారు. పొదుపు నిల్వల నుంచి సభ్యురాల అవసరం మేరకు అప్పులు వాడుకుని సక్రమంగా తిరిగి చెల్లించాలన్నారు. సంఘంలో ఆర్థిక లావాదేవీలు అన్నింటిని పుస్తక నిర్వహణలో సభ్యు లందరకు అర్థమైనట్లు రికార్డులు రాపించుకోవాలని సూచించారు. శ్రీనిధి బ్యాంకు ద్వారా వాడుకున్న డబ్బుల నుంచి ఆదాయాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. వెలుగు ఎపిఎం పైడి కూర్మారావు మాట్లాడుతూ ఉమెన్ లీడ్ ఎంటర్‌ప్రైజెస్ స్థాపన కోసం సంఘాలలో సభ్యులు వ్యక్తిగతంగా బ్యాంకుల నుంచి రుణం పొందవచ్చునని తెలిపారు. తీసుకున్న రుణాలతో వస్తు తయారీ రంగంలో యూనిట్లను స్థాపించుకోవాలని సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ఉపాధ్యక్షురాలు ఉషారాణి, కోశాధికారి, రేణుక, కార్యదర్శి వేణమ్మ, ఉపకార్యదర్శి రోజాతో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు, అకౌంటెంట్ రోజా, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## హిజ్రాల జన్మదిన వేడుకలకు హాజరైన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్



**రణస్థలం, ఆగష్టు 5 ప్రభాతవార్త :** మండలంలోని రెడ్డిక మెంటాడ గ్రామంలో సోమవారం జరిగిన హిజ్రాల జన్మదిక వేడుకలకు ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు హిజ్రాలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హిజ్రాల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ ఫథకాలు అమలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు పిసిని జగన్నాధంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై రాజాంలో నిరసన సెగలు



**రాజాం, ఆగస్టు 5 ప్రభాతవార్త :** సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేయాలంటూ రాజాం నియోజకవర్గంలో మాల కులస్తుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉన్న నాలుగు మండలాలకు సంబంధించి ఉపాధ్యాయులు, మహిళలు, నిరుద్యోగులు, యువత తరలి వచ్చి స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తూ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోకపోతే మాలలంతా ఏకమై సుప్రీంకోర్టు గోడలు బద్దలయ్యే వరకు నిరసన కార్యక్రమాలు, ఆందోళనలను నిర్వహిస్తామని తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వలన ఎస్సీల మధ్య ఐక్యత తగ్గి మాలో మాకే కుల వివక్ష రేపేలా చేస్తుందని తెలిపారు. తక్షణమే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పునఃపరిశీలన చేసి ఎస్సీ కులస్తులంతా ఒకే తాటిపైకి ఉండేటట్లు తీర్పును వెలువరించాలని తెలిపారు. కార్యక్రమంలో నాలుగు మండలాలకు సంబంధించి మాల నాయకులు, మహిళలు, ఉపాధ్యాయులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ కేంద్రాల్లో

## కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త :** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్స వాలు కొనసాగుతున్నాయి. అంగన్వాడీ ప్రీ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ కాళ్ల దిలీప్ యాదవ్, సూపర్‌వైజర్ సుజాత, ఎఎన్ఎం శాంతి, మహిళా పోలీస్ సుమిత, అంగన్వాడీ కార్యకర్తలు కోమలి, సురేఖ, జ్యోతి, పాతిమ, పుణ్యావతి తదితరులు పాల్గొన్నారు. టి.బరంపురం పంచాయతీ కె.శాసనాంలో తల్లిపాల వారోత్సవాల్లో ఎంపిపి బోర పుష్ప, సర్పంచ్ కారంగి త్రినాధరెడ్డి, మాజీ ఎంపిపి కారంగి మోహనరావు పాల్గొ న్నారు. బొడ్డబడ, కీర్తిపురం, కొళిగాం, పాయితారి, మశాఖపురంలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఇన్నీసుపేట అంగన్వాడీ 1, 2 కేంద్రాల్లో కూడా తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. మున్సిపాలిటీ 7, 8 వార్డుల్లో జరిగిన కార్యక్రమాల్లో రంగాల శ్రీనివాస్‌రెడ్డి, పటాన రాజేశ్వరి, విజయ, పూనా సంతోష్, కౌన్సిలర్ మధు, బచ్చు దొరబాబు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో శ్రీనందం సుబ్బారావు స్వామి మృతి



**ఆముదాలవలస, ఆగస్టు 5 ప్రభాతవార్త :** ఆముదాలవలస మండలంలో గాజులకొల్లివలస గ్రామం సమీపంలో అతి ప్రాచీనమైన సంగమేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో గత 43 సంవత్సరాలుగా భక్తులకు, సాధకులకు ఆధ్యాత్మిక మార్గంలో దిశా నిర్దేశం చేసి అందరి మన్ననలు పొందిన సుబ్బారావు స్వామిజీ (84) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఈయన 1981లో సంగమేశ్వర కొండపై ఒక చిన్న కుటీరం నిర్మించుకుని దేవుని ఆదేశం మేరకు అక్కడకు చేరారు. ఆయన జీవనశైలిని గమనించిన కొంత మంది శిష్య బృందం వారికి కొండ దిగువన సకల సదుపాయాలతో ఒక శాశ్వత భవనాన్ని నిర్మించారు. 2005 నుంచి ఆయన అక్కడే నివాసం ఉంటూ పరిసర ప్రాంతాల్లో భక్తుల కోరిక మేరకు వారి ఇళ్లకు వెళ్లి వారు పెట్టిన ఆహారాన్ని స్వీకరించి తిరిగి తన ఆశ్రమానికి వచ్చేవారు. ముఖ్యంగా ఆయన ఎవరి నుంచి ఏది ఆశించేవారు కాదు. ఆ భక్తులు పెట్టిన ఒక్క పూట ఆహారం మాత్రమే తినేవారు. తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం స్వామిజీ స్వస్థలం. ఆయన అవివాహితుడు. కానీ ఈ పరిసర ప్రాంతాల్లో కొన్ని వందల మంది శిష్య బృందం ఆయనను కుటుంబ సభ్యులుగా భావించేవారు. ఆయన అంత్యక్రియలు సంగమేశ్వర ప్రాంతంలో నిర్వహించారు.

## శ్రీ ముఖలింగంలో శివస్వాములు సందడి



**జలుమూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పిలువబడుతున్న జలుమూరు మండలం లోని శ్రీముఖలింగం పుణ్యక్షేత్రాన్ని ఒడిషా రాష్ట్ర శివభక్తులు సోమవారం ఉదయం సందర్శించారు. ఒడిషా రాష్ట్రానికి చెందిన రాయగడ, పర్లాకిమిడి పలు ప్రాంతాల నుంచి స్వామిని దర్శించి అక్కడ నుంచి కాలనడకన రావివలస మల్లికార్జున స్వామిని దర్శించారు.

## జ్యూట్ మిల్లు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి




**జలుమూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** చట్ట విరుద్ధంగా జ్యూట్ మిల్లును మూసేసిన నెల్లిమర్ల జ్యూట్‌మిల్లు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఐఎఫ్‌టియు నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.అప్పలసూరి, బి.గీత మాట్లాడుతూ యాజమాన్యం ఏకపక్షంగా నోటీసులు ఇస్తూ కార్మిక హక్కులను కాలరాస్తోందన్నారు. చట్టవిరుద్ధంగా నో వర్క్ నో పే సూత్రాన్ని వర్తింపచేస్తోందని విమర్శించారు. వాస్తవానికి లే ఆఫ్ అమలు చేయాల్సి ఉన్నా, ఎంతో కాలం నుండి పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్‌గా మార్చాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మిల్లు తెరవాలని డిమాండ్ చేశారు. అలాగే నెల్లిమర్ల జ్యూట్ మిల్లు తెరవాలని భోగాపురం మండలం ముంజేరులో ఎమ్మెల్యే లోకం మాధవిని ఆమె నివాసంలో ఐఎఫ్‌టియు నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, బి.గీత, కె.అప్పలసూరి కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

# శ్రీకాకుళం వార్త



## చదువు సంస్కారమే మనకు ఆస్తి : ఎమ్మెల్యే కూన



**బూర్జ, ఆగస్టు 5 ప్రభాతవార్త :** చదువు సంస్కారమే మనందరికీ ఆస్తి అంతస్తులని ఆముదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం బూర్జ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముందుగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఇంటర్మీడియెట్ విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో గుర్తింపు ఉండాలంటే చదువు తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. గతంలో ప్రాథమిక విద్యకు బలోపేతం చేసింది తెలుగుదేశం పార్టీ అని ఆయన అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, పెన్నులు, బ్యాగులు, బెల్టులు, యూనిఫాంలు అందిస్తున్నామన్నారు. కార్పోరేట్ విద్యా సంస్థలకు ధీటుగా పని చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చదివించి ఉన్నతులుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలని ఆయన కోరారు. మళ్లీ మధ్యాహ్న భోజన పథకం జూనియర్ కళాశాల విద్యార్థులకు ఏర్పాటు చేసేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు, తెలుగుదేశం పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు అనెపు రామకృష్ణనాయుడు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పైడి సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో చేరేవారిలో ఎక్కువమంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారేనని వారికి ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేయడం విద్యార్థుల అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు శ్రీరాములునాయుడు, నియోజకవర్గం నాయకుడు జగన్నాధం నాయుడు, టీడీపీ నాయకులు పీరుకట్ల సీతబాబు, పీరుకట్ల ప్రభాకర్, తహశీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపిడిఓ శ్రీనివాసరావు, బూర్జ కళాశాల ప్రిన్సిపాల్, ఎంఈఓలు తవిటినాయుడు, విద్యాశాఖ అధికారులు శ్యాంసుందరరావు, ధనుంజయరావు, ఎంపీటీసీ పోలినాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే కూన



**ఆముదాలవలస, ఆగస్టు 5 ప్రభాతవార్త :** విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ప్రతి పనిలోనూ అవినీతి జరిగిందని వివరించారు. ఇప్పుడు వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెరవేర్చడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివని అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని మంచి ఉద్యోగాలు సంపాదించాలని విద్యార్థులకు సూచించారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని విద్యాసాగర్, తమ్మినేని చంద్రశేఖర్, కిల్లి మార్కండేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుల ఎంపికలు ఈ నెల 10న

**నెల్లిమర్ల, ఆగస్టు 5 ప్రభాతవార్త :** అనకాపల్లిలో ఆగసు 30 నుంచి మూడు రోజుల పాటు జరుగునున్న రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరీల పురుషుల, మహిళల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనబోయే జిల్లా జట్ల ఎంపిక కార్యక్రమం ఆగస్టు 10వ తేదీన కొండవెలగాడలోని చల్లా రాము వెయిట్ లిఫ్టింగ్ శిక్షణా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు బెల్లాన లక్ష్మీ నరేంద్ర, కార్యదర్శి చల్లా రాము సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డు, ఇండియన్ వెయిట్‌లిఫ్టింగ్ ఫెడరేషన్ ఐడి కార్డు,గూగుల్ ఫారంతో హాజరు కావాలని వారు సూచించారు. వివరాలకు 9490949759 నంబరుకు సంప్రదించాలని వారు సూచించారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**రణస్థలం, ఆగస్టు 5 ప్రభాతవార్త :** గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం రణస్థలంలోని జె.ఆర్.పురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. 16వ నెంబర్ జాతీయ రహదారిపై ఉదయం 3 గంటల సమయంలో గుర్తు తెలియని వాహనం ఢాకొని గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందినట్లు ఎస్ఐ కె.గోవిందరావు తెలిపారు. శ్రీకాకుళం నుండి విశాఖపట్నం వైపు వెళుతున్న రోడ్డుపై ఈ ప్రమాదం జరిగిందని మృతి చెందిన వ్యక్తి వయస్సు 40-45 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. ఎడమ చేయి మోచేయిపై నాగేసు-రుప అను పచ్చబొట్టు, ఎడుమ పక్క ఛాతిపై అమ్మ అనే పచ్చబొట్టు, కుడి మోచేయిపై రూప అనే పచ్చబొట్టు ఉన్నాయని, నలుపురంగు లోవరు, మెరూన్ కలుపు డిజైన్ షర్టు, మెడలో నల్లని తాడుతో రుద్రాక్ష ఉందని చెప్పారు. ఎవరికైనా వివరాలు తెలిస్తే 6309990850 నెంబర్‌కు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.



అమరావతి సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్లు అంబేద్కర్, శ్యాంప్రసాద్, స్వప్నిల్.



నరసన్నపేట జనసేన పార్టీ కార్యాలయంలో నరసన్నపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బలగ ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా నరసన్నపేటలో ర్యాలీ నిర్వహించారు. ప్రభాతవార్త-జలుమూరు

# చరిత్ర సృష్టించిన మహిళల టేబుల్ టెన్నిస్ టీమ్

## పారిస్ ఒలింపిక్స్‌లో మనికా, శ్రీజ, అర్చనల హవా

### పరుగులో సెమీస్‌కు కిరణ్ పహాల్

### గోల్ఫ్‌లో నిష్క్రమించిన శుభంకర్, గగన్‌జిత్




**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల టేబుల్ టెన్నిస్‌లో భారత్ టీమ్ సంచలనం సృష్టించింది. టేబుల్ టెన్నిస్ టీమ్ ఈ వెంట్‌లో క్వార్టర్స్‌కు భారత్ చేరింది. ప్రిక్వార్టర్స్‌లో 3-2 తేడాతో రొమేనియాపై విజయం సాధించింది. దీంతో మనికా బాత్రా, తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ, అర్చనా కామత్‌లతో కూడిన త్రయం ఒలింపిక్స్‌లో టేబుల్ టేబుల్ టెన్నిస్ మహిళల టీమ్ ఈవెంట్‌లో క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్న తొలి భారత్ జట్టుగా చరిత్ర లిచంచింది. సోమవారం జరిగిన టేబుల్ టెన్నిస్‌లో తొలుత డబుల్స్‌లో ఆకుల శ్రీజ, అర్చనా కామత్ జోడీ అద్భుతంగా ఆడి మూడు గేమ్‌ల్లోనూ ఆధిక్యంలో నిలిచింది. 11-9, 12-10, 11-7తో దయాకోను, సమర ఎలిజబెటాను ఓడించడంతో భారత్ ఆధిక్యం దిశగా దూసుకెళ్లింది. ఆ తర్వాత సింగిల్స్ మెదటి మ్యాచ్‌లో మనికా బత్రా చెలరేగిపోయింది. 11-5, 11-7, 11-7తో బెర్నాడెట్టేను మట్టికరిపించింది. తర్వాత రొమేనియా పుంజుకుంది. వరుసగా రెండు మ్యాచ్ల్లో నెగ్గి 2-2తో స్కోరును సమం చేసింది. హోరాహోరీగా సాగిని సింగిల్స్ రెండో మ్యాచ్‌లో శ్రీజ 11-8, 4-11, 11-7, 6-11, 8-11 ఎలిజబెటా చేతిలో పోరాడి ఓడింది. మూడో మ్యాచ్‌లో అర్చనా కామత్ 5-11, 11-8, 7-11, 9-11తో బెర్నాడెట్టే చేతిలో పరాజయం చవిచూసింది. ఫలితాన్ని తేల్చే ఐదో మ్యాచ్‌లో దయాకోనుపై తొలి గేమ్‌లో మనికా 11-5తో సునాయసంగా గెలిచింది. రెండో గేమ్‌లో ప్రత్యర్థి నుండి గట్టి పోటీ ఎదురైనా 11-9తో నెగ్గింది. కీలకమైన మూడో గేమ్‌లో మనికా 0-2తో వెనకబడినా, తదుపరి పుంజుకుని 8-5తో ఆధిక్యంలో నిలిచింది. తర్వాత ప్రత్యర్థి జోరు పెంచడంతో భారత్ త్రయం విజయంపై ఉత్కంఠ నెలకొంది. చివరకు మనికా 11-9తో మూడో గేమ్‌ను సొంతం చేసుకోవడంతో భారత్ క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది.

**షూటింగ్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో పోరు**

పారిస్ ఒలింపిక్స్ షూటింగ్‌లో భారత్‌కు మరో కాంస్య పతకం సాధించే అవకాశం లభించింది. స్కీట్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్ షూటర్లు మహేశ్వరి చౌహాన్-అనంత్‌జిత్ సింగ్ కాంస్య పతక పోరుకు అర్హత సాధించారు. మూడు రౌండ్లలో కలిపి భారత్ 146 పాయింట్లు దక్కించుకుని నాలుగో స్థానంలో నిలిచింది. చైనా జోడీ జియాంగ్, జియాన్లిన్ కూడా 146 పాయింట్లు సాధించి మూడో స్థానంలో నిలిచింది. మూడు రౌండ్లలో మహేశ్వరి వరుసగా 24, 25, 25 (మొత్తం 74), అనంత్ 25, 23, 24 (మొత్తం 72) సాధించారు.

**మెరుగైన ప్రదర్శన చేసి సెమీస్‌కు కిరణ్ పహాల్**

అథ్లెటిక్స్ మహిళల 400 మీటర్ల పరుగు తొలి రౌండ్‌లో కిరణ్ పహాల్ మెరుగైన ప్రదర్శన చేసింది. హీట్ 5లో 52.51 సెకన్లలో పరుగు పూర్తి చేసి ఏడో స్థానంలో నిలిచింది. దీంతో సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించేందుకు రేపిచేంజ్ రౌండ్ రూపంలో మరో అవకాశం దక్కించుకుంది. రేపిచేంజ్ రౌండ్ ఈ నెల 6వ తేదీన ప్రారంభం కానుంది.

**గోల్ఫ్‌లో నిరాశే**

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ గోల్ఫ్ ప్లేయర్లు నిరాశనే మిగిల్చారు. విశ్వ క్రీడల్లో గోల్ఫ్ ప్లేయర్లు శుభంకర్, గగన్‌జిత్ ఆట ముగిసింది. పారిస్ వేదికగా జరిగిన గోల్ఫ ఇండివిజ్యువల్ స్ట్రోక్ ప్లే రౌండ్-4లో శుభంకర్, గగన్‌జిత్‌లు ఇరువురూ నిష్క్రమించారు. ఈ పోటీలో శుభంకర్ 283 స్కోర్‌తో 40వ స్థానానికి పరిమితం కావాల్సి వచ్చింది. అలాగే గగన్‌జిత్ 285 పాయింట్లతో 45వ స్థానానికి చేరుకోవడంతో పోటీ నుండి వైదొలగాల్సి వచ్చింది. అయితే గోల్ఫ్‌లో తక్కువ స్కోర్‌తో ఉన్న ప్లేయర్లు మెరుగైన ర్యాంక్ దక్కించుకోవడం విశేషం.



# పాక్ పర్యటనకు భారత్ నో

## రూ.544 కోట్లతో ప్లాన్ బి.. ఛాంపియన్ ట్రోఫీ కోసం ఐసిసి ప్రత్యామ్నాయం

**ఢిల్లీ:** ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీ-2025 టోర్నీ నిమిత్తం పాకిస్థాన్ పర్యటనకు భారత్ అంగీకరించకపోవడంతో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రత్యామ్నాయంపై దృష్టిసారించింది. ఇందులో భాగంగా ఛాంపీయిన్ ట్రోఫీ కోసం 544 కోట్ల రూపాయలతో ప్లాన్ బిని ప్రతిపాదించింది. ఇదే సమయంలో ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఎలా సిద్ధమైందనే దానిపై ఇప్పటికీ ఈ విషయంపై ఏమీ చెప్పలేకుండా ఉంది. భారత్ జట్టు పాకిస్థాన్ వెళ్లి ఛాంపియన్స్ ట్రోఫీ ఆడే అంశంపై ఇంకా పాక్ క్రికెట్ బోర్డు ఆశతో ఎదురు చూస్తూనే ఉంది. అంతేకాకుండా శ్రీలంకలో జరగబోయే ఐసీసీ టోర్నీకి తాము రాబోమని, ఇలా రకరకాలుగా భారత్‌పై పాక్ వత్తిడి తెచ్చే యత్నం చేస్తోంది. అయినా పాక్ వెళ్లే విషంలో ఏ మాత్రం భారత్ నిర్ణయంలో ఎటువంటి మార్పు వచ్చే అవకాశాలు మాత్రం కనిపించడం లేదు. దీంతో పాక్ ఛాంపీయన్ ట్రోఫీకి సంబంధించిన సన్నాహాలు సందిగ్ధంగా మారాయి. అయితే దీనిపై క్రికెట్ కౌన్సిల్ సన్నద్ధమవుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఆడేందుకు టీమిండియా పాకిస్థాన్ వెళ్లే అవకాశాలు కనిపించకపోవడంతో ఇటువంటి పరిస్థితిని ఎదుర్కొనేందుకు క్రికెట్ కౌన్సిల్ 544 కోట్ల రూపాయలతో ప్లాన్ బితో సిద్ధంగా ఉంది. కొలంబోలో ఇటీవల ముగిసిన వార్షిక సమావేశంలో ఐసీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఇతర బోర్డు సభ్యుల ముందు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) ఇచ్చిన 65 మిలియన్ డాలర్లు (544 కోట్ల రూపాయలు కంటే ఎక్కువ)కు సంబంధించిన ప్లాన్ బిలో సమాచారం అందించింది. ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ కోసం ఈ మొత్తాన్ని పాకిస్థాన్‌కు ఇప్పటికే ఐసీసీ అందించినట్లు సమాచారం. ఈవెంట్ కోసం పిసిబి అందుకున్న మొత్తం, టోర్నమెంట్ కోసం టీమిండియా పాకిస్థాన్‌కు వెళ్లకపోవడం వల్ల అయ్యే ఖర్చులను కూడా కవలర్ చేస్తుంది. అంటే పిసిబి అదనంగా మరింత నిధులు అందిస్తోంది. ఈ సొమ్ముతో పాకిస్థాన్ వెలుపల వేరే వేదికలో టీమిండియా, పాక్ మధ్య జరిగే మ్యాచ్‌లను నిర్వహించేందుకు ఉపయోగించనుంది. అంటే భారత్, పాక్ మధ్య జరిగే మ్యాచ్‌లు హైబ్రీడ్ పద్ధతిలో నిర్వహించే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. ఈ పద్ధతిన శ్రీలంక లేదా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా దేశాల్లో జరిపే విషయమై ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ పరిశీలిస్తోంది. హైబ్రీడ్ పద్ధతిన పాక్‌తో మ్యాచ్‌ల ఆడేందుకు ఇప్పటికే భారత్ ముందుకువచ్చినా, అందుకు పాక్ క్రికెట్ బోర్డు వ్యతిరేకించింది. అయితే క్రికెట్ కౌన్సిల్ మాత్రం ప్రత్యామ్నాయంలో భాగంగా హైబ్రీడ్ పద్ధతిన భారత్, పాక్ మధ్య మ్యాచ్ నిర్వహించేందుకు నిమిత్తమే ప్లాన్ బిని తెరముందుకు తెచ్చింది.

# పారిస్‌లో భారత్ హాకీ దూకుడు



## నేడు సెమీఫైనల్ పోరు

## విశ్వ క్రీడల్లో భారత్‌కు మంచి ట్రాక్ రికార్డు

## గత ఒలింపిక్స్‌లో హాకీ ఖాతాలో 12 పతకాలు

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ హాకీ జట్టు దూకుడును ప్రదర్శిస్తోంది. ఇప్పటికే క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ నంబర్ 2 బ్రిటన్‌ను ఓడించి సెమీస్‌కు చేరింది. 6న సెమీ ఫైనల్ మ్యాచ్‌కు సిద్ధమైంది. ఏ మైనా ఈ ఒలింపిక్స్‌లో కూడా పతకాన్ని సాధించాలనే పట్టుదలతో భారత్ హాకీ జట్టు ఉంది. కాగా గత విశ్వ క్రీడల్లో భారత్ హాకీ జట్టుకు మంచి ట్రాక్ రికార్డు ఉంది. ఇప్పటి వరకూ జరిగిన గత ఒలింపిక్స్ క్రీడల్లో భారత్ హాకీ జట్టు 12 పతకాలను సాధించింది. వీటిలో 8 స్వర్ణ పతకాలు, 3 కాంస్య పతకాలు, ఒక రజత పతకం ఉన్నాయి. 1928లో జరిగిన ఆమ్ స్టర్ డామ్ ఒలింపిక్స్‌లో ఫైనల్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌ను 3-0తో ఓడించిన భారత్ హాకీ జట్టు తన ఖాతాలో తొలి పతకాన్ని నమోదు చేసింది. ఒలింపిక్స్‌లో భారత్‌కు ఇదే తొలి, బంగారు పతకం కావడం విశేషం. అలాగే 1932లో లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో భారత్ మరోసారి స్వర్ణ పతకాన్ని ముద్దాడింది. ఈ ఫైనల్స్‌లో భారత్ హాకీ జట్టు అమెరికాను 24-1తో ఓటమిపాల్చేసింది. ఒలింపిక్స్ హాకీ చరిత్రలో ఇది అతి పెద్ద విజయంగా నమోదైంది. అలాగూ 1936లో బెర్లిన్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో దిగ్గజ ప్లేయర్ ధ్యాన్య చంద్ నేతృత్వంలో భారత్ జట్టు జర్మనీని 8-1 తేడాతో ఓడించింది. దీంతో హ్యాట్రిక్ గోల్డ్ మెడల్స్‌ను సాధించింది. కాగా రెండో ప్రపంచ యుద్ధం కారణంగా 1940, 1944లో ఈ విశ్వ క్రీడలు జరగ లేదు. తదుపరి 1848లో లండన్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో బంగారు పతకాన్ని సాధించింది. స్వాతంత్ర్యం అనంతరం భారత్ హాకీ జట్టు సాధించిన తొలి పతకం ఇదే కావడం గమనార్హం. ఇక 1952 హెల్సింకి ఒలింపిక్స్‌లో నెదర్లాండ్‌ను ఓడించి భారత్ బంగారు పతకాన్ని సాధించింది. వరుసగా భారత్ కాతాలో ఇది ఐదో గోల్డ్ మెడల్‌గా నమోదైంది. 1956 మెల్ బోర్స్ ఒలిపిక్స్‌లో పాకిస్థాన్‌ను ఓడించి భారత్ హాకీ జట్టు మరో స్వర్ణాన్ని సాధించింది. దీంతో ఒలిపింక్స్‌లో భారత్ హాకీ జట్టుకు వరుసగా 6వ బంగారు పతకంగా రికార్డు చోటు చేసుకుంది. అదేవిధంగా 1960 రోమ్ ఒలింపిక్స్‌లో ఫైనల్‌లో పాకిస్థాన్‌పై భారత్ హాకీ టీమ్ ఓడిపోయింది. అయితే రెండో స్థానంలో ఉండటంతో భారత్‌కు రజత పతకం దక్కింది. 1964 టోక్యో ఒలిపిక్స్‌లో పాకిస్థాన్‌పై భారత్ ప్రతీకారాన్ని తీర్చుకుంది. ఈ ఒలిపింక్స్‌లో పాకిస్థాన్‌ను ఓడించి మరో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. 1968 మెక్సికో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం, 1972 మ్యూనిచ్ ఒలింపిక్స్‌లో సెమీ ఫైనల్లో పాక్ చేతిలో ఓడిన భారత్ హాకీ టీమ్ కాంస్యం సాధించింది. 1980 మాస్కో ఒలింపిక్స్‌లో ఫైనల్‌లో స్పెయిన్‌ను ఓడించిన భారత్ మరో స్వర్ణాన్ని ఖాతాలో వేసుకుంది. ఇక 41 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత 2021 టోక్యో ఒలిపిక్స్‌లో భారత్‌కు కాంస్యం దక్కింది. 5-4 తేడాతో జర్మనీని ఓడించి పతకాన్ని దక్కించుకుంది. ఇప్పుడు ఈ పారిస్ ఒలిపిక్స్‌లో కూడా అదరగొట్టి మరో పతకాన్ని ఖాతాలో వేసుకోవాలని భారత్ హాకీ జట్టు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

# పారిస్‌లో భారత్ పురుషుల హాకీ టీమ్‌కు షాక్


## నిబంధనల ఉల్లంఘనపై డిఫెండర్ అమిత్ రోమిదాస్ సస్పెన్షన్



**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత పురుషుల జట్టుకు భారీ షాక్ తగిలింది. డిఫెండర్ అమిత్ రోహిదాస్ ఒక మ్యాచ్ సస్పెన్షన్‌కు గురయ్యాడు. అతడు తాజాగా గ్రేట్ బ్రిటన్‌తో జరిగిన క్వార్టర్ ఫనల్ మ్యాచ్‌లో హాకీ ఫెడరేషన్ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించాడని ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ (ఎఫ్ఐహెచ్) పేర్కొంది. ఈ మేరకు అమిత్‌ను ఒక మ్యాచ్ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఫెడరేషన్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. దీంతో అతడు ఒలింపిక్స్‌లో సెమీ ఫైనల్ మ్యాచ్‌కు దూరం కానున్నాడు కాగా ఈ నెల 6వ తేదీన జర్మనీతో టీమిండియా హాకీ జట్టు తలపడనుంది. దీంతో భారత్ ఈ మ్యాచ్‌లో 16 మందితో ఆడాల్సి ఉండగా, అమిత్ సస్పెండ్‌తో 15 మంది స్క్వాడ్‌తోనే బరిలోకి దిగాల్సి ఉంటుంది.

# రూ.15 లక్షల కోట్లు ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, ఆగస్టు 5:** దేశీయ స్టాక్ మార్కె ట్ సూచీలు సోమవారం భారీనష్టాల్లో ముగి సాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఆరంభంలోనే 2,400 పాయింట్ల నష్టంతో ట్రేడింగ్‌ను ఆరంభించిన సెన్సెక్స్, ఇంట్రాడేలో 2600 పాయింట్ల వరకు నష్టాల్లోకి జారుకుంది. నిఫ్టీ 24,300 దిగువన ఖాతా తెరిచిన నిఫ్టీ, ఓ దశలో 24వేల స్థాయిని కోల్పోయింది. ఆఖర్లో కాస్త కోలుకుని 24వేల ఎగువన ముగిసింది. దలాల్ స్ట్రీట్‌లో ఒక్కసారిగా ఏర్పడిన కుదుపు కారణంగా రూ.15 లక్షల కోట్లు ఆవిరైంది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలోని నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.457 లక్షల కోట్ల నుంచి రూ.442 లక్షల కోట్లకు పడిపోయింది. చివరికి సెన్సెక్స్ 2,222.55



పాయింట్లు నష్టపోయి 78,759.40 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 662 పాయింట్లు నష్టపోయి 24,055 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.02గా ఉంది. హిందుస్థాన్ యూనిలీర్, నెస్లే ఇండియా వంటి షేర్లు మాత్రమే లాభాల్లో కొనసాగా యి. టాటా మోటార్స్ 7.32శాతం, అదానీ పోర్ట్స్ 5.93శాతం, టాటా స్టీల్ 5.31శాతం, ఎస్‌బిఐ 4.34శాతం, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ 4.19శాతం ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 75.35డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు 2,465 డాలర్ల స్థాయిలో కొనసాగింది. అమెరికాలో జులైనెలలో ఉద్యోగాల కల్పన అంచనాల కంటే నెమ్మదించింది. దీంతో మాంద్యం ముంచుకొస్తుందనే ఊహాగానాలు బలపడ్డాయి. వ్యవసాయేతరరంగాల్లో జులై నెలలో 1.14 లక్షల ఉద్యోగాలు మాత్రమే నమోదైనట్లు అక్కడి లేబర్ డిపార్ట్‌మెంట్ వెల్లడించింది. వాస్తవానికి ఇది 1.75 లక్షల వరకు ఉండొచ్చని ముందుగా అంచనా వేశారు. జనాభావృద్ధికి అనుగుణంగా ఉపాధి అవకాశాలను కల్పించాలంటే ఈ సంఖ్య 2 లక్షల వరకు ఉండాలని గణాంకాలు చెబుతున్నాయి. వాస్తవంగా ఆ సంఖ్య చాలా దిగువన ఉండడంతో మాంద్యం రావొచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. మరోవైపు అక్కడ నిరుద్యోగిత రేటు 4.3 శాతానికి చేరుకుంది.

# నేటి నుంచే ఆర్‌బిఐ మానిటరీ పాలసీ మీట్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ఆగస్టు 6 నుంచి 8 వరకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మానిటరీ పాలసీ కమిటీ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో వడ్డీరేట్లను తగ్గిస్తారా లేదా అనేది నిర్ణయించనున్నారు. ఆర్‌బిఐ ఫిబ్రవరి 2023 నుంచి దేశంలో వడ్డీరేట్లను స్థిరంగా కొనసాగిస్తోంది. మానిటరీ పాలసీకి సంబంధించి వివరాలనుఆగస్టు 8న ఆర్‌బిఐగవర్నర్ వెల్లడించనున్నారు. ఆర్‌బిఐ సమావేశం వేళ అందరి దృష్టి రెపో రేటు పైనే ఉంది. దాదాపు ఏడాదిన్నరగా ఆర్‌బిఐ రెపోరేటును 6.5శాతం వద్ద స్థిరంగా ఉంచింది. ఈ సారి కూడా రెపోరేటులో ఎలాంటి మార్పు ఉండబోదని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. వడ్డీరేట్లను తగ్గించే ముందు ఆర్‌బిఐ మరికొంత కాలం వేచి ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ద్రవ్యోల్బణం పెరుగుతుందనే భయంతో ప్రస్తుతం ఆర్‌బిఐ రెపోరేటులో ఎలాంటి మార్పును చేయడం లేదు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ కూడా వడ్డీరేట్లను స్థిరంగా ఉంచింది. ఫెడరల్ రిజర్వ్ భవిష్యత్తులో వడ్డీరేట్లను తగ్గించే సూచనలు కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో ఆర్‌బిఐ ద్రవ్య విధాన




కమిటీ సమావే శానికి ప్రాధాన్యత సంతరించుకుంది. దేశ ఆర్థిక వృద్ధిరేటు కూడా సరైన వేగాన్ని కొనసాగిస్తోందని నిపుణులు చెబుతున్నారు. చివరి సారిగా ఫిబ్రవరి 2023లో సెంట్రల్ బ్యాంకు రెపోరేటును 6.5 శాతానికి పెంచింది. దీని తర్వాత 7 సార్లు దానిలో ఎటువంటి మార్పు చేయలేదు. ప్రస్తుతం ద్రవ్యోల్బణం కూడా 5.1శాతంగా ఉంది. ఇది మరింత తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. ద్రవ్యోల్బణం తగ్గితే ఆర్‌బిఐ వడ్డీరేట్లను తగ్గించే అవకాశం ఉంది. ద్రవ్యో ల్బణాన్ని 4శాతం వద్దే ఉంచాలనుకుంటున్నామని ఆర్‌బిఐ గత సమావేశం తర్వాత చెప్పారు. నిర్ణయించుకోవడానికి వారికి మూడు నెలల సమయం ఇచ్చినట్లు తెలిపారు.

# 70 యేళ్లకు గౌతమ్ అదానీ రిటైర్‌మెంట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ తన వారసత్వ ప్రణాళికను ప్రకటించారు. 70యేళ్ల వయసులో బాధ్యతల నుంచి వైదొలగనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆయన వయసు 62 యేళ్లు. 2023లో తన కుమా రులకు వ్యాపారాలను అప్పగించనున్నట్లు తెలిపారు. ఈ విషయాలను ఆయన తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. బాధ్యతల బదిలీ ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగా, సజావుగా జరగాలని రెండో తరానికి సూచించి నట్లు అదానీ పేర్కొన్నారు. ప్రస్తుతం అదానీ గ్రూప్ కంపెనీల మార్కెట్ విలువ దాదాపు 213 బిలియన్ డాలర్లు. మొత్తం 10 నమోదిత సంస్థలు ఉన్నాయి. మౌలికం, పోర్టులు, షిప్పింగ్, సిమెంట్, స్వచ్ఛ ఇంధనం, విమానాశ్రయాలు, మీడియా సహా పలు రంగాల్లోకి అదానీ గ్రూప్ విస్తరించింది. తన తర్వాత వ్యాపారాలను ఉమ్మడిగా నిర్వహిస్తారా లేక ఎవరికి వారు వేరుగా ఉంటారా అని కుమారులు కరణ్, జీత్‌లతో పాటు సోదరుల వారసులు ప్రణవ్, సాగర్‌లను ప్రశ్నించినట్లు ఈ ఇంటర్వ్యూలో గౌతమ్ అదానీ వెల్లడించారు.



# ఆరోగ్య బీమాపై జిఎస్‌టి..

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంపై వస్తు, సేవల పన్ను తొలగించాలన్న డిమాండ్ల వేళ ఆసక్తికర గణాంకాలను కేంద్రం పార్లమెంట్ ముందుంచింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంలపైనే రూ.8,263 కోట్ల జిఎస్‌టి రూపంలో వసూలైనట్లు కేంద్రం పార్లమెంట్‌కు తెలిపింది. ఈ మేరకు లోక్ సభ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి సోమవారం లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలపై జిఎస్‌టిని తొలగించాలని ఇటీవల కేంద్రమంత్రి గడ్కరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు. తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ కూడా ఇదే తరహా విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో వీటిని తొలగించాలంటూ పలు విజ్ఞప్తులు వచ్చినట్లు పంకజ్ చౌధరి వెల్లడించారు. ఈ రెండు రకాల బీమా ప్రీమియంలపై ప్రస్తుతం 18శాతం చొప్పున జిఎస్‌టి వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే పేదలు, దివ్యాంగుల కోసం ఉద్దేశించిన రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన, యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్, జన ఆరోగ్య బీమా పాలసీ, నిర్మయ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ వంటి కొన్ని రకాల



బీమీ పాలసీ ప్రీమియంలను జిఎస్‌టి నుంచి మినహాయించినట్లు చౌధరిచెప్పారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.8,262.94 కోట్లు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.7,638 కోట్లు, 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.5,354 కోట్లు ఆరోగ్య బీమాపై జిఎస్‌టి రూపంలో వచ్చినట్లు మంత్రి చెప్పారు. జిఎస్‌టి తొలగింపుపై కేంద్రం, రాష్ట్రాలతో కూడిన జిఎస్‌టి కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# దేశీయ రూట్లలోనూ ఇండిగో బిజినెస్ క్లాస్





**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో కీలక నిర్ణయం తీసుకుంది. 12 ఎంపిక చేసిన దేశీయ మార్గాల్లో బిజినెస్ క్లాస్ సీట్లను ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించింది. నవంబర్ మధ్య నుంచి ఇవి అందు బాటులోకి వస్తాయని తెలిపింది. సంస్థ కార్యకలాపాలు ప్రారంభమై 18 యేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ విషయాలు వెల్లడించింది. కొత్తగా ప్రవేశపెట్టనున్న బిజినెస్ క్లాస్ టిక్కెట్లు మంగళవారం నుంచే బుకింగ్‌కు అందుబాటులోకి వసానతయని ఇండిగో సిఇఒ పీటర్ ఎల్బర్స్ తెలిపారు. ప్రస్తుతం భారత్‌లో టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, విస్తారా మాత్రమే దేశీయ మార్గాల్లో బిజినెస్ క్లాస్ సీట్లను ఆఫర్ చేస్తున్నాయి. ఈ సందర్భంగా ఇండిగో బ్లూచిప్ పేరిట కస్టమర్ లాయల్టీ ప్రోగ్రామ్ ను కూడా తీసుకొస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ ఆర్థిక సంవత్సరం మరో ఏడు అంతర్జాతీయ గమ్యస్థానాలకు విమాన సర్వీసులను ప్రారంభించనున్న ట్లు ఇండిగో తెలిపింది. ప్రస్తుతం ఈ సంస్థ రోజూ 2వేల విమాన సర్వీసులను 120 గమ్యస్థానాలకు నడుపుతోంది. వీటిలో 33 విదేశీ నగరాలున్నాయి. దేశీయ విమానయాన సర్వీసులలో ఇండిగో మార్కెట్ వాటా 61శాతం. జూన్ చివరి నాటికి ఈ కంపెనీ వద్ద 382 విమానాలున్నాయి. వీటిలో 18 లీజుపై తీసుకున్నారు.

## వాణిజ్యం

# దిగివచ్చిన పప్పుల ధరలు!

**ముంబై, ఆగస్టు 5:** ఆకాశాన్నంటుతున్న ఆహార పదార్థాల ధరలతో ఇబ్బందులు పడుతున్న సామాన్యులకు గుడ్‌న్యూస్ వచ్చింది. దాదాపు యేడాది కాలంగా పెరుగుతూ వస్తున్న పప్పుల ధరలు ఇప్పుడు తగ్గడం ప్రారంభించాయి. రానున్న నెలల్లో పప్పుల ధరలు మరింత తగ్గే అవకాశం ఉంది. గత నెల రోజులుగా దేశంలోని వివిధ మార్కెట్‌లలో పప్పుల ధరలు తగ్గుముఖం పట్టాయని కూడా కొన్ని కథనాలు



వెలువడ్డాయి. కందిపప్పు, పెసరపప్పు, మినప పప్పుల ధరలు తగ్గుతున్నాయని ఓ నివేదిక పేర్కొంది. పప్పుల రిటైల్ ద్రవ్యోల్బణం జనవరిలో 19.54శాతం ఉండగా, జూన్‌లో 16.07 శాతానికి తగ్గింది. వినియోగదారుల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం కందిపప్పు రిటైల్ ధరలు కిలోకు రూ.160కి దిగివచ్చాయి. నెల క్రితంతో పోలిస్తే ఇది 5.8శాతం తగ్గుదల నమోదు అయింది. మైసూర్ పప్పు నెల క్రితం కంటే 10శాతం తగ్గింది. గత నెల రోజులుగా ప్రధాన మండీల్లో కందిపప్పు, ఇతర పప్పు ధరలు 4శాతం తగ్గాయని అధికారులు చెబుతున్నారు. రానున్న నెలల్లో పప్పుల ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ ప్రయత్నాల వల్ల దిగుమతులు పెరగడమే ధరలు తగ్గడానికి కారణంగా చెబుతున్నారు. పప్పుల ధరలను నియంత్రించడానికి, కందిపప్పు, పెసరపప్పు, మైసూర్ పప్పుల సుంకం రహిత దిగుమతిని ప్రభుత్వం 31 మార్చి 2025 వరకు పొడిగించింది. దీంతో పప్పుల దిగుమతి పెరుగుతోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.